ఆంధ్ర సచిత్ర వారపత్రిక



28-6-68
40 పైసలు

ఆ స్వచ్ఛమైన మనోహరమైన తెల్ల తనానికి



లయన్ బ్రాండ్

విక్టోరియా బ్లూ ఒఒబి (OOB)


(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిరుమిట్లు కొలిపే తెల్ల తనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు ఆటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు: కెంప్ డైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

VAPI: UP: 2/68 TEL


తప్పక చూడండి!
KALPANA CHITRA
అత్త లేని కోడలు
ఉత్తమురాలు
కోడలు లేని అత్త
గుణవంతురాలు
ఇద్దరూ ఒద్దికై
ఉన్నదే మంచి ఇల్లు
VIKAY
కల్పనాచిత్ర సమర్పించు
అత్తగారు
కొత్తకోడలు
నిర్మాత: బాబూరావు, దర్శకత్వం: సంజీవి
NAVRANG

ఉత్తరాలు

ముఖచిత్రం

24—5—68 సంచిక ముఖచిత్రం ఏమంత బాగాలేదు. కథలు, కార్టూన్లు బాగా ఉన్నాయి. 59వ పేజీలో కాంచన ఫోటో క్రింద, అది 'భామావిజయం'లోనిది అని వ్రాసినారు. కాని అది "భలేకోడళ్ళు"లోనిది.

ఆనందరామంగారి "చీకటికడుపున కాంతి" సీరియల్ చదువుతుంటే చాలా ఆసక్తిగా ఉన్నది.

విస్సా రామచంద్రరావు (నెల్లూరు)

కథలు

మీరు 17—5—68 సంచికలో ప్రచురించిన "ఎక్స్‌పెరిమెంట్" బాగుంది. టైప్‌రైటింగునకు అచ్చు పనికిబాగా వస్తుంది. ఇటువంటి సవ్యీకరణ కన్నడ భాషకూ పనికి వస్తుంది.

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అ. భా. తెలుగు రచయితల మహాసభను ప్రారంభించిన కేంద్రమంత్రి విద్యావేత్త అయిన డా. వి. కె. ఆర్. వి. రావు గారు తెలుగు—కన్నడ భాషలకు ఏకలిపి అవసరమనే తత్వాన్ని ఒప్పిన ఆంధ్రమైసూరు ప్రభుత్వాలు రెండూ కలిపి సత్వరముగా దీనిని కార్యగతం చేయాలని కోరినారు.

ఆయన సలహాను తెలుగువారు కన్నడిగులు హర్షిస్తారు. ఆహ్వానిస్తారు కూడా.

తెలుగు—కన్నడ ఏకలిపిని గూర్చి యీవరకే మైసూర్ విశ్వవిద్యాలయ తెలుగు భాషా శాఖాధిపతి అయిన ప్రొ. కె. సుబ్బరామప్పగారు తగినంత కృషి చేసేవున్నారు.

కాబట్టి యిప్పుడు రెండు ప్రభుత్వాలు ఉమ్మడిగా ఒక సంఘాన్ని వేస్తే సమైక్యాన్ని సంపాదించే యీ సలహాను కార్యగతం చేయవచ్చు.

కె. ఎస్. బాలసుబ్రమణ్యం, (మైసూరు.)

*   *   *

మీరు 14—6—68 సంచికలో ప్రచురించిన ఈ'జన్మకిదిచాలు''ఆకలకుంపటి'కథలు బావున్నాయి. "ఈ జన్మకిదిచాలు" కథలో శేఖరు పాత్రని కొత్త పద్ధతిలో నడిపించారు. కాని మనస్సు చంచలమైంది. అది మానవుడు తనువుండే పరిసరములనిబట్టి మారవలసి వుంటుందని రచయిత విస్మరించి శేఖరుని విమర్శించారు. ముచ్చటైన కథలు, కార్టూన్లతో ప్రచురింపబడే మా పత్రికకి అభివందనలు తెలుపుతున్నాము.

విస్సా రాఘవరావు, (హైదరాబాదు)

*   *

ఈ మధ్యన చాలామంది రచయితలు 'ఫ్లాష్‌బాక్' పద్ధతిలో కథలు రాస్తున్నారు. మంచిదే. కాని ఒక పాత్ర గతాన్ని తలచుకొనడానికి తగిన బలమైన కారణాన్ని, అందుకు తగిన వాతావరణాన్ని కల్పిస్తేనే గాని ఈ పద్ధతిలో కథ రాణించదు.

శ్రీ చిత్రపు హనుమంతరావుగారు వ్రాసిన రెక్కలొచ్చిన పక్షిలో రేణుకాదేవి పిచ్చుకల్ని చూసి గతాన్ని సింహావలోకనం చేసుకోవడం బాగానే ఉంది. అయితే నలభైమంది విద్యార్థులున్న క్లాసులో అలాగే కూర్చుని ఆలోచించుకోవడం సమంజసంగా ఉందా?

శాంతమూర్తి (హైదరాబాద్.)

సీరియల్

"చీకటికడుపున కాంతి" సీరియల్ ఇంతవేగిరము పూర్తి అవుతుందని కలలో కూడ అనుకోలేదు. కాని.... మీపత్రిక చదివిన తరువాత పూర్తి అయిందని అనుకున్నాను. ఇంతవేగిరము కథ పూర్తి అవడము నాకు చాలా నిరాశ కలిగిందంటే నమ్మండి....అయినా ....రచయిత్రి కథను చివరకు చాలా చక్కగాముగింపు చేయుటవలన నిరాశపోయి, ఎక్కువ ఆనందము కలిగెను. ఇంతచక్కని కథను వ్రాసినందుకు రచయిత్రిగార్కి అభివందనములు. మీరు ప్రచురించినందుకు మా కృతజ్ఞతలు."విడినమబ్బుతెరలు" చాలా చక్కగా వుంది. "రాగమయి" బాగానేవుంది.

యు. వి. నీలకంఠం, (ఇచ్ఛాపురం)

*   *   *

12—4—68వ సంచికలో ప్రారంభమై ఈ వారం (31—5—68) సమాప్తమయిన 'హృదయంచిగిర్చింది' సీరియల్‌ని ఒక సెలయేరుతో పోల్చవచ్చు. ఉత్తమ ఆదర్శాలు, అభ్యుదయ భావాలు అను గలగలలతో, సమస్యలనెడి గులకరాళ్ళను ఒరుసుకుంటూ ప్రవహించి, ముచ్చటయిన ముగింపులతో ఆగిపోయిన 'హృదయం చిగిర్చింది' (సెలయేరు) సీరియల్ అందరినీ ఆకర్షించిందనటంలో అత్యుక్తి లేదు.

'ఒక వ్యక్తిలోని మంచిని ప్రేమించినట్లే చెడును (లోపాలు)కూడా ప్రేమించాలి' అను అద్భుత సందేశాన్ని తమరచనద్వారా పాఠకలోకాని కందజేసిన రచయిత్రి శ్రీమతి కె. రామలక్ష్మిగారు ప్రశంసనీయులు.

మేకా రామచంద్రరావు (సికిందరాబాదు—25)

*   *   *

14—6—68 ఆంధ్రసచిత్ర వారపత్రికలో కొత్తసీరియల్ "మొగలిపొదలు" సీరియల్ చాలా బాగున్నది. ముందు ముందు ఇంకెంత రసవత్తరముగా యుంటుందో మేము వూహించలేకపోతున్నాము. రచించిన గంటి వెంకటరమణగార్కి మా యొక్కహృదయ పూర్వకమైన కృతజ్ఞతలు.

"ఈ జన్మకిది చాలు" కథకూడా చాలా బాగున్నది. రచించిన చల్లా లలితగార్కి మా యొక్క అభివందనములు—

కె. వి. రతన్‌లక్ష్మి, (వెలగందుల)

*   *

14—6—68 పత్రిక "వాణిశ్రీ" ముఖచిత్రం నన్నెంతగానో ఆకర్షించింది. కొత్తగా ప్రారంభమయిన "మొగలిపొదలు", మరియు "రాగమయి" సీరియల్స్ చాలాచాలా బాగున్నాయి. కార్టూన్సుకూడా ఎంతోసంతోషాన్ని కలిగిస్తున్నాయంటే నమ్మండి.

ఎ. వెంక[illegible]మాంజనేయులు (సీతాఫలమండి).

*   *   *

చదువుకోటానికి... ఆడుకోటానికి

బిన్నీవారి
D318 & D380
కేస్‌మెంట్లు

స్కూలు యూనిఫారములకు ఆదర్శమైనవి

బిన్ని D 318 & D 380 కేస్‌మెంటులతో చదవటం, ఇష్టమొచ్చినంత సేపు ఆడవచ్చు. అందంగా బాగా మన్నుతాయి. రంగు దిగదు ఎన్ని ఉతుకులైనా దిట్టంగా వుంటుంది. దేశమంతటా స్కూళ్లు నిర్ణయించిన రంగులన్నీ బిన్నీ వారి దగ్గర లభిస్తాయి.

బిన్నీ D 318 & D 380 కేస్‌మెంట్లు విస్తృత వర్ణశ్రేణిలో లభిస్తుంది. ఫర్నిషింగు బట్టలకు, కుషన్ కవర్లకు, గుమ్మాల తెరలకు అందంగా వుంటాయి.



AUTHORISED STOCKIST OF BINNY FABRICS

ఈ 'సైన్‌బోర్డు'ను ప్రదర్శించే బిన్నీ అధికారిక స్టాకిస్టుల వద్ద నుంచి మీ అవసరాలు తెప్పించుకోండి.

బిన్నీ-బట్టలకు పెట్టినది పేరు

ఉత్తరాలు

శ్రీమతి రామలక్ష్మిగారి రచన "హృదయం చిగిర్చింది" సీరియల్ ముగింపు రమణీయంగా వుండి నాకు నచ్చింది. ఉత్సాహంగా కాలేజీ జీవితంతో ప్రారంభమైన సీరియల్ ఉల్లాసంగా సాగిపోయి, అందమైన మలుపులు తిరిగి, ఆసక్తి కలిగిస్తూ, చివరికి ముచ్చటగా ముగిసింది. రచయిత్రి రమ, రామారావుల పాత్రలు సహజంగా రూపొందించి, కథను మొదటినుండి చక్కగా నడిపించారు. పాఠకుల మనసుల్లో యీ సీరియల్ చెరగని ముద్ర వేసుకొంటుందని చెప్పగలను. రచయిత్రికి నా హృదయపూర్వక అభినందనలు.

డాక్టర్ కె. కమల (వైజాగ్)

సినిమా

'దేవిచంద్' (కాకినాడ) గారు బాలట్‌పై చేసిన విమర్శ సమంజసంగా లేదనిపించింది. ప్రేక్షకులలో ఎంతమంది పత్రికల్ని చదువుతారు? బాలట్ పత్రాన్ని నింపి పంపే వారు ఎందరుంటారు? అని ప్రశ్నించారు. ఫిలిం ఫ్యాన్సు సభ్యుల కంటె ఎక్కువమందే వుంటారని మా అభిప్రాయం.

రాజకీయాలకి, సినిమాలకి ముడిపెట్టడం భావ్యంకాదు. తమకు సంతృప్తి కలిగించినవారినే పాఠకులు ఎన్నుకుంటారు కానీ, వాళ్ళేం ఒరిగిస్తారని కాదు కదా! కళానుభూతి అందరికీ ఒకలా కలుగదు. అందువల్ల చివరి నిర్ణయం అందరినీ ఒకలా వుండాలని లేదు. మన ముఖ్య కళాకారులందరూ యించుమించు సమాన ప్రజ్ఞ కలవారే! అందుకే నిర్ణయాలు భేదించడం జరుగుతుంది. ఫిలిం ఫాన్సువారి అభిప్రాయమే ఉత్తమమని బాలట్ ఎన్నిక దండుగ అని వారు సూచించారు. ఒకరు నిర్ణయించిన దానికి మరొకరు ఏకీభవించాలని అనుకోలేం? అలాంటప్పుడు ఎక్కువమంది నిర్ణయానికే విలువ తప్పదు. ఎక్కువమంది, పాల్గొనే మార్గం ఒక బాలట్‌కే వుంది. ఎవరికి తోచిన విధంగా వారు ఎన్నుకుంటారు. బహుళ జనాభిప్రాయమే సినీ పరిశ్రమకి అవసరం కూడా.

—కృష్ణ, వీణ, సరోజ, సుశీల, భానుమతిబృందం!
(హైదరాబాదు.)

స్వర్ణోత్సవం

బొంబాయి విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ శాఖ పై ఏడాదికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవం జరుపు కుంటుంది. ఆసందర్భంగా ఆశాఖలోని పాతవిద్యార్థుల డైరెక్టరీని ప్రకటించయూరు చేయదానికి నిశ్చయించారు. కాబట్టి దానిని జయప్రదం చేయడానికి ఆశాఖలో విద్యాభ్యాసం చేసిన పాత విద్యార్థులంతా తమ పేర్లు, సమోదు అయిన సంవత్సరం, ప్రస్తుత హోదా తదితర విషయాలను ఈక్రింది వారికి పంపవలెను.

ఎ. ఆర్. దేశాయి,
హెడ్ఆఫ్ ది డిపార్టుమెంట్ ఆఫ్ సోషియాలజీ,
బొంబాయి విశ్వవిద్యాలయం,
బొంబాయి—1

ఆంధ్రసచిత్ర
వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 28—6—'68
కీలకనామ సం॥ జ్యేష్ఠ మాసం శుద్ధ విదియ
సంపుటము : 60 సంచిక : 42

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : "చిన్నారి ...లో" కొత్తనటి సావిత్రి


ఎకరానికి రు.125/- శిస్తు
పడుతున్న ఖడ్గం
వ్యవసాయదారులు
స్వతంత్ర భవనంలో పగుళ్లు
అతనికి అధికారం వుంటే
రాష్ట్రాలకే అధికారాలు తేకుబవని నంబూద్రిపాద్ బాధ
పాత కథ.
ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ జగ్ జీవన్ రాం మాట్లాడుతూ సహకార రంగంలో ప్రతీప శక్తులు పని చేస్తున్నాయన్నారు
గుత్తాధికార వర్గం
సహకార శాఖ
ప్రజలు

ప్రజానాయకులు-ప్రపంచ రాజకీయాలు

బ్రిటిషు పార్లమెంటులో ఒకసభ్యుడు శ్రీ వెడ్జ్‌వుడ్‌బెన్. ఆయన ఇంగ్లాండును దృష్టిలో వుంచుకుని ఒకబరువైన ఉపన్యాసం ఇచ్చారు ఫ్రాన్సులో ఫ్రెంచివాళ్ళ, తదితరులు కలిసి అభివృద్ధి పేరుతో స్థిరత్వాన్ని పోగొడుతున్నారనే విషయం మీద ఆయన ప్రస్తావించారు. ఇది ఇక్కడ జరగదని అనుకోవడం పొరపాటని ఆయన అన్నారు. ఈ పరిస్థితి తప్పక ఏర్పడుతుంది అని గట్టిగా నొక్కిచెప్పారు.

ఇది ఫ్రాన్సులో ఎలా మొదలైందో చూద్దాం జనరల్ డిగాల్, ఫ్రాన్సు ప్రజల మధ్య ఏర్పడుతున్న పెద్దఅగాధంవల్ల ఇది ఆరంభమయింది కార్మికులలోను, విద్యార్థులలోను కమ్యూనిస్టులు స్థానం సంపాదించుకున్నారు కమ్యూనిస్టుల ప్రచారం [illegible] జనరల్ డిగాల్‌గారు ప్రపంచ పర్యటనలో వుండి, తన దేశాన్ని మరచి ప్రపంచ రాజకీయాల్లో [illegible] పెడుతున్న [illegible] ఫ్రాన్సులో అల్లర్లు చెలరేగాయి [illegible] అల్లకల్లోలమైపోయింది [illegible] జనరల్‌గారు తిరిగి స్వదేశానికి [illegible] కార్మికుల [illegible], విద్యార్థుల [illegible] దారికి [illegible] ప్రయత్నాలు మొదలుపెట్టారు ఫ్రెంచి విప్లవం పెద్దపెద్ద చక్రవర్తుల్ని ఎలా కలవరపరచిందో, అలానే ఈ సరికొత్త ఫ్రెంచి ఉద్యమం రష్యాతో సహా యూరప్‌నంతా కంపరపెట్టింది

శాంతంగా వున్న యూరప్‌లోను, అమెరికాలోను దౌర్జన్యాలు ప్రబలిపోయాయి అమెరికా చరిత్రలో మొట్టమొదటిసారిగా — అధ్యక్షపదవి నందుకోబోతున్న ఒక అభ్యర్థి హత్యచేయబడ్డాడు అదీ, ఒక బయటివ్యక్తి — అరబ్ ప్రాంతానికి చెందినవాడు — ఈ హత్యాకాండకి కారకుడయ్యాడు!

భారతదేశం మాటేమిటి? జనరల్ డిగాల్‌వలె, ఇండొనేషియా సుకర్నోలాగా భరత ప్రధానమంత్రి ప్రపంచ రాజకీయాల గురించి ఎక్కువ తాపత్రయ పడుతున్నారు. వియత్నాం ప్రజల్ని బాధపెట్టకండని అమెరికనులకు ధర్మోపదేశం చేయడానికి మన నాయకులు పడేశ్రమ అంతా ఇంతాకాదు ఇక్కడ, సామాన్య ప్రజ నలిగిపోతున్నారు మనకి అంతులేనన్ని కార్మిక సమస్యలున్నాయి. ఈ సమస్యలని అట్టేపెట్టి మన కార్మికమంత్రి శ్రీ జైశుఖ్‌లాల్‌హాథీగారు ప్రపంచ కార్మికుల సేవచేయడానికి పూనుకున్నారు జెనీవాలో అంతర్జాతీయ కార్మిక సమావేశానికి వీరు న్యాయసూత్రాలు తయారు చెయ్యనున్నారు రాయపూర్‌నుంచి ఒక మంచి వార్త వచ్చింది రైల్వే పనివారల సంఘం ఒకటుంది. వారు అఖిల భరత స్థాయిలో సమ్మె చేయాలని చూస్తున్నారు. వీలైతే నిరవధిక సమ్మె చేయాలని ప్రయత్నం చేస్తున్నారు కేంద్ర ఉద్యోగులద్వారా ఒక భారీ ఎత్తు సమ్మె జరిపించాలని 'భరత్ బం'ని ఏర్పాటు చేయాలని 'ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు' ఆలోచిస్తున్నది పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇం. [illegible] గుప్తా ఈ సత్యాన్ని బహిర్గతం చేశారు రైల్వేపనివారు సమ్మెకు ఏర్పాట్లు చేసుకున్నారని ఈ పనివారితో పాటు రక్షణ సిబ్బందికూడా సమ్మె చేయబోతున్నారని ఆయన చెప్పారు ఆ మహత్తరమైన దినం ఆగస్టు 16 పశ్చిమ బెంగాల్‌లోని అన్నిపారిశ్రామిక సంస్థల ఉద్యోగులు జూన్ 17 నుంచి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించుకున్నారు మొత్తం వీరంతా కలిసి 3.5 లక్షలమంది వుంటారు 25 లక్షలమంది జవుళి కార్మికులు జులై 1 నుంచి సమ్మె జరపనున్నట్లు శ్రీ గుప్తా తెలియపరిచారు

ఈ వ్యవహారం పాత ప్రశ్నని మరోసారి లేవదీస్తున్నది ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఎవరితరఫున వ్యవహరిస్తున్నదని ప్రశ్నించుకోవలసి వస్తున్నది. ఈ విషయంలో కాంగ్రెసు భారతదేశానికి ఒకతీరని కష్టంవుంచింది. భారతదేశం విభజితం కాకముందు, మవులానా అజాద్ నాయకత్వంలోని ముసల్మానులు ఈ ఏర్పాటుకు వ్యతిరేకిస్తున్నామని తామంతా కాంగ్రెసు వారేనని హిందువులను నమ్మించారు ఈ గాలిబుడగని కాంగ్రెసుకు వ్యతిరేకులైన ముస్లింలీగు కార్యకర్తలు ప్రేల్చివేశారు పండిట్ నెహ్రూ కాశ్మీర్ విషయంలో అంగీకారం కుదుర్చుకోడానికి ఇలాంటి భ్రమలోనే పడ్డారు.

ఇలాంటి భ్రాంతే కార్మికుల విషయంలోకూడా వుంది కార్మికులమీద తమ ప్రభావాన్ని చూపించడానికి సమయం ఎప్పుడెప్పుడా అని కమ్యూనిస్టులు కనిపెట్టుకు కూర్చున్నారు వారికి ఎంతమంది బాధ్యతగల నాయకులు విదేశాలకు వెళ్తే అంత మంచిది. బ్యాంకు ఉద్యోగులు, కేంద్ర ఉద్యోగులు, రైల్వేపనివారు, ఉక్కు పరిశ్రమలోని పనివారు, రేవుపనివారు, రవాణాశాఖవారు వీరంతా కమ్యూనిస్టుల ప్రభావంలో చిక్కుకున్నవారని కార్మిక మంత్రిత్వశాఖకి తెలియనిదేమీ కాదు దేశంలో స్థిరత్వాన్ని ఛిన్నాభిన్నం చేయగలిగినంత శక్తి శ్రీ డాంగేగారికి వుంది


హిందీ ప్రాంతాన్ని దృష్టిలో వుంచుకున్నట్టయితే ఏరో అభివృద్ధి కనిపిస్తుంది కేంద్రంలోని సలభై శాతం ఉద్యోగులు ఆర్ యస్ యస్ మీద మోజు చూపిస్తున్న జనసంఘం ప్రభావంలో వున్నారు అలానే విద్యార్థులుకూడా విద్యార్థుల విషయం పట్టిచూస్తే, వారి విద్యాప్రమాణమే కాకుండా వారి చదువు కూడా దిగజారిపోయింది ఒక సంవత్సరంలో నాలుగైదు మాసాలు కష్టపడి చదివితే ఒక తెలివైన విద్యార్థి పరీక్షలో పాసవగల్గుతాడు కొన్ని పాశ్చాత్యుల అనుకరణలు మన విద్యా విధానంలో వున్నాయి వీటిని మనకి సరిపోయేలా అన్వయించుకోవాలని హిందీ భాషావాదులకి తట్టదు.

ఇప్పుడు స్కూళ్ళకి ఎన్నో సెలవుదినా లున్నాయి. మత సంబంధమైనవి, వేసవి సెలవులనీ అవనీ ఇవనీ—ఈ సెలవులకి లోటు లేదు తీరికగా వుండేవాడి మెద డులో దెయ్యాలు పనిచేస్తుంటాయని ఒక సామెత వుంది! భారతదేశంలోని విద్యార్థి ఈ విధమైన సోమరితనంచేత బాధపడు తున్నాడు. ఇదే విద్యార్థుల అల్లర్లకు కారణమవుతున్నది శిక్షణ పొందిన ఉపాధ్యా యుల కొరతకూడా విద్యావిధానాన్ని దెబ్బ తీస్తున్నది. ఢిల్లీలో అయితే, విద్యార్థులు పరీక్ష హాలుదాటగానే ఉపాధ్యాయులుగా మారి పోతున్నారు వారికి ఎలాంటి బోధనాను భవమూ వుండదు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాలకోసం విద్యార్థుల్ని రెచ్చగొట్టడంకూడా విద్యార్థుల క్రమ శిక్షణా రాహిత్యానికి ముఖ్యకారణమవుతున్నది

ఫ్రెంచిసైజు ఉద్యమం లేవడానికి మనకి ఇవన్నీ కారణాలే. మన ఉప ప్రధానిగారి ప్రపంచంవేరు. ఆయన లోకంలోనే గిరిగీసుకుని ఎప్పుడూ వ్యవహరిస్తూవుంటారు అటువంటి ఉద్య మాలకి మనదేశంలో అవకాశంలేదని ఆయన అభిప్రాయం దేశానికి ఇప్పుడు కావలసింది శాంతి, అభివృద్ధిని. దౌర్జన్యాలని అణచ టానికి, విచ్ఛిన్నతని తొలగించటానికి ఎటువంటి కృషి జరుగుతున్నదీ అని ప్రశ్నిస్తే మిగిలేది ప్రశ్నఒకటే బహుశా, ఇది మొరార్జీదేశాయ్‌గారి దృష్టికి అంద నంత రహస్యమైనదేమో! దినపత్రికలు రెండురకాలయిన అభిప్రాయాలతో భారత దేశంలోనివార్తలను ప్రచురిస్తూవుంటాయి. మనమంత్రుల ఉపన్యాసాలు వారివికావు పాపం! ఎవరో రాసిచ్చిన వాటిని వారు చదువుతారు. ఈ ఊకదంపుడు ఉపన్యాసాల్లో హత్యల గురించి, దౌర్జన్యాలగురించి అల్లర్ల గురించి, కాల్పులగురించి, సమ్మెలగురించి అన్నిటిగురించీ వుంటాయి. ఇవన్నీ వారికి తెలియకపోటానికి ఆస్కారంలేదు. నిద్ర పోవడం అభినయించేవాడిని లేపడం బ్రహ్మ తరంకాదు! 'భరత్ బంధ్' అనే సమ్మె చాలా బాధాకరమైనది. ఇటువంటి సమ్మెలు దారుణపరిణామాల్తో ముగుస్తూవుంటాయి. ఇప్పటికయినా మించిపోయింది ఏమీలేదు ఇటువంటివాటిని కోరనివారు, శాంత జీవనాన్ని కోరుకునేవారు మనదేశంలో ఎక్కువమందే వున్నారు వీరంతా సహాయం చేస్తే ఇలాంటి సమ్మెలు స్థానం సంపా యించుకోలేవు ఇప్పటి పరిస్థితిని అర్థం చేసుకున్నట్లయితే కాంగ్రెసు ఒకటే ఈ విధమైనకృషికి అనుకూలమైనది. భారతదేశ ప్రజలు—తమ జీవితం శాంతిభద్రతలతో సాగిపోవాలని, సహజీవనంలో మంచిని ఏరుకోవాలని నాయకులవంక కళ్ళప్పగించి చూస్తున్నారు! ●

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమలరామచంద్ర



యుధిష్ఠిరసింహాసనగాథ

వత్సరాజు ఒకమారు కొలువు తీరి ఉన్నాడు సకల ఆస్థానికులూ కొలువులో ఉన్నారు. ప్రతీహారుడు లోపలికి వచ్చి 'దేవా, ఒక బ్రాహ్మణుడు దేవరవారి దర్శనం కోసం ద్వారంలో వేచి ఉన్నాడు' అని విన్నవించాడు. వత్సరాజు అతనిని లోపలికి పంపమన్నట్లుగా తల పంకించాడు. బ్రాహ్మణుడు లోపల ప్రవేశించి ఇలా విన్నవించాడు. "మహారాజా, నాకు ఒకడే కుమారుడు అతడు అడవిలో ఒంటరిగా పోతుండగా అతనిని పోతరించిన గోపాలురు పట్టుకుని నిర్బంధంలో ఉంచారు అతడు ఎంత ఏడ్చినా వినేవారు లేకపోయారు. మీరు రక్షించాలి"

వత్సరాజు ఆతని మాటలు విని వనచరులను పిలిపించాడు వనచరులు వచ్చి రాజుకు దండాలు పెట్టి ఇలా విన్నపం చేశారు. "దేవా, మేము అడవిలో పశువులు కాచే గొల్లలం. మాలో దేవసైనికుడనే గొల్లవాడున్నాడు. వాడు చిన్నప్పటి నుంచి తను రాజునంటూ ఒకచోట కూర్చుని ఆజ్ఞలు ఇవ్వడం, మేము, వాటిని పాలించడం జరుగుతున్నది మేము, వాడికి ఎప్పుడూ నమస్కారాలు చేస్తుంటాము ఈ బ్రాహ్మణుని కుమారుడు ఆ దారిని వెళ్లుతున్నాడు ఆ దేవసైనికునికి నమస్కారం చేయమంటే చేయలేదు అప్పుడు మా స్వయం ప్రభువైన దేవసైనికుడు అతని పాదాలు నరికి వేయమని ఉత్తరువు చేశాడు. మేము ఆతని ఉత్తరువు పాలించాము"

వనచరులైన గోపాలుల మాటలు విని రాజు కొంచెంగా కనుబొమలు చిట్లించాడు మహామంత్రి యౌగంధరాయణుడు క్షణమాత్రం ఆశ్చర్యపడ్డాడు తర్వాత ఆలోచించాడు. "మహారాజా, ఇలా జరుగడానికి ఏదైనా పెద్దకారణం ఉండి ఉంటుంది. ఆ గోపాలుడున్న స్థలానికే వెళ్లి చూద్దాము" అన్నాడు.

యౌగంధరాయణుని మాటలు రాజుకు నచ్చాయి గుర్రాన్ని జీనుతో సిద్ధం చేయుమని సైనికునికి ఆదేశించాడు. వచ్చిన గొల్లవారు దారి చూపుతుండగా, మంత్రి సేనాపతి సహితుడై అడవికి బయలుదేరాడు.

అడవి చేరిన తర్వాత యౌగంధరాయణుడు అక్కడి మట్టిని చేతితో తీసుకొని వాసన చూచాడు. అక్కడ ఏవో విధి నిక్షేపాలు వున్నట్టు గ్రహించాడు భూమిని తవ్వే ఉప్పరవారిని పిలిపించి ఆ ప్రాంతం తవ్వించాడు అక్కడ నిధులు కనిపించాయి. వాటి పక్కనే నల్లరాతి యక్షవిగ్రహం ఒక్కటి వుంది. దానికి పూజలు చేయించాడు. ఆ నిధులు యుధిష్ఠిరునివి అక్కడ యుధిష్ఠిరుని సింహాసనం కూడా కనిపించింది

ఆ రత్నసింహాసనాన్ని, నిధిని చూచి రాజు చాల సంతోషించాడు బ్రాహ్మణుణ్ని ఊరడించి, పంపివేశాడు గోపాలులను బహూకరించాడు. తర్వాత కౌశాంబీనగరానికి తిరిగివచ్చి గొప్ప ఉత్సవం జరుపాలని నగరవాసులను ఆదేశించాడు

ఆ రత్నసింహాసనం యుధిష్ఠిరుడు సామ్రాజ్య విజయానంతరం అధిష్ఠించినట్టిది దానిని చూస్తూ రాజు యౌగంధరాయణునితో ఇలా అన్నాడు: "మహామంత్రీ, ఇది యుధిష్ఠిరుడు రాజసూయ యాగం చేసిన తర్వాత పొందినట్టి సింహాసనం. నేనేమో దిగ్విజయం చేసినవాడిని కాను మరి ఈ సింహాసనాన్ని ఎలా ఎక్కడం? అవంతి రాజయిన చండమహాసేనుణ్ని, మగధాధిపతి అయిన ప్రద్యోతుడిని మీరు బుద్ధితోనే వంచించి జయించారు ప్రయత్నించి వశపరచుకొన్నారు ఇది నా మనస్సును ఇంకా బాధ పెడుతూనే వుంది"

వత్సరాజు మాటలు యౌగంధరాయణుడు విన్నాడు పరిస్థితిని వివరించాడు "దేవా, మీరు సెలవిచ్చిన దంతా నిజం, సందేహంలేదు. మీరు ఒక పని చేయండి సర్వసైన్య సంభృతులై, పూర్వదిక్కుపై దండయాత్ర వెళ్లండి సూర్యుడు ఒక్క తూర్పు దిక్కు నుంచే బయలుదేరి అన్ని దిక్కులను ప్రకాశింప చేస్తున్నాడు గదా! అట్లే మీరూ, హస్తినాపురం ఆక్రమించుకొని, సర్వదేశాలను జయించండి మీ తాతలందరూ అక్కడి నుంచే అన్ని దిక్కులూ జయించారు"

మంత్రి మాటలు రాజుకు అంతగా నచ్చినట్లు లేదు "దిక్కులు జయించడంలో క్రమమేమిటి? సత్త్వవంతులైన వారికి విజయానికి ఉత్సాహశక్తి ముఖ్యంకాని, క్రమం ముఖ్యంకాదు సత్త్వసారుడయిన ఒకరాజు కథ చెబుతాను వినండి" అంటూ వత్సరాజు మంత్రి, దేవేరులు, బావమరది, గోపాలుడు, సేనాపతి రుమణ్వంతుడు, మిత్రులు మొదలయిన వారు ఎంతో కుతూహలం చూపగా, ఇలా చెప్పాడు:

ఉజ్జయినీ నగరం స్ఫటికధవళమైన సౌధాలతో ఎంతో సుందరమైంది దానిని పూర్వం ఆదిత్యసేనుడనే సార్వభౌముడు పాలించేవాడు అతని కీర్తి మాలతీలత లాగ భువనమనే ఉద్యానంలో పుష్పించి, దానికి వన్నె తెచ్చింది అతని ఆజ్ఞను దిగంతాలలో వున్న అనేక భూపాలుల కిరీటాలు

లించేవి.

ఆ ఉజ్జయినీ నగర పరిసరాలలో శివధర్ముడనే బీసీను డొకడు నివసించేవాడు. అతడు ఆదిత్య సేనుని ఆస్థానానికి ఒకసారు వచ్చి, అతనితో ఇలా విన్నవించాడు: "దేవా, నా ఇంట్లో కళ్లకు అమృతం వంటి ఒక కన్యారత్నం ఉంది పేరు తేజోవతి. సర్వరత్నాలకు పాత్రమైన నీవే ఈ రత్నానికీ అర్హుడివి. దేవర చిత్తం"


శివధర్ముడు రాజుతో ఇలా విన్నవించి, కన్యను ఆస్థానానికి పిలిపించి సార్వభౌమునికి చూపాడు ఆకన్య రూపుకట్టిన కాంతిలాగ ఉంది. ఆ రాజీవ లోచనను సార్వభౌముడు పెండ్లాడాడు తేజోవతి ఆదిత్యసేనుని పెండ్లాడి, రోహిణి చంద్రుని సరసచేరిన సోయగం పొందింది. ఆదిత్యసేనుడు ఆ తేజోవతి వదన సుధాపాన మదంతో మనసు మత్తెక్కి, రాజకార్యాలు మానివేసి, రాత్రనక పగలనక ఆమెతోనే గడప సాగాడు. కాని, ప్రజలు మొరపెట్టుగానూ, మంత్రులు హితం చెప్పగానూ ప్రజాపాలనకు కొంచెంగా సుముఖత చూపాడు

ఆదిత్య సేనుడు ఒకసారు దండెత్తి పోతూ, ఒక ఉత్తమాశ్వాన్ని అధిరోహించాడు ఆగుర్రం సూర్య రథంనుంచి తప్పిపోయి భూమికి దిగివచ్చిన దానివలె వుంది. రాజు కాలిమడమలు తగులగానే ఆగుర్రం రోషంతో ఆకాశానికి ఎగురుతున్నట్టు గిట్టలు ముందుకు చాచుతూ దౌడు తీసింది అతనిని తక్కిన పరివారంను విడదీసి దూరంగా తీసుకొని పోయింది.

చీకటి పడింది వ్యసనమనేది మానవుణ్ని దారి తప్పించి లాగుకొని పోయినట్టు ఆగుర్రం అతనిని అంధకారంలో ఎక్కడికో లాగుకుపోయింది. ఆదిత్యసేననిమనస్సు కలవరపడింది. రాత్రి ఎక్కడైనా బసచేద్దామనుకన్నాడు. ఇంతలో ఒకమఠం కనిపించింది. అది బ్రాహ్మణులమఠం. అక్కడ ఆరాత్రి విశ్రమించ దలచాడు ఆ మఠం లోని వేదజడులైన బ్రాహ్మణులు అతనిని కాటి కాపరి అని అనుకున్నారు కనుక అతనిని లోపలికి రానివ్వలేదు.

వారిలో ఒక బ్రాహ్మణుడు చాల సమర్థుడు, శూరుడు, మంచివంశంలో పుట్టినట్టివాడు ఉన్నాడ . అతనిపేరు విదూషకుడు అతనికి అగ్నిదేవుని అనుగ్రహంతో ఒకదుస్సహమైన ఖడ్గం లభించింది చేతిలో రత్న ఖచితమైన కంకణాల, చెవులకు మెరిసిపోయే కుండలాలు వున్న అతనిని చూచి కాటికకాపరికాడని, ఉన్నత వంశసంజాతుడని తక్కిన బ్రాహ్మణులను ఒప్పించి, అతనికి ఆ మఠంలో ఆశ్రయం కలిగించాడు. అతనిని ఆదరించి స్వేచ్ఛగా స్నానాదులు చేయడానికిభోజన విశ్రాంతులకు ఏర్పాట్లు చేయించాడు ఆచార నిధి అయిన రాజు ఆకొద్దిపాటి ఆతిథ్యాన్నే అమృతంగా భావించాడు. విషమ పరిస్థితిలో చేసిన కొద్దిపాటి ఉపకారమూ గొప్పదవుతుంది.

తెల్లవారింది. ఆదిత్యసేనుడు విదూషకునికి నమస్కరించి సెలవుతీసుకొని తన విషయాలు స్మరించు



రంగుల రాజ్యం... కోఆలా.....

ఆస్ట్రేలియాలో అసలైన స్తన్య జీవులు లేవు. గుడ్లుపెట్టే స్తన్య జీవులూ, సంచులుండే స్తన్య జీవులుమాత్రమే ప్రధానంగా ఉంటాయి. అయితే సంచులుండే 'కో అలా' జీవులు, ఆ ఖండంలో ఎలుగుబంట్లలాటివి. కో అలా చెవులు పెద్దవి. వెంట్రుకలతో నిండుగా ఉంటాయి. ముక్కు రబ్బరుతో చేసినదానిలా ముద్దుగా ఉంటుంది. తోక అనేది ఉండదు. చేతులు కాళ్లు పొట్టిగాఉంటాయి. ముచ్చటగా పిల్లలు ఆడుకొనే బొమ్మలా కనబడుతుంది.

ప్రేళ్లు చిత్రంగా అమరి ఉన్నాయి. రెండు ఒకప్రక్క, మూడు ఒకప్రక్క ఉండడంవల్ల పట్టుకోడానికి ఎంతో సుకరంగా ఉంటుంది. (చిలుక, వూరసవెల్లిలో కూడా ఇదే పద్ధతి.)

చర్మం ఎంతో ముచ్చటగా, కప్పుకోడానికి వెచ్చగా ఉంటుంది కాని, దానికోసం ఇలాటి అమాయకమైన జంతువును ఎవరు చంపుతారా అనిపిస్తుంది. చిన్నదెబ్బ తిగిలితేచాలు చంటిపిల్లలా దీనంగా ఏడుస్తుంది ఈ కో అలా!

బంక, యూకలిప్టస్ మొదలైన చెట్లమీద నివసిస్తాయి. రోజంతా కదలకుండా ఒకే చెట్టుమీద కూడా ఉండిపోతాయి. రెండేళ్లకోసారి, ఒక్క పిల్లను మాత్రం కంటుంది. కొంతకాలం సంచిలో ఎదుగుతుంది ఆ తరవాత తల్లికి వీపుమీద చక్కగా అమురుతుంది. అందంగా, ముచ్చటగా ఉన్న ఈ తల్లీపిల్లల జంటను చూసినవారు మరి మర్చిపోరు!

వేటగాళ్లు విచ్చలవిడిగా దీన్ని చంపారు. చాలాచోట్ల నశించి పోయాయి.

—జమ్మి కోనేటిరావు

బృహత్కథామంజరి

కొని, గుర్రమెక్కి ఉజ్జయినికి వెళ్ళాడు అతడు వెళ్ళుతున్నప్పుడు వేగానికి అతడు ధరించిన వస్త్రాలు రెపరెపలాడుతూ అందమిచ్చాయి

రాజు రాజధానికి తిరిగి రాగానే ప్రజలు గొప్ప ఉత్సవం చేశార ఆ ఉత్సవానికి తోడు మరొక మహోత్సవమూ సంఘటిల్లినది రాణి తేజోవతి కులచంద్రిక వంటి కన్యను ప్రసవించింది.

ఆదిత్యసేనుడు విదూషకుడు ఆరాత్రి చేసిన ఉపకారాన్ని మననం చేసుకుంటూనే వున్నాడు కొన్నాళ్ళ తర్వాత అతనిని తన ఆస్థానానికి పిలిపించాడు అతనిని గౌరవించి, తనకు పురోహితునిగా చేసుకొని, కొన్ని గ్రామాలు దానంచేశాడు ఆ మఠంలోని బ్రాహ్మణులకు, మఠానికి కూడా కొన్ని గ్రామాలిచ్చాడు.

రాజు గ్రామాలు దానం చేయగానే, మఠం బ్రాహ్మణులకు గర్వం ఎక్కువయి, కళ్ళు కనిపించక పోయాయి మఠంపైన అధికారం నాదంటే, నాదని కీచులాడడం ప్రారంభించారు విశృంఖులలై నేను ప్రభువు అంటే నేను ప్రభువు, నేను స్వామి అంటే నేను స్వామి, ఇదంతా నాదంటే ఇదంతానాది అంటూ ఎవరికి వారు హదులాడుతూ గ్రామాలను దోపిడీ చేయడం ప్రారంభించారు


ఒర్బర బుద్ధులైన ఆ బ్రాహ్మణులు ఈ విధంగా మఠాన్ని ధ్వంసం చేస్తూ సంతృప్తి పడగా, వారిలో చక్రధరుడనే బ్రాహ్మణుడు వారితో ఇలా అన్నాడు "ఛీ! ఛీ! మీకు కొంచెమైనా వివేకం లేదు మీరు వట్టి మంత్రకంటకులు చంకలో పాత్రపెట్టుకుని బిచ్చమెత్తుతూ కుక్కలు ఎక్కడ తరుముకొని వస్తాయో అని అడుగడుగునా భయంతో వెనక్కు చూస్తూ కాలం గడిపే మీకు విదూషకుని పుణ్యమా అని గ్రామాలు దొరికాయి బిచ్చమెత్తిన సంగతే మరచిపోయారు విషం ముదిరి మెరిసిపోయే పాములను కుండలో మూసిపెట్టి కొంతకాలానికి మూత తీస్తే బుస్సుమని లేచి కాటు వేస్తాయి, కోపంతో పోటెనన్నా సహించవచ్చు. అలలతో లేచిపడుతూ లోతైన నల్లని నీళ్లలో వుంటూ ఏ ప్రాణి నీళలో దిగినా, గట్టిగాపట్టుకుని ప్రాణాలు తీసే మొసళ్ళనన్నా సహించవచ్చు. కాని, మఠాలలో ఊరికే తిని, స్వయంస్వాములై, ఒళ్ళు పెంచుకుంటూ, కొండె గాళ్ళు, తార్పుడు గాళ్ళు, విటులు, నటీగణం మొదలైన వారి గోష్ఠులలో ఏదో పేలుతూ వాగుతూ, మొండిగా వాదులాడుతూ కాలహరణం చేసే ఈ షండులను సహించలేము ఇదిమహా కష్టం స్త్రీనాయకమన్నా (ఆడపెత్తనమన్నా) మంచిది, పిల్లల పెత్తనమన్నా మంచిది, ఎవరి పెత్తనమూ లేక అనాయకమైనా మంచిది పలువురిపెత్తనం-బహునాయకం మాత్రం వద్దు. ఇదిగో వినండి! ఇప్పుడే శ్మశానంలో ముగ్గురు మనుష్యులను శూలం ఎక్కించారు వారు మరణించారు ఈరాత్రి వారి ముక్కలను ఎవరు కోసుకొని వస్తాడో వాడు మనకు స్వామి, నాయకుడు మన అసూయతో కీచులాడడం వల్ల మఠం నాశనమవుతుంది".


చక్రధరుడు కోపంతో ఇలా అన్నమాటలు విని పోట్లాడుతున్న మఠం బ్రాహ్మణులందరూ ఊరికే ఉండిపోయారు శ్మశానానికి వెళ్లడమంటే వారికి భయం కలిగింది విదూషకుడు ఈ శపథానికి ఒప్పుకున్నాడు

ఆ విదూషకుడు ఆరాత్రి కవచం ధరించి అగ్ని ప్రసాదం వల్ల లభించిన ఖడ్గహస్తుడై శ్మశానానికి బయలు దేరాడు శ్మశానంలో రాక్షసులు వికట నాట్యం చేస్తున్నారు. వారి ఫేత్కారాలకు ఒళ్ళు జలదరిస్తున్నది భూతాలగుంపు ఉద్దండతాండవం చేస్తున్నది. కిందపడిన కపాలాల నుంచి విసురుగా వీచే గాలి, హుంకరిస్తున్నట్లు వినిపించింది ఆకాశాన్ని అంటే వేతాలులు కంకాళాలు ఎక్కి వలయాకారంగా పరిభ్రమిస్తూ నృత్యం చేస్తున్నారు చితులమీద కాలిపోతున్న శవాలనుంచి మజ్జామేధస్సులు చిటపటలాడుతూ స్రవిస్తున్నాయి అక్కడ చిందర వందరగా పడిన ఎముకలు చూస్తే నక్షత్రాలు గాను, చితులు నిప్పుతో ఎర్రగాను వుండడంవల్ల శ్మశానం కాళరాత్రిలాగ కనిపించింది కదలుతూన్న పలాశాలతో (మోదుగ చెట్లతో—మాంసంతినే వారితో) వింధ్యాచలం లాగా వుంది పుణ్యజనులతో (పుణ్యవంతులు—రాక్షసులు) నిండిన విశాలమయిన స్వర్గారోహణ మార్గమా అనిపించింది సత్త్వలేని జనాల జీవితాన్ని పొట్టన పెట్టుకునే యుద్ధరంగమా అనిపించింది పలువురు మనుష్యులను సంహరించే దారుణమైన వేశ్యాచిత్తంలాగ, కొత్తకొత్త దుఃఖాలకు ఆటపట్టయిన దారిద్ర్యం లాగ, వున్న శ్మశానం చూశాడు, విదూషకుడు

అంతటి భయంకరమైన శ్మశానంచూచి అతని మనస్సు ఎంత మాత్రమూ చలించలేదు కొరత మీద చచ్చిపడిన మనుష్యులు ముగ్గురు రూపం మారిపోయి వికారమై ఎంతో భయంకలిగిస్తున్నారు విదూషకుడు తన ఖడ్గంతో వారిముక్కులు మూడు కోసుకున్నాడు మఠానికి బయలు దేరాడు.

(ఇంకా ఉంది)




ఎంత ప్రత్యేకమైన డిజైనులు!
ఎంత మనోహరమైన రంగులు...
ఇవన్నీ
Wintex ®
వింటెక్స్ బట్టలు
మీరు కావాలనుకొనే డిజైనులు, మీకు నచ్చిన రంగులలో
లభిస్తున్నాయి. ఈ మనోహరమైన, ప్రత్యేకమైన
డిజైనులు ప్రతి నెలా మార్చబడుతూ ఉంటాయి.
ఆధునిక ఫ్యాషనుకు అనువుగా మీరు స్నేహితురాండ్రతో...
మీ కుటుంబముతో...లేక మీ భర్తతో ఉన్నపుడు
ఎక్కువ సొగసుగా కనపడతారు.
• మీరు బజారుకు వెళ్లినపుడు మీ జీవిత భాగస్వామి?
ఆధునిక ఫ్యాషనువైన షర్టింగ్ మరియు సూటింగ్ కొనిపెట్టండి
వింటెక్స్—మారుతున్న ఫ్యాషను ప్రపంచములో
నేడు మరియు భావికి అనువైన బట్టలు
ఇంకా, ఆకర్షణీయమైన
జార్జెట్లు, బ్రోకేడ్లు, క్రేపు,
సాదావి మరియు ప్రింటు
చీరలు, ఫ్రాక్, బ్లౌజులకు
తగిన బట్టలు లభిస్తున్నాయి.
ఇవన్నీ నాణ్యమైన
కృత్రిమమైన ఫైబర్సునుండి
నేయబడుతున్నాయి.
వింటెక్స్ మిల్స్
వింటెక్స్ రోడ్, సూరత్.


ఒక వారం విపరీతం

పాలాక్షుడు



రాయపురం (మద్రాసు) లో వుంటున్న దురై రాజ్ అనే అతన్ని మొన్న 9వ తేదీ 15 మంది కలసి, అతను నిద్రపోతుండగా కత్తులతో పొడిచి అమానుషంగా హత్యచేసి పారిపోయారట. దీనికి కారణం 'కక్షలు' అని తేలింది.

పరీక్షతప్పి నిస్పృహతో ఆత్మహత్య



తిరువన్నామలై తలూకా మంగళం అనేవూళ్లో కన్యాకుమారి అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకొందట "మూడు సార్లు ఎస్సెస్సెల్సి పరీక్షకు వెళ్ళినా ప్యాసు కాని జీవితం వృధా" అన్న నిర్ణయానికి వచ్చి ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు కాగితాలు దొరికాయట ఇంట్లో వారంతా బయటకు వెళ్ళిన సమయం చూసుకుని, దూలానికి ఉరిపోసుకుని చనిపోయిందట— ఇప్పుడన్నీ ఎ బిగ్రేడు ... లా ఎంతమందో!!

పెంపుడు: ఎద్దు-పిల్లి

ఎద్దూ, మనిషి కలిసి గుద్దులాడుకునే ఆట ఒకటుంది (బుల్ ఫైట్) దీంట్లో మనిషిఎద్దును చంపినా, ఎద్దు మనిషిని చంపినా చూపరులు చప్పట్లు కొడుతారు మనిషి ఎద్దును చంపితే విజయ చిహ్నంగా ఆఎద్దు చెవి కోసి అతని చేతిలోపెడ్తారు. ఇటీవల కాసబ్లాంకాలో జరిగిన యీ పోటీలో విఖ్యాత ఆటగాడు (మెటడర్) ఎల్ కార్డోబ్స్ అనే అతను రెండు ఎద్దులను అవలీలగా ఓడించడాన్ని అనుమానించి, పెంపుడు ఎద్దు— పిల్లి అని గోల చేశారట. మొదటి ఎద్దు చెవి తీసుకుని, రెండో ఎద్దు చెవి తీసుకోడం మానేసి 'గ్రాన్ ఇన్సల్ట్' (శుద్ధ అవమానం) అనేసి, ఆయన వెళ్ళిపోయారట ఈగోలచేసిన మెగొలిన్ అనే అతనికి 240 స్టెర్లింగులు ఫైను వేశారట.

* * *

తను ఆసుపత్రికి వెళ్ళి వచ్చేలోగా ఎవరోఇంట్లో ప్రవేశించి, పెట్టెల తాళాలు పగలకొట్టి, నగా నట్రా దాచేశారని సిరున్నిసా బీబీ అనే ఆమె తన మేనల్లుడితో చెప్పి పోలీసు రిపోర్టు యివ్వమందట ఆమేనల్లుడు రక్కున స్టేషనుకు వెళ్ళి రిపోర్టు యిస్తే పోలీసువారు విచారణ ప్రారంభించి ఆధారాలమీద అతనినే అరెస్టు చేశారట ఇది పెన్నాం పేటలో జరిగింది.

* * *

కల్యాణ నగర్ అనేవూళ్లో దేవేంద్రన్ ఇందిర అనేదంపతులు గాలికోసం ఆరుబయట పడుకున్నారట అర్ధరాత్రి అలికిడయ్యేసరికి దేవేంద్రన్ లేచాడట వచ్చిన దొంగల్లో ఒకడు అతని తలమీద బలంగా కొట్టాడట మరొకడు అతని భార్య ఇందిర మెడలోని మంగళ సూత్రాన్ని తెంపుకుని పోయాడట—అదీబంగారమేగా చిన్న మెత్తు బంగారమైనా చాలు ప్రాణాలూ, కొంపలూతీయ డానికి ఇకనుంచీ మంగళ సూత్రాలూ స్టెయిన్ లెస్ స్టీలుతో చేయించుకోవాలో... ఏమో ...వెరీ బేడ్

* * *

ఫైజాబాద్‌కి 11 మైళ్ళదూరంలోవున్న [illegible] అనే చోట బ్రిజేన్దర్‌పాల్ సింగ్ అనే అతనిని, గర్భవతిగావున్న అతని భార్యను, వృద్ధురాలయిన తల్లినీ జూన్ 8న దారుణంగా చంపి నగా నట్రా తీసుకుని, ఇంటికి నిప్పంటించివెళ్ళిపోయారట దొంగలు. బహుశా దొంగతనమే లక్ష్యం కాదని, కక్షలవంటివి వుండి వుండవచ్చని కనిపెట్టారు.

* * *

మునుస్వామి అనే అతను నిద్రపోతుండగా అతని పినమామగారు ఓపెద్ద బండరాయి తెచ్చి అతనితలమీదపడేసి, దారుణంగా హత్య చేశాడట ఈ కక్షకి కారణం—మునుస్వామి తనభార్య నగలన్నీ వాడుకోడం దానివల్ల ఆమె పుట్టింటికి వెళ్లి 'కేసు' పెట్టడమేనట మునుసామి ఆలోగా మరోపెళ్ళి చేసేసుకున్నాడట దాంతో కక్ష పెరిగి యీ దారుణానికి తెచ్చింది గుడియాత్తానికి సమీపంలో వున్నయిషి కుప్పమ్ అనే చోట జరిగింది



సింహాసనంకన్నా పవిత్రమైన టేబుల్ క్లాత్


బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ వివాహసందర్భంలో గాంధిమహాత్ముడు లార్డ్ మవుంట్ బాటన్‌తో "మీమేనల్లుడు ఫిలిప్ ఎలిజబెత్‌ని వివాహంచేసుకుంటున్న శుభ సందర్భంలో ఏదైనా కానుకయివ్వాలని వుంది కానీ నావద్ద ఏమీలేదు" అన్నారట. దానికి మవుంట్ బాటన్ నవ్వుతూ, "రాట్నం వుందిగా. దానికి పని చెప్పండి" అన్నారట. మహాత్ముడు ఒక టేబుల్ క్లాత్ నేసి, కానుకగా పంపారట. మవుంట్ బాటన్ ఎలిజబెత్‌రాణికి రాసిన లేఖలో "మహాత్ముడు పంపిన టేబుల్ క్లాత్‌ని సింహాసనం, కిరీటం వీటికన్నా పవిత్రమైనవి చాలా అపురూపంగా దాచుకోవాలని" అనిరాశారట— ఇద్దరూ మహాత్ములేకదా!

ప్రాణంతీసిన పేకాట

పాండిచ్చేరిలో ఓ హోటల్లో దిగిన యిద్దరు వ్యక్తులు తెల్లారినా తలుపులు తీసుకుబయటకు రాకపోయేసరికి అనుమానంతో హోటలు యజమానులు తలుపులు పగల కొట్టించి చూశారట. లోపల ఒకవ్యక్తి చచ్చిపడి వున్నాడట. అతని తల, మొండెం వేరు వేరుగా వున్నాయట. రెండో వ్యక్తి లేనేలేడట. ఈ వార్త, హతుని ఫోటో 'దినతంతి' అనే తమిళ దినపత్రికలో చూసిన కుప్పాయి అనే ఆవిడ పాండిచ్చేరి వెళ్లి ఆ వ్యక్తి తన భర్తేనని చూసి చెప్పిందట. హోటల్లో వారిచ్చిన పేర్లు తప్పట. హతుడి పేరు వెళ్లైసామిట. కటియాపేడు వాళ్ళవూరట. అతడికి పేకాట వ్యసనమని, దాని కోసం ఎంత దూరమైనా వెళ్తాడనీ ఆవిడ అన్నదట. వెళ్లైసామిని అంత దారుణంగా చంపిన వ్యక్తినీ, పారిపోయిన రెండో వ్యక్తినీ పట్టుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. హత్య చేయడమే అమానుషం అనుకుంటే— అమానుషమైన హత్యలు (తల మొండెం వేరు చేయడం— ముక్కు ముఖం చెక్కి పారేయడం వంటివి) చేయడాన్ని యిక ఏమనాలి!

సమయస్ఫూర్తి

మద్రాసు సైదాపేటలో ఒక సభలో మాట్లాడుతున్న పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ కరుణానిధి తన మీద పడిన రెండు రాళ్ళనూ ఏరి చేత్తో పట్టుకుని, 'నా మీద కోపంతో కాంగ్రెసువారు విసిరిన యీ రెండు రాళ్ళూ పెంకాసి ప్రెస్సు నిధికిగానూ వేలం పాడుదాం" అని వారు రాళ్ళను యిటుకు పాడి, "కాంగ్రెసువారు పంపుతున్నట్టు పంపుతాను కానీ వారు వేసిన వర్షాను బయటపెటను" అని చమత్కరించారు. —మా 23 విసిరిన వాళ్ళు కాంగ్రెసువారేనట)



మేడమీద వ్యవసాయం

కేరళకు చెందిన తిరువాన్కూరు ప్రాంతంలో ఒకాయన తన మూడో అంతస్థు భవనం మీద వరి పండించాడట. మేడమీద వ్యవసాయం చేయడం ఇదే ప్రపంచంలో—కాకపోతే కనీసం హిందూ దేశంలో— మొట్టమొదటిసారయివుండవచ్చునట! ఆయన తెలివి అమోఘము.


వినయ విధేయతలు

నూటయాభై తేనెపట్టులను తీసుకువెళుతున్న లారీ (టోక్యోలో) ఒకటి తిరగబడేసరికి లోపలున్న కొన్ని లక్షల తేనెటీగలూ ఝూమ్మని విజృంభించి ఆ ట్రక్కు డ్రయివర్ని, తదితరులనూ, దారిన పోయేవారినీ, శక్తివంచన లేకుండా కుట్టాయట. చివరికి ఎలాగో రాణి తేనెటీగను పట్టుకుని తేనెపట్టులో పెట్టేసరికి, మిగతా వన్నీ కిక్కురుమనకుండా తేనెపట్టులోకి వెళ్ళి కూర్చున్నాయట. మనలో కన్నా వాటిలోనే వినయ విధేయత మెండు— కిమాశ్చర్యం!!

—ఫాలాక్షుడు

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు



ఆంగ్లభాషనేర్చి యాంధ్రంబు మరచితి
ననుటమోజు నేడు తెలుగునాట
అలవచ్చినంత అమ్మను మరచుటే!
హృదయవర్తి యీ మహీధరోక్తి

పెండ్లివిందునుండ వేరొకర్తెను గూడ
మనసు పడగెనేని మధనయేల?
తుదకు మతములోన దూరితే ఏవదా?
హృదయవర్తి యీ మహీధరోక్తి.

చిత్రహింసపెట్టి సిలువ క్రీస్తునుజంప
సిలువ క్రైస్తవులకు చిహ్నమయ్యె
హంతకుండు పూజ్యుడగుట చిత్రం
బయా!
హృదయవర్తి యీ మహీధరోక్తి.

* గమురికిమెచ్చు నెందెందుగనుగొన్న
తేనెటీగ మెచ్చు తేనె నెపుడు
జనులలోన కుజనసజ్జనులుండరా?
హృదయవర్తి యీ మహీధరోక్తి.

దైవమెందులోన దాగియున్నాడంచు
వెదకుటెల్ల వట్టి వెర్రితనము
డబ్బు సంచిలోన డాగురా దైవంబు
హృదయవర్తి యీ మహీధరోక్తి.

---

* [illegible]కి బదులుగా వాడుకలో ఉన్న మరొక పదాన్ని వాడుకోడానికి ఎవరైనా సంకోచిస్తేతే నా అభ్యంతరం ఏమీ ఉండదు.

మీరు పుట్టిన ఇంగ్లీషు తేదీని అనుసరించి మీ స్వభావం? మీ మిత్రులు?

వృషభం

ఇది రాసులలో రెండవది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21వ తేదీనుంచి మే 21వ తేదీవరకు సాయన సూర్యుడు వృషభరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించినవారు, వృషభరాశియందు పుట్టిన వారుగా పరిగణింపబడుచున్నారు ఏసంవత్సరంలోనైనాసరే, యీ తేదీలమధ్యన పుట్టిన వారికి వృషభ రాశి ఫలితాలే వర్తిస్తాయి దీనికి జనన కాలంతో గాని, జన్మనక్షత్రంతోగాని నిమిత్తం లేదు

ఈరాశి ప్రారంభంలో అనగా ఏప్రిల్ 21—24 తేదీనలమధ్య పుట్టిన వారిమీద అంతకు ముందు ఉన్న మేషరాశి ప్రభావంకూడా ఉంటుంది అలాగే రాశి ఆఖరున అనగా మే 18—21 తేదీల మధ్యను పుట్టిన వారిమీద రాబోయే మిథునరాశి ప్రభావంకూడా ఉంటుంది

వృషభం అనగా యెద్దు ఇది స్థిరరాశి భూమికి సంబంధించిన రాసులలో యిది మొదటిది సకల కళాకారుడైన శుక్రుడు దీనికి అధిపతి

ఈరాశియందు జన్మించిన వారికి వ్యవహార జ్ఞానం అధికంగా ఉంటుంది వీరికి ఆదర్శాలకంటే ఆచరణయె ముఖ్యం వీరు యెప్పుడూ యేదోఒక విషయాన్ని ఆలోచిస్తూ ఉంటారు కాని తవ ఆలోచనలను గురించి యితరులతో చర్చించరు వీరు యెక్కువగా వాస్తవికవిషయాలను గురించే ఆలోచిస్తుంటారు

వారు యేపనినైనా కష్టపడి పూర్తిచేయగలరు. అన్ని విషయాల్లోను వారు ఓపికతో వ్యవహరిస్తారు తమ లక్ష్యసాధన కోసం యెంతకాలమైనా, వేచి ఉండగల సామర్థ్యం వీరికి ఉంటుంది తమ పనిని తాము చేసికొనిపోవుటయేకాని యితరుల అభిప్రాయాలను గురించి వీరు పట్టించుకొనరు తమ లక్ష్యాన్ని సాధించడం కోసం వీరు యెటువంటి కష్టాలనైనా యెదుర్కొనగలరు

వీరు ఒకసారి ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత దానిని మార్చడానికి వీరు యెంతమాత్రం అంగీకరించరు కేవలం తాము పొందిన అనుభవంవల్లనే వీరు తమ అభిప్రాయాలను మార్చుకొంటారుగాని యితరుల సలహావల్ల అంతగా ప్రయోజనం ఉండదు ఏ పనినైనా చేయడానికి ముందు వీరు దానికి సంబంధించిన ప్రతిచిన్న విషయాన్ని కూడా ఆలోచిస్తారు కాబట్టి తరువాత వచ్చే మార్పులను వీరు సహించలేరు

తమ లక్ష్యంకోసం వీరు శ్రమపడగలరు కాని నిత్యజీవితంలో వారికి సుఖాలమీద మోజు యెక్కువగా ఉంటుంది అలంకార వస్తువులకోసం యెంతటి వ్యయానికైనా వెనుదీయరు వీరు స్నేహ పాత్రులే కాని స్నేహం ప్రయోజనకరంగా ఉండాలని వీరి అభిప్రాయం

పరిస్థితులకు అనుగుణంగా వీరు తమ అభిప్రాయాలను మార్చుకోలేక పోవడంవలన అప్పుడప్పుడు వీరు వెనుకబడి పోయే ప్రమాదం ఉంది

ద్రేక్కాణ ఫలం

వృషభ రాశిలో మొదటి ద్రేక్కాణానికి (ఏప్రిల్ 21—30 తేదీలమధ్య కాలం) బుధుడు అధిపతి ఈ సమయంలో పుట్టినవారువిశేషమైన బుద్ధికుశలతను కలిగి ఉంటారు పరిస్థితికి అనుగుణంగావ్యవహరిస్తూ తమ కార్యాన్ని సాధించుకొనగలరు భవిష్యత్తులో జరుగబోయే సంఘటనలు ముందుగానే వీరి ఆలోచనలోనికి వస్తుంటాయి సుఖాలను పొందాలనే కోరిక వీరికి అధికంగా ఉంటుంది వీరు తమ మిత్రులను హృదయపూర్వకంగా ప్రేమించగలరు తాము చేసే ప్రతిపనీ క్రమబద్ధంగా ఉండాలనె కోరిక అధికంగా ఉంటుంది ఏకాగ్రబుద్ధి తరచుగా వీరిలో లోపిస్తుంది సంగీతసాహిత్యాలు, కళలు వీనిలో ఆసక్తి అధికంగా ఉంటుంది

రెండవ ద్రేక్కాణానికి (మే 1—11 తేదీలమధ్య కాలం) చంద్రుడు అధిపతి ఈ సమయంలోపుట్టిన వారికి ఆలోచనాశక్తి అధికంగా ఉంటుంది వీరు సున్నితమైన మనస్సుకలవారు కావడం వలన చిన్న విషయాలకు కూడా యెక్కువగా బాధపడుతుంటారు వీరు తరచుగా తమ అభిప్రాయాలను మార్చుకొనడం వలన యే వ్యవహారంలోను వీరు ఘనవిజయాన్ని సాధించడానికి అవకాశాలు తక్కువగా ఉంటాయి వీరు శ్రమతోకూడిన పనులను ప్రారంభించి మధ్యలో వదలివేస్తుంటారు వీరు తరుచుగా తమ వూహా లోకాల్లోనే ఉండడంవలన వాస్తవిక వ్యవహారాల్లో యిబ్బందులకు గురికాగలరు సుఖాలను పొందాలనే కోరిక వీరికి అధికంగా ఉంటుంది ప్రయాణాలు తరుచుగా చేస్తుంటారు మనస్సుకు సంబంధించిన విషయాల్లోను, వీటికి సంబంధించిన విషయాల్లోను ఆసక్తి అధికంగా ఉంటుంది

మూడవద్రేక్కాణానికి (మే 12—21 తేదీల మధ్యకాలం) శని అధిపతి వీరు తమ జీవితంలో విశ్రాంతి అనేదిలేకుండా యెప్పుడూ యేదోఒక విషయంలో శ్రమపొందుతుంటారు బాల్యంలోవీరు చాలా కష్టాలను యెదుర్కోవలసి వస్తుంది వీరు తమ ప్రయత్నాల్లో శ్రమకు గురిఅయినా తుదకు ఘనవిజయాన్ని సాధించగలరు వీరికి పట్టుదల యెక్కువగా ఉండడంవలన శత్రువులు యెక్కువగా ఉంటారు ప్రేమ వ్యవహారాల్లో తరుచుగా వీరి ప్రయత్నాలు వ్యర్థంకాగలవు మిత్రులయెడల వీరి అభిమానానికి అంతులేదు పరిశ్రమలకు సంబంధించిన విషయాల్లోను, పరిశోధనల్లోను ఆసక్తి అధికంగా ఉంటుంది.

సూచన.— మొట్టమొదటి చెప్పబడిన రాశి ఫలితానికి తరువాత చెప్పబడిన ద్రేక్కాణ ఫలితానికి తేడా ఉన్నప్పుడు ద్రేక్కాణ ఫలితాన్నే గమనించాలి. ద్రేక్కాణ ఫలితమే సరిగ్గా సరిపోతున్నట్లు చాలా మంది అభిప్రాయం

వృషభరాశియందు జన్మించిన భర్తతో వ్యవహరించడం యెలాగ?

వీరు ప్రతివిషయమూ, క్రమబద్ధంగా జరగాలని కోరుతుంటారు కాబట్టి వీరి కార్యక్రమాలకు ఆటంకాలను కలిగించకూడదు ఆడావుడితో కూడిన వాతావరణంకంటే, ప్రశాంతమైన వాతావరణాన్నే వీరు కోరుతుంటారు కాబట్టి యే సందర్భంలోను వీరికి ఆతృత కలిగించేటట్లుగా చేయడం మంచిది కాదు వీరు సాధారణంగా హాస్యప్రియులే అయినా, వీరి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే హాస్యం మంచిదికాదు. వీరు సాధారణంగా నెమ్మదిగా వ్యవహరిస్తారు కాబట్టి నిత్యజీవితంలో భార్యయే కొంచెం చురుకుగా ఉండడం అవసరం వీరు భోజన ప్రియులు కావడంవలన రకరకాల భక్ష్యాలతో వీరిని సులభంగా సంతృప్తిపరచవచ్చును

వృషభరాశియందు జన్మించిన భార్యతో వ్యవహరించడం ఎలా?

కేవలం వూహాలోకాల్లో ఉండే ప్రేయసిగా కాకుండా మామూలు గృహిణిగా ఉండడానికే యీమె యిష్టపడుతుంది మిగిలిన వారికంటే యీమెకు వ్యవహార జ్ఞానం అధికంగా ఉంటుంది కాబట్టి గృహనిర్వహణ యీమెకు పూర్తిగా అప్పగించివేయడం మంచిది భర్తయేపని చెప్పినా, యీమెచేస్తుంది కానీ యీమెకు కంగారుకలిగించేటట్లుగా యేమీ చేయకూడదు ఈమెకు ఓర్పు అధికంగా ఉంటుంది కాబట్టి యితరుల పొరబాట్లను యీమె చాలవరకు సహించగలదు

వృషభరాశియందు జన్మించినవారికి మిత్రులు ఎవరు?

వృషభరాశియందు జన్మించిన మిత్రులును వీరును ఒకే స్వభావాన్ని కలిగి ఉంటారు కాబట్టి వీరి మైత్రి చాలాకాలంగా ఉంటుంది వీరిమధ్యను భేదాభిప్రాయాలు ఉండకపోవచ్చును కాని ఒకరు చెప్పిన దానిని యింకొకరు వెంటనే అంగీకరించడం వలన వీరిమైత్రి ఉత్సాహకరంగా ఉండదు

వృషభరాశియందు జన్మించిన వారికి, మిథునరాశి (మే 22—జూన్ 21) యందు జన్మించిన వారికి స్వభావంలో చాలా భేదం ఉంటుంది కాని ఒకసారి వారికి స్నేహం ఏర్పడితే అది స్థిరంగా ఉంటుంది వృషభరాశివారు ఆచరణకు ప్రాముఖ్యతను యిస్తే, మిథునరాశివారు ఆదర్శాలకు ప్రాముఖ్యతను యిస్తుంటారు అందుచేత

రి మైత్రి ఉభయ ప్రయోజనకరంగా ఉంటుంది.

వృషభ రాశియందు జన్మించిన వారికి, కర్కాటక రాశి (జూన్ 22—జూలై 22) యందు జన్మించిన వారికి మైత్రి బాగా ఉంటుంది. వీరి మధ్యను భేదాభిప్రాయాలు వచ్చినా అవి వారి మైత్రికి భంగాన్ని కలిగించలేవు. వృషభరాశి వారికి కర్కాటకరాశి వారిమీాద గౌరవం ఉంటుంది. కర్కాటక రాశివారికి వృషభరాశి వారిమీాద అభిమానం ఎక్కువగా ఉంటుంది. వృషభరాశి వారితో సాధారణంగా కర్కాటక రాశివారికే విశేష మైన స్నేహం ఉంటుంది.

వృషభరాశియందు జన్మించిన వారికి సింహరాశి (జూలై 23—ఆగస్టు 22) యందు జన్మించిన వారికి పరస్పరాకర్షణ బాగా ఉంటుంది. వీరి మైత్రిలో మానసికమైన సంతోషంకంటే ప్రయోజనం యెక్కువగా ఉంటుంది. సింహరాశివారు యెప్పుడూ నాయకత్వాన్ని కోరుతుంటారు. వృషభరాశి వారు ప్రతిదానికి ప్రతిఫలాన్ని కోరుతుంటారు. కాబట్టి వృషభ రాశివారు సింహరాశి వారిని అనుసరించడం వల్ల వీరి మైత్రి దృఢతరం కాగలదు.

వృషభరాశియందు జన్మించిన వారికి కన్యారాశి (ఆగస్టు 23— సెప్టెంబరు 22) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరి యిరువురి స్వభావం ఒకేమాదిరిగ ఉన్నా, ప్రవర్తనలో భేదం ఉంటుంది. కన్యారాశివారు తరుచుగా యితరులను విమర్శిస్తుంటారు. ఒక్కొక్కప్పుడు అది మితిమీారడం వలన వీరిమైత్రికి భంగం కలుగ వచ్చును. వీరు యిరువురూ హృదయ పూర్వకంగా కలసి కృషిచేసిన యెడల అసాధ్యమైన పనులు కూడా సానుకూల పడగలవు. కన్యారాశి వారు వృషభరాశి వారిని యెక్కువగా విమర్శించ కూడదు.

వృషభరాశియందు జన్మించిన వారికి తులారాశి (సెప్టెంబరు 23—అక్టోబరు 22) యందు జన్మించిన వారికి మధ్యను విచిత్రమైన సంబంధం ఉంటుంది. మామూలుగా వీరు ఒకరినొకరు విమర్శించుకొంటూ ఉంటారు కాని అవసరము వచ్చినప్పుడు ఒకటికాగలరు. తులారాశి వారికి గల చాకచక్యం, ఆలోచన, వృషభరాశి వారియందు సాధారణంగా లోపిస్తాయి. అందుచేత వృషభరాశివారు తులారాశి వారిని అనుసరించడం వలన ప్రయోజనాన్ని పొందగలరు. ఇతరుల మూలంగా వారికి బేదాభిప్రాయాలు రావచ్చును.

వృషభ రాశియందు జన్మించిన వారికి, వృశ్చిక రాశి (అక్టోబరు 23—నవంబరు 21) యందు జన్మించిన వారికి సహజమైన మైత్రి ఉంటుంది వృశ్చిక రాశివారు సాధారణంగా ఉదార స్వభావులు కాబట్టి, వృషభరాశివారి సుఖలాలత్వాన్ని మెచ్చుకొంటారు. వీరి యిద్దరికీ కార్యదీక్ష సమానంగా ఉంటుంది. కాని వృశ్చిక రాశివారివద్ద ఉన్న చాతుర్యం వృషభరాశివారివద్ద ఉండదు. ఏకారణం చేతనైనా వీరిమధ్య తగాయిదా వచ్చినట్లయితే అది చాలా దూరం వెళ్ళవచ్చును.

వృషభ రాశియందు జన్మించిన వారికి ధనూరాశి (నవంబరు 22 డిశంబరు 21) యందు జన్మించిన వారికి మైత్రి చాలా అరుదుగా ఉంటుంది. ధనూ రాశి వారి సాహసస్వభావం వృషభవారికి సరిపడదు. ధనూరాశివారి ఆదర్శవాదం వృషభరాశి వారికి యిష్టపడదు. అందుచేత వీరికి మైత్రి యేర్పడినా, చాలా తరుచుగా భేదాభిప్రాయాలు వస్తుంటాయి. బలవత్తరమైన కారణాలవలన వీరు మిత్రులు అయినా, వారిమైత్రి హృదయ పూర్వకంగా ఉండక పోవచ్చును.

వృషభరాశియందు జన్మించిన వారికి మకర రాశి (డిశంబరు 22—జనవరి 20) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరు యిరువురి స్వభావాల్లో పోలికలు చాలా ఉంటాయి. సుఖాలను పొందాలనే కోరిక వీరికి బలంగా ఉంటుంది. వీరి స్వభావం ఒకటే అయినా, ఆచరణలో చాలా భేదం ఉంటుంది. వారు ఒకరి నొకరు అర్థం చేసికొని ప్రవర్తించిన యెడల వీరి మైత్రి ఆదర్శ ప్రాయంగా ఉంటుంది. మకర రాశివారివల్ల వృషభరాశివారికి అంతగా ప్రయోజనం ఉండదు. కాని మకరరాశివారికి వృషభ రాశివారివల్ల చాలా ప్రయోజనం ఉంటుంది.

వృషభరాశియందు జన్మించిన వారికి, కుంభరాశి (జనవరి 21—ఫిబ్రవరి 19) యందు జన్మించిన వారికి సాధారణమైన మైత్రి ఉంటుంది. వీరి స్వభావాల్లో చాలా భేదం ఉంటుంది కాని ఆభేదమే వీరి మధ్యను ఆకర్షణను కలిగిస్తుంది. కుంభరాశి వారివద్ద ఊహాశక్తి పరోపకార చింతనం అధికంగా ఉంటాయి. వృషభరాశి వారివద్ద కార్యదీక్ష అధికంగా ఉంటుంది. అందుచేత వీరిమైత్రి ఉభయ ప్రయోజన కరంగా ఉంటుంది. వారి మధ్యవచ్చే సంఘర్షణలో కుంభరాశి వారిదే తరచుగా పైచేయి కాగలదు.

వృషభరాశియందు జన్మించిన వారికి, మీానరాశి (ఫిబ్రవరి 20—మార్చి 21) యందు జన్మించిన వారికి మైత్రి దృఢంగా ఉంటుంది. వృషభరాశి వారు మీానరాశి వారియెడల అభిమానం చూపిస్తారు. మీానరాశివారు వృషభరాశివారియెడల గౌరవంతో వ్యవహరిస్తారు. వీరితో యెవరూ కూడా మితిమీారి ప్రవర్తించరు కాబట్టి వారి మైత్రికి భంగం కలుగదు. వీరిమైత్రివల్ల యిరువురకూ ప్రయోజనం సమానంగా ఉంటుంది. తమ మధ్యను మూడవవారి జోక్యాన్ని వీరుసహించ కూడదు.

వృషభరాశియందు జన్మించిన వారికి, మేష రాశి (మార్చి 22—ఏప్రిల్ 20) యందు జన్మించిన వారికి మైత్రి సాధారణంగా ఉంటుంది, వృషభరాశివారు నిదానంగా వ్యవహరించేవారు మేషరాశివారు తొందరగా వ్యవహరించే వారు కావడం వలన ఒకరి లోపాలను ఒకరు సరిదిద్దగల అవకాశం ఉంది. వీరి మైత్రివల్ల ప్రయోజనం కంటే సరదా అధికంగా ఉంటుంది. వీరి స్నేహం అత్యంత సన్నిహితంగా ఉండదు. కాని మామూలు స్నేహంగా ఉండడానికి ఆటంకాలు యేర్పడవు.

ఆరోగ్యం వగైరా

ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది: శారీరక శక్తికంటే మానసిక శక్తి అధికంగా ఉంటుంది. ఆహార విహారాదుల్లో వీరు అతిగా ఉండడం వలన అనారోగ్యం చేస్తుంది. కంఠానికి సంబంధించిన అనారోగ్యానికి గురి కాగలరు. ధనం కంటే వారికి సుఖమే ప్రధానం.

వారికి అదృష్టాన్ని కలిగించేవి.

రంగు— నీలం.

ధరించవలసినవి:— నీలం (Sapphire) పచ్చ (Eamerald).

సంఖ్యలు:— 6,15,24,33,42, వగైరా

వారాలు:— శుక్రవారం.

నెలలు:— ఏప్రిల్ 21 మొదలు మే 21
ఆగస్టు 23 మొదలు సెప్టెంబరు 22
సెప్టెంబరు 23మొదలు అక్టోబరు22
డిశంబరు 22 మొదలు జనవరి 20

సంవత్సరాలు:—(వయస్సు) 6, 15, 24, 33, 42, 51, 60 వగైరా.

(వచ్చేవారం మిథునం) —మహేష్



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వై. బి. ఎస్. ఆర్, హైదరాబాదు

కుటుంబ నియంత్రణమువలన జన సంఖ్య పరిమితమైనను భగవదనుగ్రహము వలన కల్గు వైద్య నిపుణులు కళాకారులు జ్ఞానులు ఉండెదరని నమ్మకం ఏమిటి ? అలా కానిచో దీనివల్ల ప్రయోజనం ఏమిటి ?

పుట్టిన వాడికి జ్ఞానబిక్ష పెట్టడానికి,కళా నైపుణ్యం కలుగ చేయడానికి వైద్య నైపుణ్యం అలవరచడానికి తగిన సదుపాయాలు సమకూర్చాలంటే కుటుంబ నియంత్రణ పాటించకతప్పదు అలాకాదు. కన్నసంతానంలో ఎవరిరాత వారిదని కుచేల సంతతిని ప్రోత్సహించితే—ఆతల్లిదండ్రులకు విశ్రాంతి ఉండదు ఆపిల్లలు తమని కన్నందుకా తల్లితండ్రులను మెచ్చనూ మెచ్చరు మీరన్నట్లు అప్పుడింత మందిని కని ప్రయోజనం ఏమిటి?

పి. వి, చీరాల

ప్రేమించి పెళ్లిచేసుకోకుండా ఉండడం కంటే అసలు ప్రేమించడం మానేస్తే.

బెస్టు!

డి. ఎస్. ఎస్, రాజమండ్రి

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను... కాని నాకు ఆమెను వివాహమాడుట ఇష్టం లేదు ..

ప్రేమవేరు పెళ్లి వేరు అనే మీలాంటి ప్రబుద్ధులు ఎప్పుడూ ఉంటూనే ఉంటారు మీలాంటి వాళ్లని గుర్తించడం తెలియకే ఇంకా అక్కడా అక్కడా ఆడపిల్లలు మోసపోతున్నారు!

ఎ.వి. ఎస్. ఆర్, మద్రాసు

ప్రశ్నావళిలో తెలుగులో వ్రాసినవాటికే జవాబిస్తుంటే వ్యాయవుతితే నాకు ఇంగ్లీషు ప్రశ్నలకి జవాబిస్తున్నారే న్యాయమా?

వాట్ కెన్ ఐ డు! టెలుగు యాజ్ బోరింగ్ టు యూ పీపుల్!

ఎ. వి. కె, అనకాపుత్తూరు

ప్రేమలో సంతోషపడే వామిత్రుడు పెండ్లంటే కష్టపడుతా డెందుకు?

ప్రేమంటే హాయి, పెళ్లాం అంటే బిడదా కదా మరి!

జె వి. జి ఎమ్, కర్నూలు

జీవిత పరిధులు ఎంతవరకూ వ్యాపించి ఉంటాయి?

మృత్యువునీడ పడేటంత వరకూ......

ఎస్. పి, జగత్యాల

నేడు ఎక్కువగా స్త్రీలే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఏమయి ఉంటుంది?

అత్తాకోడండ్రికం ఆంధ్రదేశంలో అయితే— అవి ఒక జర్మను శాస్త్రకారుడు దీర్ఘ పరిశోధనల తరువాత కనిపెట్టాడు. రెండవ కారణం కుటుంబ కలహాలు. మూడు— ఆర్థికమైన ఇబ్బందులు............

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

రాజకీయాలతో రక్తసంబంధం తెంచుకొనేవారికి సలహా ఏమిటి ?

అసలు రాజకీయాలకి రక్తసంబంధం ఏమిటి? ఏసంబంధమైనా— చుక్కెదురే

ఆర్. జి. యల్, జగదల్పూరు

మహమ్మదీయులకు అల్లా, క్రైస్తవులకు క్రీస్తు, మన హిందువులకు అనేక నామములు గల దేవుళ్లున్నారు. నిజమైన దేవుడెవరు?

ఒక క్రైస్తవుడు, ఒక మహమ్మదీయుడు, ఒక హిందువు— దారినపోతూ గోతిలో పడ్డారట 'అల్లా' అనగానే మహమ్మదీయుని రక్షింప అల్లా చక్కావచ్చాడు. 'జీసస్ ప్రభూ' అనగానే క్రైస్తు దిగివచ్చాడు. హిందువుమాటేమిటి? 'రామచంద్ర ప్రభో' అని అరిచాట్ట ఊరుకోక 'మహాదేవా శంభో' అంటూ అరిచాట్ట 'కృష్ణా ఆపద్బాంధవా' అన్నాట్ట. ఎవరూ రాలేదు ఎందుకుట? రాముడు రాకపోతాడా అని శివుడు, శివుడు రాకపోతాడా అని కృష్ణుడు ఊరుకున్నారు! అందుకే ఏదో ఒక దేవుణ్ణి నమ్ముకోడం మంచిదంటార— వాళ్ల కాదేవుడే నిజమైన దేవుడవుతాడు. ఏమంటావు సోదరీ?

యమ్. యస్, పెద్దాపురం

స్త్రీకి ఉండవలసిన ఓర్పు, వినయం, విధేయత ఇవన్నీ కాక కోపము, నిర్లక్ష్యము, మాట విసురుతనము ఉంటే ఆ స్త్రీ జీవితం ఎలా ఉంటుందక్కయ్యా ?

వెనకటికి మామయ్య అంటూండేవాడు. అమ్మాయి లందరూ మంచివాళ్లే, కాని ఈగయ్యాలి పెళ్లాలెక్కడమంచి వస్తున్నారో అని! స్త్రీకి మీరు చెప్పినవన్నీ వుంటే ఆత్మీయులామెచుట్టూ చేరుతారు లేకుంటే తప్పించుకు తిరుగుతారు.

యస్. బి. యమ్. కె, అనంతపురం

నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయికూడా నన్ను ప్రేమించింది...

ప్రేమగురించి మాట్లాడేటట్లయితే. ..వెర్రిగా అన్నాడు షేక్స్పియరు

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

ఇంచుమించు రచయితలందరూ చెడ్డ అలవాట్లు కలిగి ఉంటారట నిజమేనా ?

ఆ రాయడమే ఆ చెడ్డ అలవాటు!!

యమ్. యల్. ఆర్, టిట్లాఘర్

జీవితంలో మానవులు ఎప్పుడు గుర్తింపబడతారు?

మనిషికి ఉన్నవుళ్లో స్వంతపేరూ, ఇంటి ఉళ్లో కట్టినబట్టా గుర్తింపు తెస్తాయి.

యమ్. కె. ఆర్, రాజమండ్రి

దేవుడిదయ మళ్లీ తప్పింది. పరీక్ష పోయింది. ఎంత ప్రార్థించానో...

బహుశా ప్రార్థన లోపం అయి ఉండదు. విశ్వాస లోపం అయుంటుంది.

ఎ. ఆర్. రెడ్డి, పోలవరం

అసలు స్వర్గం నరకం వేరే ఎక్కడో లేవని నా ఉద్దేశ్యం...

అంతేమరి . ఈరోజుల్లో ఆరెండూ ఇంట్లోనే ఉంటున్నాయి.

జి. యస్. యస్, సూర్యాపేట

మనిషిని మనిషి నమ్మకపోవడానికి కారణం ఏమిటి?

బాగుంది . ఎవరి తత్వం వారికి బాగా తెలియడమే కదా సోదరా!

జి. జి. ఆర్, కొంకల్లు

ఇప్పుడు అడిగిన ప్రశ్నలకి సరైన సమాధానాలు యిస్తున్నారు. మీరు అకస్మాత్తుగా 'శతావధాను'లైతే అప్పుడెలా యిస్తారో ?

జ్ఞాపకం రాక— మూగవోయెద!


వి. యస్. యస్, దార్లపూడి

అనుభవం నేర్పిన గుణపాఠంలో, స్వానుభవంతో మీ స్త్రీలను 'శక్తి స్వరూపిణులు'గా అభివర్ణించే మోరార్జీగారి నీతి నిజాయితీలని ఏమని అభివర్ణిస్తారు మేడమ్?

మొరార్జీకీ జై! ●

ఆమె చదువు తృప్తికరంగా లేదన్నారు!

ఆ అమ్మాయి మొదట్లో
ఎంతో తెలివిగా వుండేది.
ఆ తరవాతే ఆమె
నిర్లక్ష్యంగా, మొద్దుగా
తయారయింది.
అందువల్ల డాక్టర్ని
సంప్రదించాను.



"పిల్లలు పెరిగే కొద్దీ అదనపు శక్తి కోసం వారికి అదనపు పోషకత్వం అవసరం. మీ అమ్మాయికి హార్లిక్స్ యివ్వండి" అని డాక్టరు అన్నారు.

ఇప్పుడు పరిస్థితి వేరు.
ఆమె ఉత్సాహంతో
ఉబ్బిపోతున్నది...
ప్రశ్నలకు జవాబు
లివ్వడంలో అందరిలో
ఆమెయే మొదటిది.
హార్లిక్స్ ఆమెను
గురించిన సమస్యను
పరిష్కారం చేసింది.



హార్లిక్స్ వాడిన తరవాత చక్కని తెలివితేటలు...ఎంతో చురుకుదనం!

పెరిగే పిల్లలకు హార్లిక్స్ దివ్యమైనది. వాళ్ల శీఘ్రంగా వినియోగపరిచే శక్తిని యిచ్చేందుకు చాలా సార్లు వాళ్ళ మామూలు ఆహారములోని పోషకత్వము చాలదు. హార్లిక్స్ పిల్లలకు అదనపు పోషకత్వాన్ని యిస్తుంది. దీనికి కారణం, అది శ్రేష్ఠమైన సహజ ఆహార పదార్థాలతో సులువుగా జీర్ణమయ్యేలా తయారు చెయ్యబడడమే. పిల్లల చక్కని పెరుగుదలకు డాక్టర్లు వారికి హార్లిక్స్‌ను సిఫార్సు చేస్తారు. మీ పిల్లలకు కూడ హార్లిక్స్ కావాలి!





హార్లిక్స్

అదనపు శక్తిని కలిగించును!

గోధుమ పిండి మరియు
మాల్టెడ్ బార్లీల
పోషకవంతమైన
సారములు మరియు పూర్తి
మీగడ గల పాలతో
చేయబడినది.

HL.584L

పతివ్రత

అసూర్యశ్రీ



▣ నాతోపాటు సాగినకాలం, నాకంటె ధీమాగా, నిర్లక్ష్యంగా నడుస్తూ తొమ్మిదైదుల సంవత్సరాల్ని నాగతంలో పూడ్చి పెట్టింది!

నా గతం నా అనుభవం. నా అనుభవం నా జీవితం!

జీవనపథంలోని మజిలీలలో — మలుపులలో, ఎన్నో సన్నివేశాలు, సంఘటనలు ఉండవచ్చు!

చైతన్యం—జడత్వం; మమత—కలత; మోదం — ఖేదం; ద్వేషం — మోహం... —ఇంకెన్నో మాటలలో యిమడని భావ బంధా లుండవచ్చు.

ఇవన్నీ బలహీనమైనవి. కనుకనే, చీకటి వెలుగుల మగ్గంలో పడుగుపేకలుగా అమరి—గతానికి పరదాగా మిగిలిపోతాయి!

అంతో యింతో అంతరంతో, అందరికీ, సామాన్యసాధనకే అందివస్తుంది జీవితం! దానికంతకంటే ప్రత్యేకత యివ్వలేను

నా దృష్టిలో శాశ్వతమైనది బల మైనది కాలమొక్కటే! అది దొర్లి పోతూనే ఉంది పచ్చని ఆకులు పండు తున్నాయి! ఎండినఆకులు రాలుతున్నాయి!! మోడుల్నించి మొక్కలు మొలుస్తున్నాయి!!

కాలగమనంలో మార్పులేదు, నాటినుంచి నేటివరకూ; ఈ క్షణంవరకూ!

వేలమందిని వారివారి మజిలీలకు మోసుకు పోతున్నట్రైను ఒకమజిలీలో ఆగింది నేనున్న కంపార్టుమెంటులోంచి దిగేవాళ్లు దిగారు. మరెవరో యెక్కారు.

ఆ ఎక్కినవాళ్లలో చక్కటి చిన్న దొకటుంది!

'చూడ ముచ్చటగాఉంది!' అనుకున్నాను లోలోపల అంతకంటె ఆ పద్దెనిమిదేళ్ల ప్రాయపు పడుచు ప్రత్యేకతని చిత్రించుకో లేక పోయాను. ఓపికలేదు అనుభూతులకు లొంగలేను కూడా!!

ఆ జీవన క్షణాలు జారిపోయాయి! కాలం జారలాక్కుంది!! కాదు నేనే జారవిడుచు కున్నాను.

హైదరాబాదీయులు—లేదా ఆంధ్రులు నాకు చిత్రకారుడని బిరుదిచ్చారు. ఉత్తమ కళాకారుడని పైకెత్తారు!

అందుకు నేనంతగా పొంగిపోను

జీవితం నాకిచ్చిన బిరుదొకటుంది! 'ముదిరిపోయిన బ్రహ్మచారి!!'

'బ్రహ్మచారీ!' అని స్నేహితులుపిలిస్తే యేదో సంతోషంగానే ఉంటుంది 'ముదిరి పోయిన!' అనే విశేషణాన్ని, దానికి జతగా ఊహించు కున్నప్పుడు మాత్రం, అవ్యక్త మైన బాధతో కృంగిపోతాను.

నామనసే అంగీకరించలేదా వాస్తవాన్ని!!

నా చైతన్యం సహించలేదా సత్యాన్ని!!

ఏం లాభం ..

ఎవరికోసమూ, దేనికోసమూ ఆగే అవ సరంగానీ, జాలిమాపే అలవాటుగానీ లేదు కాలానికి!

నా ముఖాన అద్దముంది. బలమైన బుజాలు భౌతికకాయం. అసమయంలోనే ఊడి, అక్కడక్కడ మిగిలి, ముప్పాతిక వంతు తెల్లబడిన వెంట్రుకలు!

'అవి నా మనసుకు ప్రతినిధులుకావు!

నా కోర్కెలకు నిదర్శనాలసలే కావు!!

నాకే తెలిసిన యీ విషయం, గతాన్ని తలపోసి కలత చెందేకంటె, యింకెందుకూ పనికిరాదన్న విషయం కూడా తెలుసు.

అందుకే జీవితంతో రాజీ!

నాతోనే నా రాజీ! నా ఆశలతోనే నా రాజీ! నా ఆశయాలతోనే రాజీ! జీవితంతోనే, ప్రతి చిన్న విరామానికీ రాజీ......

... రాజీ పడని బ్రతుకులుంటాయా అసలు? ఏమో .

ప్రయాణీకుల లోకాభి రామాయణం ఆసక్తి జనకంగా ఉంది నా స్వగతాలకు సేతువు వడేసి, సిగరెట్ వెలిగించాను

'కాలం వింతగా మారిపోతుందండీ! ఈ కాలపు పిల్లలు పెళ్ళిళ్ళనే సరికి పరుగెళ్ళి తిరుగుతున్నారు గమనించారో లేదో!' అంటున్నాడు బిడ్డల తండ్రి కాబోలు ఒకాయన

'దేశాన్నుద్ధరించడానికేమో' కుటుంబ నియంత్రణనీ, తొందరగా పెళ్ళిళ్ళు చేసుకోవద్దనీ మంత్రులు సలహాలిస్తున్నారంటగా?'

ఆ మాత్రం ఉద్ధారణ కూడానా? పెళ్ళంటేనే భయపడుతున్నారుగానీ, పిల్లలు కనేందుకు వెనకాడ్డం లేదయ్యా!''

'అదేమిటండీ!!'

అదేనండీ అంతుబట్టని కీలకం! కలి కాలం ముదురుతుంది గదా!'

బాగానే సాగుతుంది ఆ పెద్ద మనుషుల సంభాషణ!

'వివాహం తప్పక చేసుకోవాలా?' నేటి యువలోకంలో తలెత్తే ముఖ్యమైన ప్రశ్న యిది!

కామ ప్రవృత్తి ఒక సహజాతం. ఆకలి లాంటి బలమైన ప్రేరేపణ. అంతేకాదు ఈ భావోద్రేకానికి, వయసు మీద, మనిషి మీద ఉన్న ప్రభావం, మరియేయితర వ్యసనానికీ లేదేమో! మరి, అంతబలమైన యీ ప్రవృత్తిని, సక్రమమైన మార్గంలో, నడిపించేందుకు మార్గమేమిటి?

సభ్య సమాజంలో, సర్వులూ సమ్మతించేట్లు, నీతివంతంగా సంతృప్తి పడాలంటే వివాహం తప్ప వేరే మార్గమేముంది?

వెర్రి తలలు వేసే నేటి యువకుల అభిరుచులలో గల ఆంతర్యమేమిటి? అంతర్గతమైన యేదో బలహీనత!

అదే నేటి సంఘపు సంస్కారంలోని గొప్ప లోపసూక్ష్మత!

స్త్రీలోకం కలలుగనే స్వేచ్ఛను భంగం చేస్తున్న అవాంతరంకూడా అదే!!

28—6—68

ఆత్మవిమర్శ చేసుకున్నట్లు నన్ను నేను ప్రశ్నించుకుంటే

వివాహం నిర్లక్ష్యంచేసి, నేను సాధించిందేమిటి? స్త్రీ సంబంధమైన వాంఛల పట్ల అతీతత్వం పొందగలిగానా? అలా అనుకుంటే, అది ఒట్టి భ్రమ!

ఆ కర్షణలు ఊరించాయి! ఆశలు మోసులెత్తేవి!! అనుభూతులు తలలెత్తాయి అన్నిటినీ కాలం కబళించింది! దానికి ఎరగాక మిగిలిందల్లా

పూరణకు సాధ్యంకాని కొరత...తలపోతలకు లొంగిరాని వెలితి!! అంతే మరి, నేను బ్రహ్మచారిగా యెందుకుండిపోయాను?

సంసారాన్ని పోషించలేననే భయంతోనా? నా ఊహాలకు అనురూపమైన కన్నె దొరకకనా?—కాదు ఇవేవీ కారణాలుకాదు మరి ఎందుకు?

ఆ ప్రశ్నకు జవాబు నిర్దుష్టరూపంలో తయారుగా లేదు నాలో. .

వరంగల్ స్టేషను ఆది నా యెదురు సీటులో కూర్చున్నవారు దిగిపోయారు అక్కడ యెక్కిన కుటుంబం ఆ స్థలాన్నాక్రమించుకుంది.

దంపతులు—ముగ్గురు సంతానం!

పిల్లలు బాగా అల్లరిచేస్తున్నారు గోముగా 'అమ్మా!' అంటున్నారు. ప్రేమగా 'నాన్నా!' అంటున్నారు. ఆ అమ్మా నాన్నలు తమ సంతానం అడిగే యక్ష ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానాలు చెబుతున్నారు. తినిపిస్తున్నారు. మురిపిస్తున్నారు, మురుస్తున్నారు.

దాంపత్యం — మాతృత్వం — ఈ అనుబంధంలో అంత సంతృప్తి ఉంది కాబోలు! 'సంసారం సాగరం!' ఇది సామాన్యంగా అందరూ అనేమాట. అయినా అందులోనికే దూకాలని ఉబలాటపడేవారు — అప్పటికే దూకి విలాసంగా జలకాలాడేవారూ — యీది యీది అలిసిపోయినవారు— తరుణోపాయం అన్వేషించేవారూ—ఇదే జీవితం—ఈ పరిధికి పరిమితమైనవే అన్ని సమస్యలూ— పరిష్కారాలూను!

—అని తెలుసుకున్నా, నేను మాత్రం ఒక ప్రేక్షకుడిగా ఒడ్డునే ఉండిపోయాను. దిగనివాడికి దానిలోని, 'లలి' యేమిటో 'చలి' యేమిటో యెలా తెలుస్తుంది?

ఊహకు నాస్వమంత స్పర్శ యెక్కడిది?

ఆ గృహిణి చేతిలో ఒక పుస్తకముంది.

'పతివ్రత' రచన: రాగిణీదేవి

'రాగిణీ!' భర్త పిలిచాడు ఆమె తలెత్తింది అంతవరకూ సరిగా ఆమెముఖం చూడలేదు

'రాగిణి . రాగిణీదేవి...రాగిణీదేవి!!'

ఎక్కడో . ఎప్పుడో...చూసినట్లు... యేదో చేసినట్లు . యేదో చేసినట్లు ఎక్కడ? ఎప్పుడు?...ఎవరు?...'

'నీ పుస్తకం చదివాను పతివ్రత అనగానే సీత, సావిత్రి, అనసూయ గుర్తుకువస్తారు మొదట. మరి, అహల్యను ఆదర్శంగా తీసుకున్నావు నీ ఉద్దేశ్యమేమిటో సరిగా బోధపడలేదు నాకు?' అన్నాడు భర్త.

ఆమెఏదో ఆలోచిస్తూ కాసేపు మౌనంగా ఉన్నంది.

'స్త్రీని పుష్పంతో పోలుస్తారు. ప్రతి పురుషుడు తన స్త్రీ అనే పువ్వు, నలగక వాడక, నిర్మలమైన సౌరభాలు వెదజల్లుతూ అతిపవిత్రంగా ఉండాలని కోరుకుంటాడు. ఆనాడూ, యీనాడూ అంతే! బాగానే ఉంది అంతవరకు

అలాంటి స్త్రీని భార్యగా కోరే పురుషుడు, స్త్రీ లోకంపట్ల తనకెంత బాధ్యత ఉందో, ఆలోచించడు ఆలోచించగల్గినా ఆచరణలో మాత్రం బలహీనుడౌతున్నాడు.

అంటే స్త్రీని అర్థంచేసుకోగల ఆత్మజ్ఞత, నిగ్రహ సంస్కారం పురుషుడికి లేవు.

రావణాసురుడు మొదలయిన రాక్షసుల బారినుంచి తమ శీలాన్ని రక్షించుకునేందుకు, దైవికమైన శక్తులు సహాయపడ్డాయి సీతా మొదలయిన సతులకు

అహల్య అలాకాదు ఆమె ఎరుక లేకుండానే సంకల్పానికి వ్యతిరేకంగా శీలం హరించబడింది. అంతమాత్రంచేత ఆమె పతివ్రత కాదనగలమా?

మనసుకంటు యెవ్వరెట్లు బలహీన శరీర సంరక్షణమాత్రమే పాతివ్రత్యమౌతుందా? అదే నిజమైతే స్త్రీ శారీరకంగా, పురుషుని కంటె శక్తిగలద్

ఆ దంపతుల సంభాషణ సాగుతూనే ఉంది. నాకు మూఢలయింది ఆమె ఎవరో! ఆమెను నేను చూశాను ఇలాంటి స్థలంలోనే, ఇలాంటి విషయంలోనే... చాలా కాలం క్రితం.

పతివ్రత

అయినా, గజాన్ని, గట్టి పాశంతో త్రవ్వి, పెకలించబడిలేదు! మామూలు జ్ఞాపకాలు కావవి! మధురమైన స్మృతులు!!

ఊహాకల్పనలోని గాథలు కావవి!

యదార్థంగా సంభవమైన జీవితకథ!!

* * *

ఆవాడు హైదరాబాదునుంచి స్వగ్రామం కనుమళ్ల పోతున్నాడు చంద్రం.

మనసును 'ధాలంజి' చేసే వయసు!

వయసును వర్ణించే ఊహలు!!

ఊహలకు ప్రతిబింబంలాంటిరూపం!

హైదరాబాదులో పెద్దహోదాలో ఉన్న మామయ్యగారివద్ద ఉంటూ, ఉస్మానియా యూనివర్సిటీలో మొదటి సంవత్సరం 'ఎం ఏ' చదువుతున్నరోజులు.

సంక్రాంతిపండుగ నిమిత్తం శెలవులు వచ్చాయి. ఒకసారి పల్లెల అందం చూడ మనస్సై బయలుదేరాడు

ముందున్న చెట్లను వేగంగా వెనక్కి నెట్టివేస్తూ పరుగెత్తుతూంది ట్రైను! జనవరి చల్లగాలుల జోలలకు నిదుర పట్టింది

ఎప్పుడో మెలకువ వచ్చి కళ్లు తెరిచే టప్పటికి ఆమె కనిపించింది!

రేపే పున్నమిరేయిని పాలించబోతున్నానని సంతోషంతో కాబోలు వెండిమబ్బుల వెంట పరుగెత్తుతున్న చందమామవైపు ఏదేకంగా చూస్తూంది!!

విద్యుద్దీపపు కాంతిలో మిసమిసలాడుతున్నాయి చెంపలు! కెంపుల్ని ప్రతిఫలింప జేస్తున్నాయి రింగులు!!

చంద్రం చిత్రకారుడు! భావుకతకేమి కొదువ వుండదా వయసుకు!!

'ఎవరో యీమె! ప్రతిభావంతుడయిన యువ చిత్రకారు డొకడు, మనసులోని మధురోహలకు రూపకల్పనచేయ ప్రయత్నించి, కృతకృత్యుడైతే, అచిత్రం, ఈమె కన్న అందంగా ఉంటుందా?'

—అని ఆమె లావణ్యానికి నిర్వచనం చెప్పుకున్నాడు.

'ఈమె మాట్లాడదేం? ఎలా ఉంటాయో ఆ పెదాలవెంట వచ్చేమాటలు! ప్రక్కన తనవారెవరూ లేనట్లుంది. అంటే, ఒంటరిగా ప్రయాణం చేస్తుందా? ... ఇక తనే మాట్లాడించాలి. కాని, ఎలా? ఏమని పలకరించాలి?...

ఆలోచించాడు 'సాటి మనిషిని, తోటి ప్రయాణీకురాలిని పరిచయం చేసుకునే పద్ధతి తెలియదు! సిగ్గువేటు. ఎండగ చదువు! పనికిరాని విజ్ఞానం...' విసుక్కున్నాడు చంద్రం.

కథల్లో, ఎవరితోనూ మాట్లాడకుండా 'మాలోకం', 'అలక్‌నిరంజన్' కథానాయకుల్ని ఉత్తములుగా సృష్టిస్తారు రచయితలు.

కాని, 'మాటకారితనం' లేకపోవటం, 'కలుపుగోలుతనం' తెలియకపోవటం యువకుల పాలిట యెంతబాధాకరమో యిప్పుడు అనుభవమౌతుంది.

వేగిరపాటు, కలవరపాటు, తడబాటు... ఎన్నిపాట్లుపడ్డా, నోటివెంట ఒక్క మాటయినా రాలేదు. తను దిగవలసిన స్టేషనుమాత్రం వస్తోంది.

'దిగాలి తను. తర్వాత ఇక యీమె కనిపించదు కాబోలు!' ఏదో దిగులు... బాధ!

తీరా శింగరాయకొండ స్టేషన్లో ఆమె కూడా దిగినప్పుడు ఆశ్చర్యపడకుండా ఉండలేకపోయాడు చంద్రం.

ఏ దూరతీరాల విరిసినదో, ఏ మారుమూలలతో పరిమళాలు వెదజల్లవలసిన పారిజాతమో అనుకున్న యీమె, ఈ చిన్న స్టేషనులో దిగటమా!!!

టికట్‌కలెక్టర్ కళ్లు ఎప్పుడో ఆమెను తినేయ మొదలుపెట్టాయి! కాసేపు తను సహానంవహిస్తే, యేకంగా స్నేహం కలుపుకునే కళలే కనిపిస్తున్నాయా దుర్మార్గుని లో. వాలకాన్నిబట్టి తనతోమాట కలిపేందుకామె సుముఖంగా ఉన్నట్లుకూడా గ్రహించి, ఆమెదిక్కై:

'మీరు ..మీరు...' అంటూ మిగాద మాటలకోసం అవస్థపడసాగాడు.

'నేను యిక్కడే దిగానండీ! చిక్కుతో కూడా పడ్డాను.'

'ఎలా రెక్కడికి వెళ్లాలి?'

'కనుమళ్ల!'

'కనుమళ్లా!!! కనుమళ్లలో మీరు...'

'వెంకట శేషయ్యగారు మానాన్నగారు'

తమకోసమే వెయిట్ చేస్తున్నట్లు నిలబడ్డ అతనిచేతుల్లో టిక్కెట్టుంచి

వెయిటింగ్‌హాల్లో ఒకేబల్లమీద కూర్చున్నారు.

హాలు విశాలంగా ఉంది అన్నితరగతుల వాళ్ళకీ అదే 'వేచియుండు గది!' ప్రయాణీకులో, బిచ్చగాళ్ళో, ముసుగులుతన్ని, ముడుచుకుని పడుకున్నారు అక్కడక్కడ.

చంద్రందగ్గర ఒకసూట్‌కేసూ, ఆమె దగ్గర ఒక హాండ్‌బాగూ—అదే హారిడాగ్ అండీబాగేజీ! అతనిది అతనూ, ఆమెది ఆమె పదిపగల్లినంతదూరం మోయగలరు. లేతే, వారి తక్షణసమస్యల్లా; 'యిప్పుడేమి చేయాలి?' అనేది. ఆమె వాచీ చూసుకుంది.

'పదుకొండున్నర. ఇప్పుడు బస్సులుండవు కదండీ!'

'ఉండవు.'

'మీ కిక్కడ తెలిసినవాళ్ళెవరైనా ఉన్నారా?' అతనడిగాడు.

'పదేళ్ళతర్వాత మళ్ళా స్టేషన్లో ఉండటం యిదే మొదటిసారి!'

చాలాసేపు నిశ్శబ్దం.

'ఈ సమయం ప్రయాణానికి శుభప్రదమైందని చెప్పారండీ, పిశాస్త్రులుగారయినా?'

మౌనం భూషణమే! అన్ని సమయాల్లోనూ కాదుమరి! ఇలాంటి సమయాలలో తోచింది మాట్లాడగల్గటం మౌనంకంటె ఎన్నోరెట్లు శ్రేష్ఠతమం. ఆ ఉద్దేశంతోనే పైమాటలు ఆడాడు చంద్రం.

'ట్రైను సమయానికి వచ్చిఉంటే, హీయంత్రం ఆరులోపలే కనుమళ్ళ చేరి ఉండాల్సిందండీ నేను!'

'ఇప్పుడేం చేద్దామంటారు. నాకు తోచినంతవరకూ రెండేమార్గాలు తెల్లారేవరకూ యిక్కడ తలదాచుకోవడం, లేదా మెల్లగా నడుచుకుంటూ మార్గం పట్టడం...ఇక్కడి పరిస్థితిని చూస్తూనే ఉన్నారుగా.. చలి, గాలి, దోమలూ, నల్లులూ, చీరపోతు...'

'ఆగండి. ఎంతదూరముంటుంది ఊరు. సరిగ్గా చెప్పండి!'

'నిండుమైళ్ళ రెండు!'

'సరే, నడుచుకుంటూ వెళ్ళిపోతే!!'

'నడుచుకుంటూ పోవడమా...'

'ఏమిటి, అలా అయ్యారు. మీకు రాత్రి భయమా!!'

ఆమె కాటుక కళ్ళల్లో వాచీ సూర్యోదయం తను నిద్ర లేచినా నిద్ర పోయినా తోచలేదు చంద్రానికి.

'దయ్యాలభయమైతే లేదు. దొంగలూ, పాములూ అంటే కాస్త జంకే...వెన్నెల గనక వచ్చాలేదు అదికాదు నా సంకోచం. బహుశా పల్లెటూరి వాతావరణం, మనస్తత్వాలు మీకు తెలిసి ఉండవు. మనిద్దరం యీవేళప్పుడు కలిసిపోతే, ప్రళయం సంభవించినంతగా యిదయిపోతారు. ఇక మీ యిష్టం!'

చంద్రం చూడాలనుకున్న తెంగుతేపి యేర్పడలేదామె ముఖంలో! తేలిగ్గా నవ్వింది.

'నామనసు మంచిది. మీ మనసూ...'

'మంచిదే!'

'పదండి'

'వయసే యింకా మంచిదనిపించుకునే దశకు రాలేదేమో!' అందామనుకుని 'అధిక ప్రసంగం!' అంటుందేమోనని భయపడి, ఆమె ననుసరించాడు.

కనుమళ్ళదొంకన నడుస్తున్నారిద్దరూ. బాట కిరువైపులా యేపుగా పెరిగిన జొన్నచేలు! చలిని చీల్చుకుంటూ పోగుతున్నగాలికి కదలే ఒగుడాకులధ్వని సన్నగా వినవస్తుంది.

నిశ్శబ్దమైన భయాన్ని ముద్దుకున్న పరిసరాలనూ, అనంతాకాశాన్నీ తెల్లగా కనిపింపజేస్తూ, కనిపించని మంచులో తెలిసీ తెలియని ఆత్మీయతను కురిపిస్తూ చందమామ!

విచిత్రమైన ఆ సమయంలో రెండు గుండెలను ఒక హృదయంగా కలిపి అంత సన్నిహితంగా చేర్చటంలో సృష్టికర్త ఉద్దేశ్యమేమిటో...!!

ఇప్పుడామె పేరు తెలిసింది చంద్రానికి! చిన్నప్పుడు తనతో కూడి ఆడినవారిలో చిన్ని పావడాల, బుల్లిజాకెట్ల, పిల్లిజడల అమ్మాయిల్లో యింతటి సౌందర్యరాశి ఉందని ఊహించగలాడతను! ఆ మహోత్తరకార్యం ఒక్క కాలమే చేయగలదు.


'నాయనిమిదవయేట కనుమళ్ళ వదలిపెట్టాము. మా చిన్నాన్నగారి దత్తపుత్రికగా విజయవాడలో ఉంటున్నాను.

స్త్రీకి పరిమితమైనవిద్య యింకా మితమైన స్వేచ్ఛ ఉండాలనేది మా చిన్నాన్నగారి తత్వం. స్కూలుఫైనలుతో నాచదువు ఆపేయాలని చూచారు. నేను పట్టుపట్టడంతో ఊరుకున్నారు బి. యస్. సి. సెకండియర్ చదువుతున్నానిప్పుడు

చదువు పూర్తికాకముందే పెళ్ళికొత్త 'రెవల్యూషన్' లేవదీశారు. వివాహమట! అంతేకాదు ఈ విషయంలో ఆయన తన పట్టుదలను సడలించుకోదలచలేదు ఈరోజు ఉదయమే సంబంధం స్థిరపరచుకుని వచ్చారు

నాకు, ఆయన మొండితనాన్నుంచి బైటపడేందుకు యింతకంటె మార్గం కనిపించలేదు.'

అంటూ తన ప్రస్తుత ప్రయాణపు పూర్వాపరాలు సంగ్రహంగా వివరించింది రాగిణి.



పతివ్రత

'ఎందుకో, యిలా రావటంవ్వారో వీరాళు తొందరపడ్డారేమో!' అనిపిస్తుంది నాకు' తన అభిప్రాయం వెల్లడించాడు చంద్రం.

'నాకు యిష్టంకానివి చేయటం చిన్నప్పట్నుంచి అలవాటు లేదు చంద్రంగారూ! పెంచిన తండ్రిఅయినంత మాత్రాన వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అభిరుచుల్ని అణచివేయటమేనా? మానాన్న అయితే యిప్పటికీ నన్నిలా బాధించి ఉండేవారు కాదు.' అని చెప్తూనే 'కెవ్వు'మని అరచి చంద్రాన్ని గట్టిగా పెనవేసుకుని పోయింది.

వారికి ముందుగా రెండుగజాల దూరంలో నడిబాటలో, తెల్లనిదొకటి నల్లనిదొకటి రెండు సర్పాలు పెనవేసుకుని, పొర్లుతున్నాయి!

ఆ దృశ్యం చూచిన చంద్రం గుండెలు కూడా ఝల్లుమన్నాయి.

నాలుగైదుబారలు దూరంగా తొలగి, మళ్ళీ బాటను నడకసాగించారు:

'వాటిని పెనబాములంటారు, తెలుసాండీ ఈ ప్రక్కనే ఒక పెద్దపుట్టఉంది. దాన్ని పాముపుట్ట అంటారు. మేము సింగరాయకొండ హైస్కూల్లో చదువుకునే రోజుల్లో, ప్రతిరోజూ యిక్కడ పాము ప్రాకిన జాడలు చూచేవాళ్ళం. ఇక్కడ ఎన్నోపాములున్నా, యింతవరకూ యెవరినీ కరిచినట్టూ, చనిపోయినట్టూ వినలేదింతవరకూ.'

సింగరాయకొండ — కమమళ్ళ మధ్య దూరము రెండుమైళ్ళే అయినా, రాత్రి వేళల ప్రయాణీకులు జడుసుకునే ప్రదేశాలు మూడున్నాయి.

ఒకటి పాముపుట్ట! రెండవది దేవతల బావి.

పేరుకు దేవతల బావిగాని, అక్కడ దయ్యాలు నివాసముంటాయని ప్రతీతి. గుంపుగా ఉన్న చెట్లమధ్య, పాడుబడి, అగాధంలా కనిపించే బావి! బ్రతుకుపట్ల విరక్తి కల్గిన ఆ గ్రామవాసులు, ఆ బావిలో పడి ప్రాణత్యాగం చేసుకోవటం జరుగుతుండేది. చంద్రానికి తెలిసినంతవరకూ, ఒక కన్నెమాత్రం యిష్టంలేని వివాహానికి నిరసనగా ఆ బావిలోదూకి చనిపోయింది. అప్పు

ట్నుంచీ ఆమె దయ్యమై అక్కడే ఉందని నమ్ముతారు ఎంత ధైర్యస్థులకయినా, అక్కడికి వచ్చేటప్పటికి, ఆ కన్నెరూపం మనసులో మెదలడం గుండెలు వేగంగా కొట్టుకోవడం తప్పదు.

మూడవది జంటమఱ్ఱి.

పెద్ద పెద్ద మఱ్ఱిచెట్లు రెండు, బాట కిరువైపులా, కౌగలించుకున్నట్లు కలిసిపోయి. చుట్టూ ఊడలుదిగి ఉంటాయి ఆ చెట్లమీద ఒకప్పుడు రాక్షసదంపతులున్నట్లు గాథలు చెప్పుకోవటం ప్రజలకు కుతూహలం!

ఈ విషయాలన్నీ చంద్రం చెబుతుంటే రాగిణ వింటుంది ఫలితంగా, తనెంతో గుండె నిబ్బరంగలదాననవే నమ్మకమున్న ఆమెలోని బేలత్వం మేలుకుంది అంతేకాదు తనభయాన్ని పోగొట్టేందుకు తన సరసన ఉన్న పురుషుడే ఆధారంగా భావించే స్థితికి దిగజారింది

దేవతలబావి, జంటమఱ్ఱుల దగ్గర అతన్ని అనుకున్నంత దగ్గరగావే నడిచింది. వాటిని దాటినతర్వాతకూడా భయఛాయాలు పోలేవామెలో!

చంద్రంలోని ఊహలు వేరువిధంగా పరుగెత్తుతున్నాయి!

'పెనబాముల బంధం' అతని కళ్లలోనే మెదులుతూంది! యౌవనం తీర్చిదిద్దిన ఆమె శరీరపు వంపులు కళ్లముందే కదులుతున్నాయి!!

ఆమె తనను కౌగలించుకున్నప్పుడూ, మృదువైన ఆమెవేళ్లు తనవేళ్లలో చేరినప్పుడు—అనుభూతమైన స్పర్శ యింకా అతనిని ఊరిస్తూనే ఉంది ఇదివరకు ఎరుగనిదా సుఖం! ఊహకయినా అందనిది!!

.. యీ అవస్థను వీడిచనువుగా ఆమెలో కలిసిపోవాలనిపిస్తుంది!

మళ్లీ ఒక్కసారి తనను పెనవేసుకుంటే బాగుణు ..

ఇక రెండేరెండు ఫర్లాంగులు నడిస్తే ఊరు చేరుకుంటారు. ఈలోపల్నే...

'ఏదో మధురానుభూతితో చలించే ఆ పెదవుల్నిచూడాలి! బరువుగా మూతలు పడే ఆ కనురెప్పలలో మత్తును చూడాలి. చూడాలి!!' అనే తలుపు కలుగగానే నిగ్రహంతో మంతనాలాడుతున్న మనస్సాక్షి, అతడిలో మేలుకున్న రాక్షసుడిచేత అణచిపెట్టబడింది!

రాగిణీదేవీ!'

'ఊ! '

'దీనిని కలువల దొరువని పిలుస్తారు!'

అక్కడ చుట్టూ యిసుకప్రదేశం బాట ప్రక్కన చిన్నదొరువు, నీటిలో తేలుతూ రెండు మూడు కలువలు కలువల ప్రక్కన చందమామ ప్రతిబింబం!

'చాలాబాగుందిగదూ యీ ప్రదేశం! కాసేపు కూర్చోవాలనిపించటం లేదూ?'

'ఈచలిలోనా !! ఇసుకగూడ తడిగానే ఉన్నట్టుంది.'

ఆమె కూర్చునేందుకు యిష్టపడ్డం లేదు త్వరగా ఊరుచేరడం ఆమె లక్ష్యంగా ఉందనుకున్నాడు.

'రాగిణీదేవీ! మీకిప్పుడు భయం కలగటంలేదా?'

'పాముపుట్ట, దయ్యాలబావి, రాక్షసుల మఱ్ఱి దాటాంగా! అదిగో ఊరుకూడా కనిపిస్తుంది!'

'అయినా, యిది యేకాంత ప్రదేశం. ఒక్కరే ఉన్నారు'

'అదేమిటి! మీరూ ఉన్నారుగా !!'

'అదే నేను చెప్పేదీను. నన్ను చూస్తుంటే మీకు భయం కల్గటంలేదా?'

రాగిణి నవ్వింది! పకపక, నిర్లక్ష్యంగా నవ్వింది!

'భయంకరంగా ఉండేవాళ్లని చూస్తేనే నాకు భయం కలుగదు!'

'ఈమె నా పురుషత్వాన్ని లక్ష్యం చేయటం లేదన్నమాట!' అనే ఉద్దేశ్యం అప్పుడతనిలో కలగడం విడ్డూరమే! ఆ సమయంలో చంద్రం కళ్లల్లోకి చూసి ఉంటే రాగిణి ఆ జవాబుచెప్పి ఉండేది కాదు అంత చిలిపిగా ఆమెచెప్పి ఉండకపోతే అతని చొరవకంత అవకాశముండేది కాదేమో!

'రాగిణదేవీ, మీ శరీరం కావాలి!'

ఇంతవరకూ యే యువకుడూ యే యువతినీ అడిగి ఉండవి, యే ప్రియుడూ యే ప్రేయసిని అడుగరాని కోరిక అది!


సుషుప్తావస్థలోనున్న నిస్తబ్ధతకు జాగృతి కల్గింది!

ఒదిగిఉన్న గాలి హఠాత్తయిన విసురుకు, ఆ పరిసరాలలోఉన్న జువ్విచెట్ల కొమ్మలు విసుక్కున్నాయి!!

తనలో; పవిత్రమూ, నిర్మలమూ, అమూల్యమూ అయిన ఏదో విలువ ఉందనీ, దాన్ని అపహరించే సమయంకోసం వేచే పురుషశక్తి అతనిలో ఉందనే అవగాహన కలిగేముందుగానే—

అనుభవంలేని ఆనందపు లోతులు చూచేందుకై ఆరాటపడే తుది భావపు ప్రభావంతో కంపిస్తున్న అతని గట్టి గుప్పెట్లలో, మృదువైన ఆమె భుజాలు యిమిడిపోయాయి!

'ఏమిటి, మీరు నిజంగానే' మంచితనం, సంస్కారం, సాధుత్వాన్నే ఊహించిన, చూచిన ఆమె, అతనిలోని ఆ వితండమైన మార్పును నమ్మలేకపోతూంది యింకా!



పతివ్రత

'నిజం రాగిణీదేవీ! తెల్లని వెలి. కోరికలు రేపే గాలివిసురు. లోకం నందన వనంలా అనిపించటంలేదూ? యిలాంటి సమయం నా జీవితంలోనేకాదు, నీ జీవితంలోకూడా రాదు. ఈకోరిక తీరితే, యే క్షణంలోనయినా చావుకు సిద్ధంగా ఉండ వచ్చు!'

మృదువైన కవిత్వం చెబుతూనే, పశుత్వం ప్రయోగిస్తున్నాడు చంద్రం. ఆ కన్నె హృదయం గజగజ వణికింది! ఆమె పెద్దపెద్దకళ్ళు యింకా విశాలాలై అతని కళ్ళలోనికి చొచ్చుకుని పోతున్నాయి! తడబడుతున్న పాదాలు యిసుకలో గుచ్చుకుని పోతున్నాయి!!

కళ్ళలోని ప్రార్థనను అర్థం చేసుకోలేని అతని పశుత్వానికి రెండుచేతులెత్తి నమస్కరించింది!

'నేనినాటివరకూ యెవర్నీ యిలా వేడుకోలేదు. నేనొక పురుషునికి భార్య కావలసిన స్త్రీని. నన్ను వదులు, దయచేసి...'

'ఇప్పుడు నిన్ను వదలి నేను మనిషిగా జీవించలేను. ఇదేమీ ప్రాణాపాయాన్ని మించిన తప్పుగాదు రాగిణీదేవీ!'

నవవికసితకుసుమం, అనాఘ్రాతపుష్పం, అతని కాళ్ళక్రింద నలిగిపోయింది! తేనెను ఆఘ్రాణించిన భ్రమరం విశ్రమించింది!

* * *

ఊళ్ళోకి పోయేందుకు వెరచిన నేరస్థుడు అక్కణ్ణించే వెనుదిరిగాడు. మతి స్థిమితం కోల్పోయి వారంరోజు లెక్కడో తిరిగాడు.

ఏమి జరిగినా జరగనీ అనే తెగువతో ఎనిమిదవనాడు కనుమళ్ళ వెళ్ళాడు. తనూహించినదేమీ జరగలేదు.

వెంకట శేషయ్యగారింటివద్ద రాగిణీదేవిని చూశాడు దూరాన్నుంచి. వదనంలో నైర్మల్యం! విశిష్టమైన మూర్తిమత్వం!!

తనతప్పిదానికి ప్రాయశ్చిత్తంగా, ఆమెను వివాహం చేసుకోవాలను కున్నాడు. పెద్దల ద్వారా యెంతగానో ప్రయత్నించాడు.

ఆమె అభిమానవతి! మనస్సాక్షికి భిన్నమైన నిర్ణయాలకు లొంగే అలవాటు లేదు. తనలాంటి నమ్మకద్రోహిని, నీచ మానవుణ్ణి, రాగిణివంటి ఉత్తమస్త్రీ క్షమించగలదా? జీవితాంతం సహవాసం చేయగలదా?

ఆనాటి ఆమె తిరస్కారప్రభావం అతని భవి జీవితంపై గట్టినిదమైనదెబ్బ తీసిందో అతని వ్యక్తిత్వాన్ని యేయే సంఘర్షణలకు గురిచేసిందో అతనికే తెలియదు!!

'ఏమయ్యిందండీ, యిలా అయ్యారేం?' అంటూ నాభుజం పట్టుకుని కదుపుతున్నాడామె భర్త.

గత స్మృతులను నెమరువేసుకుంటూ పరిసరాల్నే విస్మరించిన నా ఏకాగ్రత చెదిరి పోయింది.

ఇప్పుడు; వారెవరో గ్రహించిన తరువాత; వారిముందు కూర్చోలేను. ఆయన ఆప్యాయతను భరించలేను. లేచివెళ్ళిపోవాలి! కాని...పోయే ముందొక్కసారి రాగిణీదేవిని చూడాలి...

నావైపే చూస్తూ ఉంటుంది; ఆ చూపులు నన్ను క్షమిస్తున్నాయో! శపిస్తున్నాయో తెలుసుకోవాలి...

అతి ప్రయత్నంమీద తలెత్తాను. పెద్ద పెద్ద కళ్ళు! తీక్షమైన చూపులు... ఆ తీక్షతకు నన్ను కాల్చివేయగల శక్తి ఉంది!!

అప్పుడే ఏదో స్టేషన్లో ఆగింది ట్రైను దిగాను. అది ఒంగోలుస్టేషను.

రాగిణీదేవి చూపులలో ఎంతటి మలినాన్నయినా కడిగివేయగల నైర్మల్యముంది. సందేహంలేదు! కాని...నాకోసం యే కొంచెమైనా క్షమాభావముందా?...

ఆమె 'పతివ్రత' చదివిన తర్వాత నా సందేహం తీరింది.

చంద్రం అనే యీ పశువును మర్చిపోలేదు రాగిణీదేవి! జీవితంలో మర్చిపోలేదు కూడా!! అయితే ఆ స్మృతి నీచమైందికాదు. అమాయకుడైన తన బిడ్డను మర్చిపోలేనట్లే నన్నూ మర్చిపోలేదు.


ఆమెస్త్రీ! ఆమె పతివ్రత!!

ఆభర్త ముఖంలోని తృప్తే అందుకు నిదర్శనం! ఆమె రచనలోని ప్రతిభావం లోనూ ఉందామె శీలసంపద!!

కాబట్టే నన్నెప్పుడో క్షమించగల్గింది. ఈ అవగాహనతో నా మనసు కుదుట పడింది. ఎంతో కాలంనుంచి ఎరుగని నవ్వశాంతి అనుభూతమైంది.

'నాకదిచాలు! ఇక జీవితంలో పొరపాటున అయినా ఆమెకు కనిపించరాదు.' అని నిర్ణయించుకున్నాను.

ఆమెలోని పతివ్రతాశక్తే, బహుశా నన్నిలాంటి బాధాకరమయిన నిర్ణయాలపాలు చేస్తుందేమో అజ్ఞాతంగా! ●



వారఫలం

28-6-1968 శుక్రవారంమొదలు
4-7-1968 గురువారం వరకు

మేషం · మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు

వృషభం వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు కొన్ని వ్యవహారాల్లో మీమంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి దైవ కార్యాలు నెరవేరతాయి

మిధునం : వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి మిత్రులకు సహాయం చేస్తారు

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది సంతోషకరమైన వార్తలను వింటారు

కర్కాటకం మీచాకచక్యమే అన్నివ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు ప్రయాణాలు ఫలించగలవు సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

సింహం వారంప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి మీతాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది పోటీవారిలో గౌరవం లభిస్తుంది సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉండదు విలాస వస్తువులు కొంటారు

కన్య వ్యాపారంలో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

తుల: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి మిత్రులకు సహాయం చేస్తారు వారం ఆఖరులో అనుకోని చికాకులకు గురి కాగలరు

స్త్రీలకు — ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది

వృశ్చికం వృత్తివ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది

స్త్రీలకు — వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు బంధువులకు సహాయం చేస్తారు

ధనుస్సు లాభం రావలసివ్యవహారాల్లోనే నష్టం వచ్చేపరిస్థితి యేర్పడుతుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది సంతోషకరమైన వార్తలనువింటారు.

మకరం భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి వృత్తిలో అనుకూల వార్తలను వింటారు వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు

కుంభం వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

మీనం ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మున్ముందుకూడా ఉపయోగం ఉంటుంది వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీవారితో మాట పట్టింపులు తగవు

—మహేష్

మల్లన్నమంత్రి ఇసుకదారి



మల్లన్నమంత్రి రాజ్యంలో 'ఇంద్రపురం కోట' అనే కోట ఉంది. దేశదేశాలకు వెళ్ళే దారుల కూడలిలో ఆ కోట ఉంది. అందుచేత ఇంద్రపురం కోటను స్వాధీనం చేసికొందామనుకొన్నాడు ఒకప్పుడు దక్షిణదేశపు రాజు. ఆ కోటను ముట్టడించడానికి కావలసిన యేర్పాట్లను చేయవలసినదిగా దక్షిణదేశపు రాజు సైనికాధికారులకు ఆజ్ఞాపించాడు.

ఈ సంగతి గూఢచారులద్వారా మల్లన్నమంత్రికి తెలిసింది. వెంటనే తగిన ఆయుధాలను, సైన్యాన్ని ఇంద్రపురం కోటలోనికి తీసికొని వెళ్ళవలసినదిగా మల్లన్నమంత్రి సైన్యాధిపతికి ఆజ్ఞాపించాడు. ఆయుధాలను బళ్ళమీద వేసికొని కొంతమంది సైనికులతో ఇంద్రపురం కోటకు బయల్దేరాడు సైన్యాధిపతి.

ఇంద్రపురంకోటకు మల్లన్నమంత్రి ఆయుధాలను పంపిస్తున్నసంగతి దక్షిణదేశపు రాజుకు తెలిసింది. ఎలాగైనా సరే ఆయుధాలను ఇంద్రపురం కోటకు చేరకుండా చేయమని దక్షిణదేశపు రాజు కొంతమంది సైనికులను పంపించాడు.

మల్లన్నమంత్రి రాజధాని నుంచి ఇంద్రపురం కోటకు వెళ్ళేదారికి పక్కగా ఒకనది ఉంది. ఆ నదివద్ద కొంతదూరం ఇసుకలో ప్రయాణం చేయవలసి ఉంది. బరువుతో ఉన్న బళ్ళు ఇసుకలో నడవడం కష్టం కాబట్టి ఆ ఇసుకలోనే సైనికులు అంతకుముందు ఒక సన్నని దారిని నిర్మించారు. ఆ దారిని యేమాత్రం తప్పినా బళ్ళు ఇసుకలో దిగబడిపోతాయి.

దక్షిణదేశపు సైనికులు రహస్యంగా ఆ ఇసుకదారి దగ్గరకు వచ్చారు. ఒక రాత్రిపూట వారు గట్టిగాఉన్న దారిని కొంతదూరం తవ్వివేసి మీదను మామూలుగా ఇసుకను పోశారు.

మల్లన్నమంత్రి సైనికులు ఆయుధాల బళ్ళను తీసికొని ఆ ఇసుకదారినే వచ్చారు. దక్షిణదేశపు సైనికులు తవ్విన చోటికి రాగానే ఆయుధాల బళ్ళు ఇసుకలో దిగబడిపోయాయి. అవి ముందుకుగాని వెనుకకుగాని కదలడంలేదు. అది అంతా దక్షిణదేశపు సైనికులు చేసిన పనేనని మల్లన్నమంత్రి సైనికులు, తమను ముట్టడిస్తారేమోనని వారు భయపడ్డారు.

ఆయుధాల బళ్ళకు దారితో ప్రమాదం కలగవచ్చునని మల్లన్నమంత్రి అనుమానించి మర్నాడు తానే స్వయంగా బయల్దేరాడు. మల్లన్నమంత్రి వచ్చి చూసేసరికి ఆయుధాల బళ్ళు ఇసుకలో కూరుకొనిపోయి ఉన్నాయి.

బళ్ళను లాగడానికి అదనంగా యెడ్లను తెప్పించడానికి చాలా సమయం పడుతుంది. ఆయుధాలను గుర్రాలమీద తీసికొనివెళ్ళడం కూడా సులభం కాదు. అక్కడ యెక్కువసేపు ఉండడం మంచిదికాదు. అప్పుడు యేమి చేయాలి? అని ఆలోచించగా మల్లన్నమంత్రికి ఒక ఉపాయం తట్టింది.

పక్కన ఉన్న నది తాలూకు గట్టును తెగగొట్టవలసినదిగా మల్లన్నమంత్రి సైనికులకు ఆజ్ఞాపించాడు. సైనికులు నదిగట్టు తెగగొట్టగానే బళ్ళకిందకు కొంచెం నీరు వచ్చింది. అప్పుడు కొంచెం ప్రయత్నించగా బళ్ళు కదిలాయి. ఆ బళ్ళు మల్లన్నమంత్రి పర్యవేక్షణలో సురక్షితంగా ఇంద్రపురం కోటను చేరుకొన్నాయి.

ఆయుధాల బళ్ళను ముట్టడించడానికి తరువాత అక్కడకువచ్చిన దక్షిణదేశపు సైనికులు నిరాశను చెందారు. పరిస్థితిని గ్రహించి దక్షిణదేశపు రాజు ఇంద్రపురం కోటను ముట్టడించనే లేదు. తరువాత కొద్దిమంది భటులను పంపి నదిగట్టును తిరిగి కట్టించాడు మల్లన్నమంత్రి.





జరిగిన కథ

చాలా కష్టాల్లోనుండగా శ్రీనివాస్ తల్లి చనిపోయింది. తండ్రి గోపాలం స్నేహితుల బలవంతం మీద రెండో వివాహం చేసుకుంటాడు. అంత వయసువాడితో తనకి వివాహం జరిగినందుకు సుభద్ర లోలోన కుమిలిపోతుంది. ఆ కక్షని గోపాలం కూతురు సరస్వతిమీద తీర్చుకోవాలని చూస్తుంది. సరస్వతి శ్రీహరిని నమ్మి మోసపోతుంది. సుభద్ర శ్రీనివాస్ చదువుకు సాయం చేయాలనుకుంటుంది.

3

ఇంట్లోకి వచ్చేసి నెమ్మదిగా భోజనాల గదిలోకి వెళ్ళాడు శ్రీనివాస్ 'పిన్ని కొంచెం అన్నం పెడతారా?' గొంతు కొద్దిగా తగ్గించి మరీ అడిగాడు.

'ఆం ఇదుగో వడ్డిస్తున్నాను నీకూ నీ నాన్నగారికీ అలాగే వడ్డించేస్తాను'

గోపాలం సంతోషంగా రెండు మెతుకులు గొంతులో వేసుకుని వాటిని నీటితో లోపలికి పోనిచ్చాడు. శ్రీనివాస్‌కి కొత్తగానే వుంది. తండ్రి ఇదివరకు ప్రతి పదార్థానికి పేరు పెట్టనిదే పీటమీంచి లేచేవాడుకాదు, కానీ ఇవాళ ఇంత సంతోషంగా...తలెత్తి సుభద్రవైపు చూడాలనిపించింది ఒక క్షణం. కానీ శ్రీనివాస్ దేనికో భయపడ్డాడు. తండ్రి యేమైనా అనుకుంటే? అప్రయత్నంగానే పిస్కవద్దామనుకూడా.

సరస్వతి రావటంతో ఇంట్లో వాతావరణం కదిలింది.

'నాకూ పెట్టెయ్యి పిన్నీ! ఆకలిగా వుంది' సరస్వతి అంది. గొంతులో వుండవలసిన కట్టెబాధ ఇంట్లో యేవాళ్ళకీ తెలియనియకూడదు. పుట్టెడు దుఃఖం ముంచుకువస్తోంది శ్రీహరి గుర్తురాగానే సరస్వతికి సుభద్ర వడ్డించి లోపలికి వెళ్ళిపోయింది. గోపాలం కంచం ముందుమంచి లేచివెళ్ళాడు. వీధిలో ఉక్కటుక వుంటోంది. అంటే గోపాలం పిన్నక్ర మొటో దారితీస్తోంది. సుభద్ర ఆ రాత్రి భోజనం చేయలేదు. తెల్లని మల్లెలు క్రమంగా వెచ్చని రాలిపోయి రాలిపోయాయి ఒకటొకటిగా. సుభద్ర నిస్త్రాణగా మంచంమీదవాలి పోయింది. యెవరితో ఏమని చెప్పుకుంటుంది? భర్త కన్నెత్తి చూడడం లేదంటే ప్రపంచం నవ్వుతుంది. వూళ్ళో నలుగురూ చేరి బుగ్గలు రెండూ మధ్యకి అతుక్కుపోయేలా నొక్కుకుంటారు 'ఏం విడ్డూరం బాబూ. అసలే వ్యసనాల పుట్ట. గోపాలం భార్యని వదిలివుండకేం. చక్కని పెళ్ళాన్ని పక్కవేసుకుని తిరగడం మనం చూడలేదూ, పెళ్ళాం పోయిన వెంటనే పెళ్ళికొడుకయ్యాడు.'

'వయసులో వుంది. యేం తెగులో,' యిటువంటి గమ్మత్తుగా వినిపించే మాటలు చాలా వింది. వినడంలో ఆ రోజు అంత ఒకాకు అనిపించలేదు కూడా. తనకింతే రాసి వుందనుకుంది. పోతే భర్త తన కొంగు చుట్టూ తిరగడంతో కొంతగర్వం తొణికిసలాడింది. గోపాలం పుస్తెట్టుండి యిలా అయిపోవడం సుభద్ర హృదయంలో గొడ్డలి పెట్టులాంటి బాధ అంకురించి వ్రేళ్ళతో సహా లాగేస్తోంది.

'అమ్మా', 'అమ్మా' అనుకున్నా అర్థం కాని బాధ అలాగే విడకుండా వుండి పోయింది. భర్త కౌగిట్లో పూర్వ లోకాల్లో విహరించాలని, ఆ సన్నిధిలో పెన్నిధి దొరికినంత ఆనందించాలని, తిండికీ బట్టకీ కరువైనా ప్రేమని మరపించే భర్త అనురాగ ప్రవంతిలో తనువొట్టుకు పోవాలనీ సుభద్ర కోరిన కోరికలు నిర్వూ ధ్వంసం అయిపోయాయి. తన భర్త కనుపాపల్లో కరిగిపోవాలనే కోరిక నానాటికీ గగన కుసుమం అయిపోయింది. సుభద్ర అంతర్గతంగా చెలరేగే ఆవేశగాఢ భావాలకి అర్థం పరికించే నాథుడు లేకుండా పోయాడు. ఆవిడ అంతరంగంలో గోపాలం వయసుతో నిమిత్తం లేకపోయింది అతని నిర్లక్ష్యానికి సుభద్ర మూగదై పోయింది. సరస్వతి అనవసరంగా సవతితల్లిని మథించి అపనా వేసుకున్నానని బాధ

వేసేది. కంటి తడి కనిపించనీయకుండా తుడుచుకుంటూ ఉంటే తమ స్నేహితురాలిగా అడగాలనుకునేది. కానీ సుభద్ర యెప్పుడూ యివ్వలేదు ఆ అవకాశం.

* * *

'పెన్నీ రాజమండ్రి వెడుతున్నాను. రెండేళ్లలో వచ్చేస్తాను. ట్రైనింగ్ అప్పుడే అర్థం వుంటుంది. పై చదువు చదివే యోగ్యత యెలాగూ లేదు,' శ్రీనివాస్ కంఠంలో మాటలు ఆగిపోయాయి.

బాధవల్ల సుభద్ర తలెత్తి అతనికి దగ్గరగా వెళ్లి భుజంమీద చేయివేసింది. తృళ్లిపడ్డాడు శ్రీనివాస్. 'మీ నాన్నతో చెప్పు శ్రీనివాస్. వాడుకోవాల్సిన వస్తువుల్ని పదిలంగా దాచిపెట్టుకుంటే యెప్పటికైనా అనర్థం వస్తుందని'

'అంటే'

'యేమీలేదు, నాకోసం మీనాన్న చేయించిన పలకసర్లు అమ్మేయమన్నాననీ, ఆడబ్బు బాంకులో వేసి నువ్వు కావాలనుకున్న బి. యస్‌సి. వో లేక బి. య్యేవో చదివించమన్నాననీ చెప్పు.'

'పెన్నీ ! మీరు'

'యేం భయంగావుందా ?'

'లేదుపెన్నీ. అందుకుకాదు. నా కసలు ఆ చదువుమీద అంత యింటరెస్టు లేదు. ఎవరికెంత ప్రాప్తంవుండాలో అంతకుమించి వుండదు. నన్ను క్షమించండి. అవన్నీ అసలు అడగను నేను'


'ట్రైనింగ్ అంటే యేదో కొంత స్టైపెండ్ యిస్తారు. చాలు రెండేళ్లు ఎంతలో గడిచిపోతాయి'

గుమ్మంమీద కాలి బొటనవ్రేలితో రాస్తూండిపోయింది సుభద్ర. నిజమే తండ్రిమీద అతనికి ప్రేమ వుంటుంది. ముక్కూ, మొహం యెరుగని తను మనస్ఫూర్తిగా అన్నా ఆ మాటలు శ్రీనివాస్‌కి నమ్మకం కలిగించవు'

'సరే నేనే మీనాన్నను కనుక్కుంటాను'

సుభద్ర గిరుక్కున తిరిగి వెళ్లింది తన గదిలోకి. సుడిగాలిలావచ్చే సుభద్రను చూస్తూంటే గోపాలానికి భయం కమ్ముకువస్తోంది. తనని అనరానిమాటలు అంటుందనీ, తనమీద దౌర్జన్యం చేస్తుందనే బెంగ అసలు యేమాత్రం లేదు. సుభద్రలో రగిలే కోపం చల్లారిపోయి తనని అంటిపెట్టుకుని వదలకుండా వుంటే యింతకన్నా మరోదారి వుంటుందా అనేదే అతనిలో తెగని సమస్య.

'చూడండి'



మొగలి పొదలు

గోపాలం యిటు తిరిగాడు.

'మీరు నాకు చేయించిన పలకసర్లు యిస్తారా?'

గోపాలం మాట్లాడ కుండానే బుర్ర వూపాడు 'సరే' అన్నట్లు.

'అది అమ్మేయాలి'

గోపాలం మళ్ళీ తలవూపాడు

'ఆ డబ్బుతో శ్రీనివాస్‌ని చదివించండి. అతనికి చదవాలని వుందట. పనికిరాని యే వస్తువూ యింట్లో అంటే మీ దృష్టిలో వుండటం నాకు యిష్టంలేదు. నేను మీ భార్యని కాలేనపుడు న్యాయంగా ఆ డబ్బు వాడికాదు. కానీ అతన్ని చదివించాలి, యేమంటారు?'

'నీయిష్టమే. యేదిజరిగినా అది నీకోసం. సరే సుభద్రా'

'అయితే రేపే విషయం తేల్చుకోండి'

'అలాగే శ్రీనివాస్‌తో కబురుచేయి'

'దేనికి?'

'మీనాన్నకి చెప్పి చేస్తే మంచిది సుభద్రా. తరువాత నేనే బలవంతంగా లాక్కున్నానని వాళ్ళు బాధపడవచ్చును.'

'అలాగే పంపుతాను'

శ్రీనివాస్ యెప్పుడూ ఎవరి వ్యక్తిగత విషయాల్లోనూ కూడా చొరవతీసుకోడు. సరస్వతి సున్నితంగా నవ్వుతూ సుభద్ర భుజంమీద చేయివేసింది. 'పిన్నీ నిన్ను గురించి చాలా చెడ్డగా అనుకున్నాను. నీ మంచితనం తెలుసుకుందికి చాలా రోజులు పట్టింది సుమా'

సుభద్ర వంటయింటిగోడకు చేరగిలబడి సరస్వతి మాటలువింది. నిర్వేదావస్థతో వున్న పినతల్లిని చూడగానే సరస్వతి మనసు తరుక్కుపోయింది.

'శే పిన్నీ శోజవానికి'

'వద్దు సరస్వతీ నాకు ఆకలిగాలేదు.'

'నీ బాధేమిటో చెప్పు పిన్నీ. యెప్పుడూ నవ్వుతూండేదానివి. ఉన్నట్టుండి ఎందుకిలాగ అయిపోయావు? అన్నయ్యగానీ, నాన్నగానీ యేదైనా అన్నారా? చెప్పు పిన్నీ. నేను తప్ప యెవరున్నారు చెప్పకుందుకి చెప్పు పిన్నీ.'

సరస్వతి పదేపదే అడుగుతూంటే వుప్పెనలా పొంగుకువచ్చింది దుఃఖం. పెదాలతో అదిమేస్తూ మాట్లాడకుండా వుండిపోయింది సుభద్ర.

గోపాలం మనసు పెండ్యులంలా వూగుతోంది. అతని మనసులో మాటలకి ఒకదానితో వొకటి సంబంధంలేకుండా, పొత్తు కుదరకుండా దొర్లిపోతున్నాయి. సుభద్ర తన పక్కనే రెండుగజాల దూరంలో తలగడలో తలదూర్చి కుళ్ళికుళ్ళి యేడుస్తూంటే తనవైపుకు తిప్పకుని రెండు చేతుల్లో బంధించి 'ఒద్దు సుభద్రా. ఏడనకు నాతల్లివి కదూ' అనాలనిపించేది. సమ్మెటపోటులా మనసువెక్కిరిస్తూనేవుంది. 'నువ్వు విలువనా నాశనం చేశావు' అనేది అంతరాత్మ. ఆ యేడుపు వినిపించకుండా చెవులచుట్టూ ముసుగుతన్ని ముడుచుకుపోయేవాడు. వొకవ్యక్తిని యింత అన్యాయం చేసి తను హాయిగా వుండడం అతనికే నచ్చలేదు.

గోపాలం మరో మెట్టు మరో మెట్టు క్రిందికి కూలిపోతున్నాడు చివికి పోయిన సౌధంలా.

'మీ కాళ్ళు పట్టుకుంటాను. జరిగిందేదో జరిగిపోయింది. మన బాంధవ్యం మన మధ్య తప్ప మరొకరి వరకూ పోయే అవకాశంలేదు. ఎందుకిలా చేస్తున్నారు? ఎవరి మీద సాధిస్తున్నారు కక్ష. నేనేం పాపం చేసుకున్నాను?'

'ఈ తాగుడు మీకు వొద్దు. నేను ఎంతో చిత్రవధ అనుభవిస్తున్నాను: యింకా దేనికి రంపపుకోత కోస్తారు నన్ను. మీ పిచ్చి పిచ్చి మాటలతో, మీ కైపుతో నేను హింస పడిపోతున్నాను.'

విచిత్రావస్థలో నోరు మూతవేసుకునే వాడు. కాస్సేపు ఆగి మరీ అనేవాడు. 'నేను చేసింది ఘోరమైన పాపం. నన్ను నేను మరచిపోనీ సుభద్రా. ఈ మైకంలో కొంచెం ప్రశాంతత మిగులుతోంది నాకు. దాన్ని సర్వనాశనం చేసుకుంటే యింక ఆట్టే రోజులు బ్రతుకుతాననే నమ్మకం లేదు నాకు', అన్నాడు గోపాలం.

గుప్పిళ్ళ మధ్య ఖంగుమని బెదిరిపోయే మంగళ సూత్రాల్ని గట్టిగా మరీ గట్టిగా పట్టుకుని గోపాలం కాళ్ళదగ్గర కూర్చుండి పోయింది. కంటినీరు ధారగా వర్షంలా కారుతోంది, 'మేం పేదవాళ్ళం వొప్పు

కుంటున్నాను మా నాన్న నాకు చేసింది న్యాయమో, అన్యాయమో దేవుడు గుర్తించాలి నా పట్ల అది అన్యాయమే అనిపిస్తే మీరు సరీ నరకాన్ని చూపిస్తున్నారు భర్తగా మీ బాధ్యత తిండిపెట్టడం కాదు వేసు నేను చాలా... సుభద్ర చెప్పదలచుకున్న మాటలు మింగుడుపడి పోయాయి

'నన్ను కొన్నాళ్ళు యిలా వుండనివ్వు సుభద్రా. నా మనసులో ముసురుకొన్న భయాలూ, ఆందోళనలూ, చీకటులూ వొక్కసారి త్వరలోనే అంతం అయిపోతా యేమో?'

'యేమండీ,' సుభద్ర భోరున యేడ్చేసింది గోపాలం తనని యింకా యేందుకిలా మాటలతో తూట్లు పొడి చేస్తున్నాడు. తనకి తనకింతే రాసివుంది అనుభవించాలి. 'సుభద్ర వాదించలేదు మంచో, చెడో – న్యాయమో, అన్యాయమో నలుగురు పెద్దల సమక్షంలో నిండుగా వున్న పందిరిలో 'నాది' అని కన్నెచెర విడిపించిన గోపాలం తనకి భర్తకాక పోడు. కానీ అతని తదనంతరం తన నొసట శాశ్వతంగా నిలవాలనుకున్న కుంకుమ రేఖలు జారిపోతే శూన్యమైన బ్రతుకులో యేం దాచుకోవాలని తనీ ప్రయత్నం చేయడం. పోనీ తనే ఆత్మహత్య చేసుకుంటే? సుభద్ర బేల మనసు మరీ దిగజారి పోయింది. తనని అర్థం చేసుకోలేరు ఏ ఒక్కరూ యీ యింట్లో.

నిద్రలో గోపాలం మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి 'తప్పే చేశానురా. పిల్ల అందం చూసి ఆశపడి ఎంతో దగా చేశాను. మనశ్శాంతి లేకుండా యిలా అయిపోయాను.'

'యేమండీ?' సుభద్ర మనసు తహతహలాడింది తనతో అనుబంధాన్ని పెంచుకున్న మనిషిని తనెలా నిర్దాక్షిణ్యంగా, నిర్లక్ష్యంగా వదిలించుకో గలదు?

'ఆఁ' నిద్రలోనే 'వూఁ' కొట్టాడు.

'కొంచెం మంచి నీళ్ళు యివ్వనా?'

'ఆఁ'

సుభద్ర లోపలికి వెళ్ళింది. రాత్రి పన్నెండు గంటలు దాటిపోయింది. శ్రీనివాస్ దీపం ముందు నిశ్చలంగా కూర్చుని దీర్ఘంగా చదువుతున్నాడు అతను శ్రద్ధగా సరీ శ్రద్ధగా చదువుతున్నాడు. సుభద్ర త్యాగం అతన్ని వెన్నంటే వుంది. అప్పుడే గోపాలంతో పెద్ద పేచీ పడింది శ్రీనివాస్ చదువు విషయంలో 'నగలూ, నాణ్యాలూ నన్ను రక్షించవు పోతూ పోతూ యివన్నీ నేను వెంటవేసుకుని వెళ్ళను శ్రీనివాస్ చదువుకన్నా యివేం పెద్ద ముఖ్యంకావు అతన్ని చదివించే శక్తి మీకు లేకపోతే నాకు వుంది,' అంది వున్న మరో రెండు జతలగాజులు తీసేసి అతని చేతికి యిచ్చేస్తూ.

*　　*　　*

గోపాలం స్థితి నానాటికీ దిగజారి పోతోంది. 'యీ వయస్సులో మళ్ళీ పెళ్ళి చేసుకున్నానే' అన్న బాధే అతన్నీ, శరీరాన్నీ కూడా ఆక్రమించుకుని వొకానొక అంతు చిక్కని వ్యాధికి గురిచేసి నిలువునా కృంగదీస్తోంది మనిషిని పూర్తిగా. ఇన్నాళ్ళకి కొడుకు గుర్తుకు వచ్చినట్లు శ్రీనివాస్‌ని పిలిచి మంచం మీద కూర్చో బెట్టుకుని అన్నాడు. 'చూడు శ్రీనివాస్ ఆడపిల్ల నమ్మివస్తే మాత్రం నాశనం చేయకు నాకు ప్రొద్దు పడమటికి మళ్ళింది. మిమ్మల్ని అనాథల్ని చేసి వెళ్ళి పోతున్నాను అనేరా బెంగ. సుభద్రనీ సరస్వతినీ రెండు కళ్ళుగా చూసుకో,

'నాన్నా' గాబరాగా అన్నాడు శ్రీనివాస్.

'నాకు తెలుసు శ్రీనివాస్ యింక ఈ ప్రాణం రోజులమీదో క్షణాలమీదో వుంది. నాకు జీవితంమీద భరోసా లేదు కానీ...


గుమ్మందగ్గర పనిమీద వచ్చిన సుభద్ర పరుగున వచ్చేసి భర్త గుండెల్లో తల దూర్చి చాలాసేపు వుండిపోయింది ఆగి ఆగి దుఃఖం తెరలు తెరలుగా వస్తూంటే ఒక్కసారి ఘొల్లుమంది.

శ్రీనివాస్ మనసు గందరగోళంగా అదేదో విచిత్రావస్థలోవుంది. అతను యింత కష్టపడి పిన్ని యిస్తే తను బియ్యే బదులు బియస్సినే చదవాలను కున్నాడు అది పూర్తయేందుకు మరో ఆరునెలలు వున్నాయి పినతల్లి సర్వం మరచిపోయి ఆ వృద్ధుండి కౌగిట్లో యిమిడి పోతూంటే అతనికి సిగ్గు వేయలేదు. ఎబ్బెట్టుగాకూడా అనిపించలేదు. తొక్కలా వ్రేలాడుతున్న తండ్రి చేతులూ శరీరం సుభద్ర జీవితంతో యెలా ముడివేసుకుని విడిపోతున్నాయో అర్థంకాలేదు చాలారోజులనుంచి గోపాలానికి అస్వస్థతగానేవుంది. బలవంతంగా చావుని కోరుకునే మనుషులు చేసే కొన్ని ఘోరమైన పనుల్ని అతనూ చేశాడు. విపరీతంగా త్రాగడం లాంటివి.


గోపాలంలో వొకరకం మైకం ఆవరించుకుంది సుభద్రకి అనుమానంగానే వుంది: 'చూడు సరస్వతి మీనాన్న', సుభద్రమాట పూర్తికావేలేదు సరస్వతి తండ్రి చేతిలో చేయివేస్తూ దిక్కులు పగిలేలా యేడ్చింది. మంచుముద్దలాంటి చేతుల్ని సరస్వతి త్వరగానే గుర్తుపట్టింది.

గోపాలం ఆరని వేదన, ఒక్కసారి ఘుప్పు


(3 వ పేజీ చూడండి)



గుండెలు తీసిన


LOOD BANK
గుండెల బ్యాంకు
గుండె దానం చేయండి
మా అంతిమ క్రియల కగు ఖర్చులు మేమే భరించెదము
మా వారికి కుక్క గుండె పెట్టి వప్పట్నుంచీ ఇదండీ వరస!
అసంఖ్యాకు లైన యువకుల హృదయాలను దోచుకున్న వారని తెలిసి మీదగ్గరికి వచ్చాం - మాకర్జంటుగా ఓ డజను హృదయాలు కావాలి !!
హార్టు సర్జను
HEART SURGEON
ఆహా- ఓహెూ హెూ ఆక్సిడెంటు జరిగింది- ఇహ మీ గుండెజబ్బు నయమై నట్టే పోండి సార్!

బుంట్లు - Jayadev



అరె! ఇలాటి సండే ద్రవించి పోయిందేం??
ఆపరేషను కు ముందు అతనికో నా విషాదగాథ చెప్పాను చీఫ్!!
నువ్వెన్ని "పరకాయప్రవేశాలు" చేశావ్??
ఇప్పటికి నాలుగు సార్లు
గ్లాట్టు మీట్యూ సార్ - అన్నట్లు నాగుండె పంజేయడం - మానేసిందా ఏఁవిఁ?
స్వర్గం
సరికొత్త పాత "కోతి సండేకాయ కధ"
హా మిత్రమా నేనేం చెయను ఇంతకు క్రితమే నాసండే ఓమనిషి క్కావాలని తీసుకెళ్ళి పోయారు గదా!

కుని పైకి యెగిసి చప్పున ఆరిపోయింది. గోపాలం నిస్తేజంగా కళ్ళుమూసుకున్నా 'సుభద్రనీ, సరస్వతినీ రెండు కళ్ళల్లా చూసుకో శ్రీనివాస్!' అని ఆజ్ఞాపిస్తు న్నట్లుగానే వుంది. శ్రీనివాస్ శూన్యంలోకి చూస్తూంటేనే సూర్యుడు అంతర్ధానం అయిపోయి తూర్పునుండి పైపైకి ఎగ బ్రాకి వచ్చేశాడు.

సుభద్ర తండ్రి, కూతుర్ని చూసి తల దించుకున్నాడు. తల్లి గుండెల్లో కంటూ తీసుకుని 'కన్నబిడ్డ కుంకుమరేఖల్ని చేజేతులా తుడిచేశాం యిందుకు మనమే కారణం', అంటోంది అర్థంలేకుండా. ఎవళ్ళు ఎన్ని అన్నా విధికి ప్రమేయంలేదు. గోపాలాన్ని కాటికి అప్పగించి గడపలో అడుగుపెట్టాడు శ్రీనివాస్.

పదమూడురోజులు దొర్లాయి. తల్లీ తండ్రీ యిద్దరూ పోయాక చాలా వెలితిగా వున్నట్లు కనిపించింది. సుభద్రవైపు చూస్తూంటే తీరని బాధ పెనవేసుకు పోతోంది. అందంగా యౌవ్వనంలో అడుగు పెట్టిన సుభద్ర తెల్లని చీరక్రింద వెల వెలబోతూవుంటే 'యేం మనుషులోయ్ శ్రీనివాస్, మనసుల్లేని మీదీ వో బ్రతుకే' అంటున్నారు శ్రీనివాస్‌లో యెవరో కని పించని మనుషులు.

'విన్నీ మీరింక భోజనం చేయకపోతే యెలాగ? యెన్నాళ్ళు యిలా? లేచి కొంచెం యెంగిలి పడండి. మనం బ్రతకాలికద.

మొగలి పొదలు

(31వ పేజీ తరువాయి)

పోయేవాళ్ళతో మనం కూడా పోగల్గితే అదృష్టవంతులం అయేవాళ్ళం.'

సుభద్ర కళ్ళు యెరుపురంగుకు మారి పోయాయి. 'నీ కనవసరం. నా గురించి మీకు అఖ్కరలేదు యెవరికీ. వెళ్ళు శ్రీనివాస్ నన్ను మాట్లాడించకు.'

నిర్ఘాంతపోలేదు అతను. తలితండ్రులే చూస్తూ చూస్తూ గొంతు కోస్తూంటే దాని తాలూకు ప్రతీకారపు నిప్పురవ్వలు చెదిరి మరొకరిమీదికి పడడంలో అర్థం వుందనే సరిపెట్టుకున్నాడు.

'వచ్చేయి సుభద్రా! యివాళ కన్నవాళ్ళే కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఈ యింట్లో నీకు యెవరూలేరు. బ్రతికి వున్నందుకూ, కన్నతల్లినీ కనుక నిన్ను పిలుస్తున్నాను నేను. నాతో రా!' సుభద్ర తల్లి దుఃఖాన్ని దిగమింగి అడిగింది.

'హుఁ', కన్నతల్లి. 'యెందుకమ్మా అనవసర బంధాలు. అవునన్నా కాదన్నా ఈ యింటితో నాకు చాలా సంబంధం వుంది. ఈపని నువ్వు కొన్నాళ్ళ క్రితం చేసివుంటే బాగుండిపోయేది.

'కన్నతల్లిగా ఆలోచించకపోయావా అమ్మా అంత పెద్దమనిషికి యిచ్చి చేస్తూంటే. ఆరోజు లేని మాతృప్రేమ యివాళ వున్నదన్నా నాకు నమ్మకంలేదు. నేను రాను.'

'అను. నీ యిష్టంవచ్చినట్టు అను. నీకు తెలియనిదా యిది. నాపేర మా నాన్న వో యెకరం రాసివుంటే చూస్తూ చూస్తూ నా కూతుర్ని నట్టేట్లోముంచి నేను ఒడ్డున నిల్చుని ఆనందించను.

'నేను నిన్ను రమ్మని అంటున్నాను. అంతే వచ్చేయి. నా కూతురికి యీ తల్లి నీడన ప్రశాంతత రావాలి. మనం వెళ్ళి పోదాం పద!'

'నాకు యిప్పుడు యెక్కడికీ రావాలని లేదమ్మా. బ్రతికే మూడునాళ్ళూ యెక్క డున్నా వొకటే. నా స్థానాన్ని పోగొట్టు కుని మీయింట వదినల చేతిక్రింద...చాలు ఆ జీవితం యింక నేను తలుచుకోలేను. నీమీద నాకు అంతగా ప్రేమ అనిపించడం లేదు. అందుకు నువ్వు యేమైనా అనుకో.


'నేను రాను యెక్కడికీ. నన్ను చూడాలనిపిస్తేమాత్రం యీ మాటలు కడుపులో దాచుకో. నీకు వేళ అవుతోంది. వెళ్ళిరా', సుభద్ర గొంతు చిరుకు పోతోంది. దాంట్లోంచి రక్తం క్రమంగా నీరుగా మారిపోయి కళ్ళ ల్లోంచి రాలిపడుతున్నాయి చుక్కలుగా.

అన్ని సంభాషణలూ శ్రీనివాస్ చెవుల వరకూవెళ్ళాయి. కానీ అతను యేమీ చెప్ప లేదు. సుభద్ర తల్లీతండ్రీ వెడుతూ వెడుతూ మాట మాత్రంగా అయినా పలక రించలేదు శ్రీనివాస్‌ని.

శూన్యగృహంలో వెలితిగా బోసిపోతూంటే ముగ్గురూ మూడువైపులా కూర్చుండి పోయారు. లైట్లు వెలిగినా మనసులో ఆరిపోయిన దీపాలు బయటికాంతి గ్రహించ లేక పోతున్నాయి.

* * *

'ఈ సంవత్సరం గడవడం కష్టంపిన్నీ యింకా యెన్నాళ్ళు జరగాలి. నేను చద వను యింక. యే ఆఫీసులోనైనా పనికి కుదురుకుంటాను. ఈ సంసారం జరుపుకు రావాలంటే నేనింక యీచదువు యిక్క డికి ఆపుజేయడమే మంచిది.' శ్రీనివాస్ తలుపుకి కొంచం పక్కగా జరిగి యీ మాటలు పినతల్లికి అందేలా వేశాడు.



ఉదయమందలి తాజాదనము గంటల కొలది వుండేలా చేసుకోండి....



దానికి కావలసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం! ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కమును వొళ్లంతా జల్లుకొంటే తాజాదనము, హాయిని గంటల కొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం యొక్క తేలికైన పరిమళము ఒంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం మండే ఎండలలో ఉక్కబోసే వాతావరణములో మిమ్మలిని సేద దేర్చి, తాజాగా, హాయిగా, పరిమళంతో వుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణముల లోను మీరు వాడ తగినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం!

పాండ్స్

డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం —

ఎంతో మెత్తటి మేలు రకం టాల్కం!

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపించబడినది)

P-6987

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ యువతికి పేరు సూచించు పోటీ. మీరు పాల్గొన్నారా?

1వ బహుమానము: **4-డోరు హెరాల్డు కారు** విలువ రూ. 19,600 రొక్కము

2వ బహుమానము: **లాంబ్రెట్టా స్కూటర్** విలువ రూ. 3,300 రొక్కము

150కి పైగా ఇతర బహుమానములు

ఈ పౌడర్ అమ్మే దుకాణదారుల వద్ద అరవను కూపనులు లభించును

ముగింపు తేదీ: 15 జూలై, 1968

'[illegible] తరువాత మరో యేడాదిన్నరతో పూర్తి అయిపోతాయి. నువ్వు ట్రైనింగ్ అవాలి. అంతపేచీ పెట్టుకున్నాను మీ నాన్నగారితో. ఆయనతో పేచీమాత్రం మిగిలిపోకుండా నువ్వుచూడాలి. నీ చదువు కోసం ఆయన్ని నిలవనీయలేదు నేను.'

'అదెలా సాధ్యం?'

'యెందుకు కాదు? రెండుపూటలు తినే వాళ్ళం వొకపూటతో సరిపెట్టుకుంటాం కొన్నాళ్ళు. చచ్చిపోము యిలాగైనా. సరస్వతిని యేదైనా పరీక్షలకి కట్టించు. నేనుమాత్రం చేసేది యేముంది?'

'పిన్నీ' శ్రీనివాస్ తెల్లబోయాడు. ఆడపిల్లలు చదవడం అంటే అతనికి మంచి అభిప్రాయమే వుండేది కానీ యిలా తన పినతల్లి అనడంలో యెందుకో బాధ అని పించింది. ఒకవేళ తనుగాని పోషించడను కుని యిలా భవిష్యత్‌కి పునాదులు వేసు కుంటోందో యేమో? మంచి మనసుతో అర్థం చేసుకుంటే ఆవిడ వొంటరిగా జ్ఞాపకాలు తవ్వుకుంటూ యేడవడంతప్ప మరేమీ లేదు. వొప్పుకుంటే...

'వీల్లేదు' మనసు తలెత్తి నొక్కిచెప్పింది: 'ఒద్దుపిన్నీ మీరిద్దరు ఆడవాళ్ళూ చదివి బయటికి వెళ్ళి వుద్యోగాలుచేసి నన్ను చదివించి నన్నో వాజమ్మక్రింద జమకట్టేసి నలుగురిలో తలెత్తుకోకుండా చేయకండి. నేనుయింక చదవను.'

సుభద్ర అంది: 'నేను అన్నది అదికాదు. నువ్వు చదువుమానేస్తే మేము అలాగే చేయవలసి వస్తుందనే మాటవరసకి అన్నాను' సుభద్ర వెళ్ళిపోయిన అలికిడి వినిపించింది.

* * *

గోపాలం బ్రతికివున్నరోజుల్లో రామదాసు ఆర్థికంగా ఆదుకునేవాడు. ఆ రామదాసే యిప్పుడు స్వయంగా శ్రీనివాస్‌కి పుత్తరం రాశాడు తమ ఆదుకుంటామనీ, రాజ మండ్రీలో బి.యిడి. చదవమనీ.

రెండుమూడు రోజులు ఆలోచించి చివరకు అన్నాడు శ్రీనివాస్: 'రాజ మండ్రీలో రామదాసు మామయ్యయింట్లో వుండి చదువుకుంటాను పిన్నీ! యేడాది యెంతలో దొర్లిపోతుంది?'

సుభద్ర మాట్లాడలేదు. మౌనంగానే తన యిష్టాన్ని తెలిపింది.

మొగలి పొదలు

'నువ్వూ వెళ్ళిపోతే యింకా యింట్లో యిద్దరం ఆడవాళ్ళమే. కష్టంగా వుంటుందన్నయ్యా. యేకంగా అక్కడే వుంటావేం?' అమాయకంగా అంది సరస్వతి.


'ముగ్గురిని పోషించాలంటే క్రొత్త పూళ్ళో మాటలుకాదు. యేడాది వోపిక పట్టు. కాలం ఒకేలావుండదు. మనం సుఖపడేరోజులు ముందువున్నాయేమో యెలా చెప్పగలం?'

సరస్వతి మాట్లాడలేదు. బ్రతుకంతా వొకేలాగ వుంటకాంటే యెవరితో యేమని పేచీకి దిగుతుంది? ఏమని వాదిస్తుంది? తన అన్నగారి చదువు అయిపోతే మంచి వుద్యోగం దొరికితే అందరి ఆడపిల్లల మాదిరే తనూ బ్రతకగలదేమో. ఆ ఆశతోనే వూపిరి పోసుకుంది. శ్రీనివాస్ రాజమండ్రీ ప్రయాణం ఖాయం అయింది.

* * *

గోదావరి వొడ్డున పేరు ప్రతిష్ఠలున్న కుటుంబాల్లో రామదాసు కుటుంబం వొకటి. రామదాసు తాతలో, ముత్తాతలో యెవరో మతం పుచ్చుకుని క్రైస్తవులు గానే స్థిరపడిపోయారు.

హిందూ, క్రైస్తవుల పండగలు రెండూ రెండుకళ్ళల్లా ఘనంగా చేస్తూ యేడాది పొడుగునా యింటిని పచ్చతోరణం లాగే వుంచుతారు. పద్మావతి రామదాసు రెండవభార్య. భర్తకి అడుగులకు మడు గులు వొత్తే ఆ యిల్లాలు అతనికంటికే కాదు నలుగురికీ రంభలాగే కనిపిస్తుంది. నవ్వుతూ చిటికెనవేలితో గుమ్మంమీద



తాళంవేసా, అన్నాడు [illegible]

'మరోలా అనుకోకు శ్రీనివాస్. నీకు వుండేందుకు యిల్లూ, అవసరం అయితే డబ్బు సర్దుబాటు చేసేందుకూ...యింకాయేమైనా కావాలన్నా నేను వున్నాను. కానీ...

'చెప్పండి మావయ్యా. మీరు [illegible] చెబితే అలాగే చేస్తాను.

'నాకు తెలిసివున్నవాళ్ళు అయిదారు గురు యీ వూళ్ళోనే కాలేజీకి దగ్గర లోనే వున్నారు, నేను మాట్లాడతాను.'

శ్రీనివాస్ వింటున్నాడు.

'కాలేజీకి వెడుతూ వెడుతూ భోజనం చేసే యేర్పాటు ఆ యిళ్ళల్లో,' అతని గొంతు మరి ముందుకు సాగలేదు.

'తప్పకుండా. అలాగే మావయ్యా.' శ్రీనివాస్‌కి మొహమాటంకానీ, అభిమానం కానీ అనిపించలేదు. తనతల్లి అంటూవుం డేది. గొప్పగొప్ప వాళ్ళంతా డబ్బున్న కుటుంబాల్లో పుట్టలేదని. నిజమే కావచ్చు. అందరూ అదృష్టాన్ని బొడ్డులోదోపుకుని పుట్టివుంటే ప్రపంచంలో బ్రతికేందుకు వీసుగ్గా వుండేది, అనుకున్నాడు మనసులోనే.


రామదాసు యేది అన్నా అది శ్రీనివాస్‌కి జపమాలే అయిపోతుంది. ఆ మాటలే తలుచుకుంటూ వుంటాడు ఆ రోజంతా.

'మనకేం తక్కువ బాబాయ్. ఆయన్ని యిక్కడే వుండమను. యింతమందిలో మనం ఆయన్ని వొక్కరినీ దూరంగా పంపేసి...' అంది రామదాసు పెద్దకూతురు రాజేశ్వరి.

'వుహూఁ' రామదాసు నెమ్మదిగా అన్నాడు: 'పాడు ప్రపంచం హర్షించదు. వొంగుని వంకాయా, తొంగుని దోసకాయా తిన్నామనే యెత్తి చూపిస్తుంది. అతని చదువుతో మన ప్రతిష్ఠలు ముడిపడి పోవాలి. అతని భవిష్యత్ మనం పాడు చేయకూడదు,' రామదాసు లౌక్యం తెలిసిన మనిషి.

రాజేశ్వరి కళ్ళల్లో రకరకాల భావాలు కదిలాయి. శ్రీనివాస్ యింక యేమీ అనలేదు.

(ఇంకా ఉంది)



వివాహాలలో వింత ఆచారాలు

మయపల్లి రమామణి

మానవ జీవితంలో వివాహానికి మించిన వేడుకలేదు. అనాదినుండీ యీ వేడుకలు సంఘ జీవితంలో దాదాపు చట్టాలకు మల్లే తమవునికిని నిరూపించు కుంటున్నాయి. వివిధ దేశాలలోని సాంప్రదాయాలనుబట్టి పెండ్లివేడుకలు విభిన్న రీతులలో వుంటున్నాయి. సాధారణముగా కొన్ని చోట్ల యీ వేడుకలను గురించి మగవారు అంతగా పట్టించుకోరుగాని ముసలి ముత్తైదువలు మాత్రం పసేమిరా జరిగి తీరవలసిందేనని పట్టుబడతారు.

మనదేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ జాతుల ఆచారాలను బట్టి పెండ్లి వేడుకలు జరుపుకోవటం మనం చూస్తున్నాం. వింటున్నాం కూడా. కొన్ని యితర దేశాలలోని వేడుకలు యెలాంటివో వినటానికి ముచ్చటగా వుంటుంది.—

తూర్పు యిండియా దీవులలోని సెలబీస్ ద్వీపంలో పెళ్లికూతురు పువ్వులకు బదులు కత్తిని పట్టుకుంటుంది. వివాహానికి పూర్వంగల బంధాలన్నింటినీ ఛేదించి వట్ని యీకత్తి గుర్తింప జేస్తుందట!

పూర్వం జపానులో పెళ్లికూతురు కనుబొమలను గీయించేవారట. ఆకర్షణీయంగా వున్న యీ కనుబొమలను గీయిస్తే యితర మనుషుల దృష్టి పెళ్లికూతురుపై పడదని ఆనాటివారి నమ్మకం.

యుగోస్లేవియాలో పెళ్లి జరుగుతున్న సమయంలో దుష్టశక్తులు యింట్లోకి రాకుండా తలుపులను, కిటికీలనూ, పొగ గొట్టాలనూ పూర్తిగా మూసివేస్తారు.

న్యూజీలాండులోని మయోరీలు వివాహ సమయంలో దంపతుల నెత్తిమీద కోడి గ్రుడ్లను పగలగొడతారు.

ఇటలీ, బాల్కన్ దేశాలలోని కొన్ని ప్రాంతాలలో వివాహమైన తర్వాత దంపతులను ఒకగదిలో వెంవరకూ వుంచి తాళం వేస్తారు. ఈ కులాపాక్షదు కాలంలో బంధువులు వీరికి ఆహారం, యితర అవసర వస్తువులను అందజేస్తూ వుంటారు.



హంగరీలో పెళ్లికొడుకు నెత్తిమీద ఒక బొక్కెనతో నీరు పోస్తారు.

మెడగాస్కర్‌లో పెళ్లికొడుకు నెత్తిమీద అతనిమామ కొబ్బరికాయతో కొడతారట!

పెళ్లికాగానే ఎస్కిమోజాతి స్త్రీలు తమ కన్నవారిండ్లకు పారిపోతారట. అలా పారిపోయే తమ భార్యలను పెళ్లికొడుకులు వెళ్లి తీసుకురావాలి! ఈ పద్ధతి కన్నె మనసుల తత్వానికి నిదర్శనమని వాళ్ల నమ్మకమట.

మధ్యయుగంలోని ఆచారం ప్రకారం కొన్ని దేశాల్లో పెళ్లికూతుళ్లు తమ జోళ్లను అతిథులపైకి విసరేవారట. ఎవరైతే ఆ పాదరక్షలను పట్టుకుంటారో వారు దానినిండా సారాయినింపి అందరినీ త్రాగమనేవారట!

పసిఫిక్ దీవులలోని కొన్ని ప్రాంతాలలో వధువు వివాహవేదికకు వెళ్లునపుడు వరుసగా పడుకొనివున్న మగవారి వీపుల మీదుగా

స్తుందట!

తహితీ దేశంలో వివాహవేదికపై వధువు మొక్క పూర్వీకుల అస్థికలను వుంచుతారట!

ఉత్తర ఫ్రాన్సులోని ఆచారం మరింత విడ్డూరమైనది. దుష్టగ్రహాలను తరిమి వేయటానికి వధువుతండ్రి నూతన వధూవరులను కొరడాతో కొడతాడట!

కొన్ని ఆఫ్రికా జాతులలో వధువు వరుని పాదాలను కడుగుతుంది. ఇది విధేయతకు గుర్తు.

ప్రాచీన భారతదేశంలో మూడవభార్యను పెండ్లి చేసుకొనటం దురదృష్టంగా భావించబడేది. దీనినుండి విముక్తికోసం పెండ్లికొడుకును చెట్టుతో పెండ్లిచేసేడివారు. ఈ విధముగా తన మూడో పెండ్లిని నాలుగవ పెండ్లిగా మార్చేడివారట!

మంగోలియా జాతిలో వివాహానికిముందు

వివాహాల్లో...

చిన్నసైజు యుద్ధంలాంటిది జరుగుతుంది. విల్లంబులు ధరించిన వరుడు తనవారితో వధువుయింటికి వెళ్ళాలి. అక్కడ వధువు తరపున కొంతమందివచ్చి వరునిపక్షం వారిని అటకాయిస్తారు. కొంతసేపు సరదాగా యుద్ధం జరిగిన తర్వాత వరునిపక్షంవారికి లాంఛన ప్రాయంగా ఆహ్వానం లభిస్తుంది.

ఆస్ట్రేలియాలోని కొన్ని కొండ జాతుల్లో బలాత్కార వివాహాలు జరగటం పరిపాటి. ఏ యువకుడైనా తనకు కావలసిన స్త్రీని బలవంతముగా అడవిలోనికి లాక్కొని పోయి ఆమెను వివాహం చేసుకోవచ్చు. దీన్ని సంఘం అనుమతిస్తుంది.

ఐస్‌లాండు, పశ్చిమాఫ్రికా నీగ్రోజాతులలో పెండ్లిపరీక్షలు చాలా విడ్డూరంగా వుంటాయి. వివాహానికి ముందు యువతీ యువకులు దాదాపు 'దాంపత్య జీవితాన్ని పరిమితకాలంలో జరుపవచ్చు' ఆ కాల పరిమితి తీరిపోగానే వారు వివాహం చేసుకోవచ్చు లేదా విడిపోవచ్చు. ఈలోగా పిల్లలు కలిగే పరిస్థితి యేర్పడినా యెవ్వరికీ బాధ లేదు!

కొన్ని దేశాలలో భార్యల కొనుగోలు ఆచారమైవుంది: సైబీరియా దేశంలో కాబోయే వరుడు కన్యాదాతకు చెల్లించవలసిన మొత్తాన్ని వాయిదాల్లో చెల్లిస్తూ ఉండాలోగా కాబోయే భార్యతో కాపురం చేయవచ్చు.



ఆఫ్రికాదేశాల్లోను, కొన్ని యూరప్ దేశాలలోను నవదంపతులను వివిధరీతుల్లో తాళ్లతో కట్టివేస్తారుట.

ఇక, మనదేశంలోని వివిధ ప్రాంతాల్లో విభిన్నరీతుల ఆచారాలున్నాయి. కాలిగోటి సంబరం మొదలు మంగళ సూత్రధారణ, గవ్వలాట, తలంబ్రాలు వగైరా వేడుకలు మనలోవుండగా యితర ప్రాంతాల్లో, రాష్ట్రాలల్లో మరికొన్ని సాంప్రదాయాలుంటున్నాయి. ఆయాప్రాంతాల్లో నివసిస్తున్న సోదరీమణు లెవరైనా అచటి ఆచారాలగురించి వ్రాస్తే బాగుండునని నా అభిప్రాయం— ●

(వివిధపత్రికల, గ్రంథాల ఆధారముగా)

డాక్టర్ కబుర్లు

వేవిళ్లకి చిట్కాలు

గర్భిణీగా ఉన్న తొలి మాసాల్లో వేవిళ్లు రావడం సహజం. లాలాజలాన్ని మింగకుండా ఉండటంవల్ల కొన్ని సందర్భాలలో వేవిళ్లని అరికట్టవచ్చు.



సాధారణంగా కడుపుతో ఉన్నప్పుడు నోటిలో లాలాజలం ఎక్కువగా వూరడం జరుగుతుంది. మామూలుగా అయితే లాలాజలం కడుపులోకి వెళ్లినందువల్ల ఎలాంటి చర్య జరుగదు. కాని ఆహారంతో కలసి లోపలికి వెళ్లినప్పుడు మాత్రం జీర్ణంకావడానికి దోహదం చేస్తుంది.


భోజనాలకి నడుమ, రాత్రిసమయాల్లో లాలాజలం ఎక్కువగా ఊరి అది కడుపులోకి వెళ్ళి బద్ధకాన్ని కలిగిస్తుంది. అనారోగ్యంగా ఉన్నట్లనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో లాలాజలాన్ని మింగకుండా ఉమ్మేయడం మంచిది.

దీనికి మరో నివారణకూడా ఉంది. పిండి పదార్థం, గంజి, చక్కెర ఉన్న పదార్థాలని కొంచెం కొంచెంగా ఎప్పుడూ నములుతూ మింగటంవల్ల నోటిలో అధికంగా ఊరే లాలాజలానికి తగిన పని తగులుతుంది.

కాయధాన్యాలు, బేకరీలకి తయారయ్యే పదార్థాలు, బంగాళదుంప చిప్స్, అరటిపళ్లు, ఉప్పుడుబియ్యం మొదలైనవి దానికి పనికొస్తాయి.

హెచ్. ఎల్. హార్వసన్
(కాపీ) ట.

భార్యాభర్తలెలా వుండాలి?



అరిగె రామారావు

నేను లోగడ ఈ పత్రికలో 'భార్యలెలా వుండాలి?' 'భర్తలెలా వుండాలి?' అనే కథలు రాశాను. వాటిని మీలో చాలమంది చదివి వుండి వుంటారు—మీరు 'పత్రిక'కు రెగ్యులర్ పాఠకులయితే! ఆ కథలను చదివిన నా స్నేహితులు చాలమంది, 'భార్యాభర్తలెలా వుండాలి?' అనే కథను కూడ రాయమని అడిగారు. పోతే యిక్కడ మీకో చిన్నవిషయం మనవి చేయవల్సి వుంటుంది. ఆమొదటి రెండు కథలకు సంబంధించిన (కథా) వస్తుసామగ్రిని వాతావరణాన్ని ఎక్కడ్నుంచి సంపాదించాననుకున్నారో తెలుసా? సాక్షాత్తు మా 'స్వర్గసీమ' నుండే! పూర్తిగా స్వానుభవం కాదు సుమండీ! ఏదో ఒకానొక చిన్నసంఘటన, చిన్న అనుభవం, చిన్నసైజు ఎక్స్పెర్మెంట్—వీటి మీద అల్లిన అల్లికమే ఆ కథలు!

సరే ఎన్నాళ్లగానో రాయాలనుకుంటున్న, ఈ కథకు కావల్సిన 'ముడిసరుకు' కోసం కొన్ని రోజులుగా మా స్వర్గసీమలో 'త్రవ్వకం పని' ప్రారంభించాను. ఏ త్రవ్వకానికయినా త్రవ్వవల్సిన ప్రాంతంలో ముగ్గు అంటూ వేస్తారు కదా!, ఆ ముగ్గు ఒక శనివారం రాత్రి తొమ్మిదిన్నర గంటలకు వేశాను.

* * *

ఆ రోజు రాత్రి మొదటాట సినిమా చూచి ఎందుకో తెలియని హుషారులో వూగిపోతూ యింటికొచ్చాను. సైకిలు వరండాలో పెట్టి తాళం వేశాను. సన్నగా ఈల వేసుకుంటూ లోపలి అడుగుపెట్టాను. లోపల శ్రీమతిని చూడగానే నా ఈల ఆగిపోయింది. గుమ్మం దాటే ప్రయత్నంలో వున్న నా కుడికాలు వెనుకంజ వేసింది—మా శ్రీమతి తలనిండా మల్లెపూలతో, తెల్లచీరతో, ముందుకు పడ్డ నల్లజడతో, ఏదో పుస్తకం చదువుతూ, వంద క్యాండ్ల బల్బు వెలుగులో, మెరుస్తూ, మైమరుస్తూ, నేనప్పుడే చూచి వస్తున్న సినిమాలోని హీరోయిన్ లాగా ఎప్పుడూ లేనంత అందంగా వుంటే—ఆదృశ్యం చూచి నా ఈల ఆగిపోయి వుంటుందని మీరనుకొని వుంటారు కదూ! అప్పుడయితే మీరు నిలువునా ఫెయిల్ అయ్యారన్నమాట!

అప్పుడామె మీరనుకున్నట్లుగా లేదు. మరెలా వుంది?

గదికి ఒక మూలగా చింకి చాప మీద గోడ కానుకుని జారిగిలబడి కూర్చుంది. పాతచీర, రేగిన జుత్తు. బొట్టులేని నుదురు. కాటుకలేని కళ్ళు, ప్రక్కనే కిలుంపట్టిన ఒకచెంబు, ఇత్తడిగ్లాసు, చేతికందుబాటులో, పదోసారో పదిహేనోసారో చదివిన ఆర్నెల్ల క్రితం పాత పత్రికలో మిగిలిన ఇరవైమూడు పేజీలు. వాల్గోరోజు స్నానం తర్వాత తడపటానికి వీలుగా వుండే ఒక మురికి పాత, ఒక మకిలిదిండు—అదీ సార్, అప్పటి ఆమె పోజు!

నన్ను చూడగానే ఆ పెద్దకళ్ళలోకి కొత్త నెత్తురు వూరింది. కోపాన్ని, తిరస్కారాన్ని, సూచించే ఒకవిధమైన మూల్గు శబ్దం వినిపించింది. (ఏవిధమైన అంటె నేను స్పష్టంగా, మీకర్థమయ్యేలాగా చెప్పలేను. ఎవరికివారు స్వానుభవం మీద తెలుసుకోవల్సిన ఒకానొక వింత శబ్దం. సందర్భానుసారంగా ఆ శబ్దం అందమైనదిన్ని అతి భయంకరమైనదీన్ని) చాల స్పీడుగా ఇరవై మూడు పేజీల పాత పత్రికను చేతిలోకి తీసికొని దానిలోకి తన వేడికళ్ళ చూపులను వాడిగా, గుచ్చింది. అయినా కొనకంటి చూపులు నన్ను వేడివేడిగా తాకుతూనే వున్నాయి.

ఆ చూపుల తాకిడికిగాని నేను ప్రస్తుతానికి రాలేదు. అప్పుడే చూచి వస్తున్న సినిమాలోని హీరోయిన్ కళ్ళు, నవ్వూ నాస్మతికరంలో అలుక్కుపోలేదు. అప్పటికిగాని సినిమాహాలులో ఫస్టుక్లాసులో నాముందు వరుసలో కూర్చున్న కాలేజి అమ్మాయిల జడల్లోని పూలవాసన, వంటిసెంటు, గుసగుస నవ్వులు నా గుండెల్లోంచి జలుబునీళ్ళలా జారిపోలేదు.

అప్పటికిగాని మా శ్రీమతి మూడురోజుల క్రితం 'ఎర్రజెండా' ఎగుర వేయుటం, పాయింత్రం ఆఫీసు నుండి వచ్చిన తర్వాత నేను కందిపచ్చడి

భార్యాభర్తలెలా...

చారు చేయటం, వంటయిన తర్వాత స్నానం చేసి రేపు వుదయంకు కూరలు తీసుకురావటానికి సంచి తీసుకుని సైకిలు వేసుకుని ఒక్కయిదు నిమిషాలల్లో వస్తానని శ్రీమతికి చెప్పి బజారు వెళ్ళటం, బజారులో నేను చూడదల్చుకున్న సినిమా ఆరోజు ఆఖరాటని తెల్సుకుని, వెళ్ళలేని నా అసహాయ స్థితిని తల్చుకుంటూ (యింటి దగ్గర శ్రీమతి 'రెడ్‌వీక్' లేక 'ఎర్రవారం' కారణంవల్ల!) గోడ మీద బొమ్మలయినా తనివిదీరా చూద్దామని చూస్తుండగా కాలేజి అమ్మాయిల గుంపొకటి నా ముందుగా సువాసనలో, నవ్వులతో నడిచి ఫస్టుక్లాస్ బుక్కింగ్‌లో టికెట్సు తీసికొని బిలబిల బాల్కనీమెట్లు ఎక్కటం, వాళ్ళను చూచి మంత్ర ముగ్ధుడైనట్లుగా నేనూ టికెట్ కొనుక్కొని వాళ్ళ వెనుక వెళ్ళి, వాళ్ళ వెనుక వరుసలో కూర్చోవటం, ఇంటర్‌వల్‌లో మిరపకాయ బజ్జీలు కొనుక్కొని తినటం— ఇవన్నీ శాపవిముక్తి పొందుతున్న వాడికి, మతిభ్రమణం తొ(క)లుగుతూ వున్న వాడికి, 'స్మృతివినాశిని' ప్రయోగింపబడి దాని మహిమ జారుతూ వున్న వాడికి పూర్వస్మృతి కలిగినట్లుగా, నా కండ్ల ముందు మెదిలాయి.

అప్పుడు మెల్లగా, "సారీ కాము!" అన్నాను. ('కాము' అన్నది 'కామాక్షి' అన్న పేరుకు కుదింపు! మా ఆవిడ పేరు కామాక్షి కాదు. అసలు పేరు వేరే వుంది. ఆ పేరే గనుక రాస్తే, "ఔరా, నన్ను మీ కథల్లోకి కూడ లాగుతున్నారా?" అని గుగ్గిలం మీదపడ్డ అగ్గిలాగా గగ్గోలు చేసేయగలదు. అందుకని ముందు ముందు కామాక్షి లేక కాము అని వ్రాయదల్చుకున్నాను.)

లుంగీ కట్టుకుని దొడ్లోకి వచ్చాను. మూడు రోజుల నుండి పూలుకోయక పోవటం వల్ల సన్న జాజి పందిరి నిండుగా తీవిగా ఇందాక సినిమా హాలులో చూచిన కాలేజి అమ్మాయి లాగా—వుంది.

ఆ అమ్మాయి పేరు వాణి. అలా అని మిగతా అమ్మాయిలు పిలవగా విన్నాను. ఆవాణి సరీగ్గా నా ముందు సీట్లోనే కూర్చుంది. ఎంతో ఏపుగా చూచేవారికి కైపు ఎక్కించేటట్లుగా వుంది. ఆపిల్ల చల్లగుండా సినిమా చూస్తున్నంతసేపూ ఒకటే నవ్వు. ఆ నవ్వు ఏం నవ్వోగాని!

ఆ పిల్లను, ఆ పిల్ల బారు జడను, గుండ్రని భుజాలను తల్చుకుంటూ కామాక్షికి దొడ్లో విస్తరి వేసి అన్నం వడ్డించాను.

లోపలికి వచ్చి, 'అన్నం వడ్డించా రా కామూ!' అని పిలిచాను. పాపం ఆకలి మీద వున్నదేమో పిలవగానే ఏమీ సణగకుండా లేచి వచ్చింది.

తలవంచుకుని మౌనంగా కలుపుకు తింటుంది. ఆమెను మాటాడించాలని, "ఇంకాస్త కందిపచ్చడి వెయ్యమంటావా?" అని అడిగాను.

"అఖ్ఖర్లా—" అంది.

నాలుగు ముద్దలు కడుపులో పడగానే లోపలి ఆకలిమంటతో పాటు కోపం కూడ చల్లారినట్లుంది చారన్నం కలుపుకుంటూ ప్రసన్నవదనంతో "ఏ సినిమా కెళ్ళారు?" అని అడిగింది.

"చిక్కడు—దొరకడు"

సినిమా పేరు వినగానే తల యెత్తి నా వంక చూచి ఎడమచేతితో నుదురు కొట్టుకుంటూ, "కర్మ, మీరీ స్టంట్ సినిమాలు మానరు కదా?" అంది.

నేను వెంటనే అందుకుని, "స్టంట్ మాత్రమేనా? బోలెడు రొమాన్సు—" అని ఇంకా చెప్ప బోతుండగా మధ్యలో, "మీ రొమాన్సు తీసికెళ్ళి తగలెట్టండి—" అంది, కొద్దిగా కోపం, మరికొంత హ్యూమర్ మిళితం చేస్తూ.

నా కెందుకనో ఆ కాలేజి పిల్ల వాణి రూపం పూరికే కళ్ళముందు మెదులుతూ ఏదో వికారం లాటి దాన్ని కలిగిస్తుంది.

"నా బొంద అంతగా వెళ్ళి సినిమా ఏమీ ఎన్జాయ్ చేయలేదు." అన్నాను.

"ఏమో?"


"నా ముందు వరుసలో కాలేజి అమ్మాయిల పటాలం వకటి కూర్చుంది."

"అయితే వాళ్ళను చూస్తూ కూర్చున్నారా?"

"కరక్టు కామూ! వాళ్ళల్లో వాణి అనే అమ్మాయి వుంది. ఆ అమ్మాయి సినిమా చూస్తున్నంత సేపూ నవ్వింది నవ్వినట్లే వుంది. ఒకటే నవ్వు, గోలా! ఇక నా బొంద సినిమా ఏం చూస్తాను?"

"ఒహో, అయితే పేరు కూడ కనుక్కున్నారన్న మాట."

—ఈ మాట అంటుండగా నా భార్య మొగంలో ఏదో కళ దిగజారుతున్నట్లు, ఏదో సన్నని నీడ అలముకుంటున్నట్లనిపించింది. ఆ నీడ ఏమిటో ఆ నీడ వెనుక కామాక్షి ఆలోచనల జాడ ఏమిటో నాకు వెంటనే అర్థమయింది. ఒక భావం సన్నటి రేఖలాగా నాలో మెదిలింది. కామాక్షి పూర్తి రియాక్షన్ కనిపెట్టితే నేను రాయాలనుకుంటున్న కథకేదయినా 'ముడిసరుకు' దొరుకుతుందని పించింది. అలా అనిపించగానే ఇందాక చెప్పానే





దినదినానికీ...
సుందరం... అధిక సుందరం... అధికాధిక సుందరం
కేడిల్ గల రెక్సోనా చమత్కారం
Rexona
Rexona
GOOD FOR YOUR SKIN
స్నానానంతరం సహితం
మిమ్ములను సువాసనగా వుంచే
సమృద్ధియైన మనోహరమగు
పరిమళం రెక్సోనాలో గలదు.
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి
రెక్సోనాలో మాత్రమే
గలదు కేడిల్-
4 సౌందర్యకారియైన
నూనెల మిశ్రమం
లింటాస్-RX.32-140 TL

భార్యాభర్తలెలా...

'ముగ్గు'—ఆ ముగ్గు వెయ్యటం మొదలుపెట్టాను.

"నిజంగానే ఆ సుందరి కడుసుందరి కామూ! ఇంటర్‌వల్‌లో చూశా, ఎంత బారుజడ అనుకున్నావ్?"

"నేను ఏమీ అనుకోలేదు—" ఠకీమని సమాధానం వచ్చింది..

వచ్చిన ఆ సమాధానాన్ని లెక్కచేయని ధోరణిలో అన్నాను: "పుత్తు బారేనా? అరచేయి అంత వెడల్పు. అదేం ఫేషనోగాని సన్నజాజి దండలు అందరూ జడ పాయల్లోంచి పెట్టుతారా, ఈ పిల్లేమో ముచ్చిన గుంటల్లోంచి వడినెత్తి మీదుగా పెట్టింది. మరి ఈ రోజుల్లో 'కాలేజీల్లో చదువులే నేర్పుతున్నారో ఫాషన్సే నేర్పుతున్నారోగాని. ఆ జాకిట్—అదేం జాకిట్టో, ఎంత బిగుతుగా, ఎంత పొట్టిగా బొమ్మ రెవిక లాగా వుందో! జాకిట్ చేతులు ఎంత కురుచగా వున్నాయని— చేతుల మీద చిన్నప్పుడేయించుకున్న టీకాల మచ్చలు కూడ కనిపిస్తున్నాయి. ఆ జాకిట్‌లోంచి బ్రా— అదేదో ఫారెన్ సెంటు—వ్స్, నా బొంద ముందు అలాటి సుందరి కూర్చుంటె ఇక కళ్లు తెర వైయువుకు మళ్లుతాయా? నీవే చెప్పు—"

ఈ మాటలు పూర్తి అయ్యేలోపల కామాక్షి కూరన్నం పెట్టించుకుని మజ్జిగ పోయించుకోవటం, భోజనం పూర్తి చేయటం, ఎంగిలి చేయి కడుక్కుని మంచినీళ్లు పోయించుకుని త్రాగి, తడిచేయి, మూతి పమిట చెంగుకు తుడుచుకుంటూ లోపలికొచ్చి తన చాప మీద పండుకోవటం—అన్నీ జరిగిపోయాయి. నేనాపె వెనకాలే ఎటు వెళ్లితే అటు వెళ్తుతూ పై మాటలన్నీ చెప్పాను.

కామాక్షి మధ్యలో నోరుమెదపి ఒక్కమాట కూడా అనలేదు. నేను కామాక్షి మొగంలో మారుతున్న రంగులను అతి నిశితంగా కనిపెట్టుతూనే వున్నాను. ఏదో తెలియని ఆనందం నాగుండెల్లోకి జారుతుంది.

నేను కూడ భోంచేయటానికి లోపలికెళ్లాను. మళ్ళీ వెంటనే ఏదో గుర్తుకు వచ్చినట్లుగా లోపలికి వచ్చి సీరియస్‌గా, "అన్నట్లు కామాక్షి చెప్పటం మర్చిపోయాను. వాణిది నొక్కులజుట్టు తెలుసా!" అన్నాను.

చాపమీద బోర్లా పండుకున్న కామాక్షి కళ్లు సగం పైకెత్తి, "మర్చిపోయినంత మాత్రాన కొంప లేవీ ముంచుకు పోలేదు గాని వెళ్లి భోంచేయండి" అంది కోపంగా. ఆ అనటంలో ఎంత అందం! ఆకళ్లల్లో ఎంత జెలసి! అసూయతో కూడుకున్న కోపంతో ఆమొగంలో ఒకవింత అందం మెరిసింది. అలాటి అందం కామాక్షి మొగంలో మా పెళ్లయిన యీ మూడునాల్గు సంవత్సరాల్లో ఎప్పుడూ చూడలేదు. ముడిపడ్డ కనుబొమ్మలు, చిక్కపడ్డ కొనకంటి చూపులు, మొగంలో తారట్లాడే సన్నటినీడలు— హోయ్— హోయ్—నాకిదొక కొత్త అనుభవం! ఏదో గర్వం! దీన్నిబట్టి తెల్సుకున్నదేమిటంటె, మనసొంత పెళ్ళాల దగ్గర పరాయి ఆడవాళ్ళ అందంగురించి పొగిడితే వాళ్లకు అసూయ, మంట...... ఇంకా, ఇంకా? ఏమో తెలియదు. చూడాలి. వేచి చూడాలి. ఈ విషయం మీద గొప్ప ఎక్స్‌పెర్‌మెంటుచేయాలి. క్రొత్తకథకు కొత్తప్లాట్! దీనిమీద దర్జాగా ఒకకథ రాసిపారేయువచ్చు—

ఇదిచాల "లైట్‌డోస్" ఇంకా ఘాటుడోసురిస్తేగాని, మనకథకు కావల్సినంత ప్రమాణంలో 'ముడిసరుకు' దొరకదు. రైటో— అనుకున్నాను. అన్నం తినటానికి వుపక్రమించాను.

* * *

రెండురోజుల తర్వాత వచ్చిన వుదయంపూట ఆరున్నర గంటల సమయంలో అప్పుడేవచ్చిన దిన పత్రిక పేజీలు తిరగవేస్తూ బయటరోడ్డు వంపు చూశాను. ఒక తుడుపుపిల్ల' (రోజూ మామూలుగా మనం వాడేమాట రాతల్లో వ్రాయకూడదేమో! అందుకని 'తుడుపుపిల్ల' అందాము—) రోడ్డు వూడుస్తుంది. టవునుల్లో రోడ్లు తుడిచే ఆడ వాళ్లు వుదయంపూట ఎంత మేకప్‌లో పనిలోకి వస్తారో మీరూ చూస్తూనే వుంటారు. ఈపిల్లలో కేవలం అలంకరణేకాక అందం, దానితోవయస్సూ వుంది. (ముదురు వయస్సుకాదు!) రోజూ ఇదే సమయానికి మావీధి వూడవటానికి వస్తుంది. పాపం, వాళ్లు చేసే పనిలోని నూన్యతను కప్పిపుచ్చుకోవటానికి ఇంత అతిగా అలంకరించుకుంటారేమోననుకుంటూ నేను రెప్పవేయకుండా రోడ్డువంకా, ఆ పిల్ల వంకా చూస్తూవున్నాను.

అదేసమయంలో కామాక్షి కాఫీగ్లాసుతో వస్తూ నేనంత తీక్షణంగా చూస్తున్నవయిపు తనూచూచింది. కాఫీ గ్లాసు అందుకుంటుండగా నేను వ్రాయదల్చుకున్న కథ, మాఆవిడ మీద ప్రయోగం నా మనస్సులో మెదిలాయి. అప్పుడు ఇలా అన్నాను:

"చూడు కామాక్షి. ఆపిల్ల ఎంత అందంగా వుందో, ఆ మేకప్, ఆ అందాన్ని చూస్తే ఎవరయినా రోడ్లూడ్చే పిల్ల అని అనుకుంటారా? సినిమాస్టార్ లాగా వుంది కదూ! ఏదయినా సినిమా అవుట్‌డోరు షూటింగు జరుగుతుందేమోనను కుంటారు కదూ!"

"ఇకనేం, మీరూ ఒక చీపురుతీసికుని దానితోపాటు రోడ్డు వూడవండి. మిమ్మల్నీ ఏ సినిమా హీరో అనో అనుకుంటారు చూచేవాళ్లు—" అని కామాక్షి గిరుక్కున వెనక్కి తిర్గి విసురుగా లోపలికెళ్లిపోయింది.

అలా విసురుగా వెనక్కి తిరగటంలో, మెడవిసిరేసి ముందుకు దూసుకు పోవటంలో ఏదో అందం, నా గుండెలనిండా ఎంతో ఆనందం!

మరోరోజు సాయంత్రం నేను బజారునుండి కూరల సంచితో హడావుడిగా లోపలికి వస్తూ హాలులో పూలు గ్రుచ్చుకుంటున్న కామాక్షిని చూచి ఇలా అన్నాను.

"కామాక్షి, అసలు అందమంటే బెంగాలీ ఆడవాళ్లదే అందమనుకో. అబ్బ వాళ్ళందం చూడటానికి వెధవ ఈరెండుకళ్లూ చాలవనుకో—"

కామాక్షి తలఎత్తి నావంక చురుగ్గా చూచింది.

"అహా.. ఏమీలేదు. బజారుకు కూరలకని

వెళ్ళానా? ఒక బెంగాలియువతి కూడ కూరలు బేరమాడి కొంటుంటే అబ్బ ఎంత వండర్‌ఫుల్‌గా వుందని. అసలు ఆ వంటిరంగు— అబ్బ, తెలుపుకాదు, పసుపూకాదు, ఎరుపు అంతకంటేకాదు......గులాబి వన్నె. నోనో, అదీకాదు. అసలారంగు ఇంకా అని చెప్పలేని తళుకు, ఒకవిధమైన కాంతి. నాకు తెలియకడుగుతా కామాక్షి, వాళ్ళు ఏం తింటారంటావు అలా వుంటారు?"

"ఏం తింటారా! పచ్చిగడ్డి లేదూ! అదితింటారు. మీరూ రోజూ ఒక మోపు వేయించుకుని తినండి. మీకూ ఆ రంగువస్తుంది." అని తకిమని సమాధానం చెప్పి బాణంలాగా గదిలోకి వెళ్ళిపోయింది.

నాకు మా ఆఫీసరు సీట్లో అచ్చంగా ఎప్పటికీ కూర్చున్నంత సంతోషం కల్గింది.

నేను బట్టలు మార్చుకుని లుంగీ కట్టుకుని గదిలోకివచ్చాను. కామాక్షి మంచంమీద గోడవయిపుకు తిర్గి పండుకుంది.

నేను, "ఎందుకు కామూ, ఈ వేళప్పుడు పండుకున్నావూ?" అని అంటూ మంచంపట్టెమీద కూర్చునేసరికి కామాక్షి చివ్వునలేచి స్రరున నా చేతి కందకుండా బయటికి వెళ్ళిపోయింది.

అప్రయత్నంగా నా చూపులు మంచంమీదున్న దిండువయిపుకు మళ్ళాయి. దిండునాల్గు అంగుళాల మేర తడిసివుంది. మంచంమీద కూర్చుని దిండును నావళ్ళోకి తీసికున్నాను. కామాక్షి వేడికన్నీరుతో తడిపిన చోట నా పెదాలు ఆనించాను. నులివెచ్చటి స్పర్శ — డియర్‌కామూ— మైడియర్ కామూ! నీవు నన్నెంత గాఢంగా ప్రేమిస్తున్నావో నాకు తెలియదనుకుంటున్నానా? నాకుతెల్సు కామూ! నేనిలా పరాయి స్త్రీల అందం నీ దగ్గరపొగిడి నిన్ను బోర్ కొట్టిస్తున్నానంటే నీమీది అసహ్యంతో కాదు. నీవంటే ప్రేమలేక కాదు. కేవలమిదొక ప్రయోగం. చిన్న తమాషా. మరి నేను కథ రాయవద్దూ....

..... ఇలా వీలున్నప్పుడల్లా శ్రీమతి దగ్గర పరాయి ఆడవాళ్ళ అందచందాలను గురించి పొగుడుతూనే వున్నాను. అలా పొగిడినప్పుడల్లా కామాక్షిలో కోపం బుసలు కొట్టుతూనే వుంది. అలా కోపం బుసలు కొట్టినప్పుడల్లా ఆమెలో వింత అందాలను చూస్తూ వున్నాను. కామాక్షిలో కోపాన్ని రేకెత్తించి కొత్త అందాలను చూచినప్పుడల్లా నా కామి నన్నెంత గాఢంగా ప్రేమిస్తోందనన్న భావం నాలో గర్వాన్ని మరింత వుత్సాహాన్ని కలిగిస్తుంది. నేను వ్రాయదల్చుకున్న కథకు మనస్సులోనే ఒక రూపాన్నియిచ్చి త్వరలో కాగితం మీద పెట్టుదామను కుంటున్నాను.

ఇక్కడ ఒక విషయాన్ని గురించి చెప్పవల్సివుంటుంది. ఈమధ్య శ్రీమతిలో ఒక మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఆమె పూటపూటకు రకరకాలుగా అతి అందంగా అలంకరించుకుంటుంది. ఇదంతా రోజురోజుకు తనని దాటిపోతున్న నన్ను ఆకర్షించి ఆకట్టుకోవాలనే ప్రయత్నమని వేరే చెప్పనక్కలేదు. పాపం, ఇలాగయినా పరస్త్రీ సౌందర్య భాషణ మానుతానేమోనని శ్రీమతి తాపత్రయం! నేనెందుకు మారుతాను? దీనివలన నేనెంతో మానసికానందం పొందుతున్నానాయె! పయిగా శ్రీమతిలో కొత్త అందాలు, వింత ఆకర్షణలు చూసే అదృష్టం లభించిందాయె. మామూలు పరిస్థితుల్లో కామాక్షిని ఇలా అలంకరించుకోమంటే మాత్రం అలంకరించుకుంటుందా? సంసారపక్షం స్త్రీలకు అతిషోకులు పనికిరావని లోగడన్నోసార్లు అనివున్నది.

* * *

నేనీవిధంగా కామాక్షిని వుడికిస్తూ ఒక విధమైన మానసిక ఆనందాన్ని పొందుతూ నేను వ్రాయదల్చుకున్న కథలో నా ప్రయోగ ఫలితాలను పొందుపర్చి ఆరాత్రి కథ వ్రాద్దామని అనుకుంటుండగా ఆరోజు సాయంత్రం ఒక సంఘటన జరిగింది.

నా స్నేహితుడు మోహన్ మాయింటికి వచ్చాడు, కనకదుర్గ గుడికెళ్ళివస్తూ దార్లోవున్న నన్ను పలకరించి పోదామని వచ్చాడంట. వాడారోజు కొత్తగా పంచెకట్టి బెంగుళూరు సిల్కులాల్చీ వేసుకున్నాడు. వాడి కొత్త వేషం నాకుచూపించాలని వాడి వుబలాటం.

కామాక్షి కాఫీలు యిచ్చింది. కాసేపు పిచ్చాపాటీ మాటాడి వాడిదారిన వాడు పోయాడు. పోతూ, "ఒరేయ్, నీవుకూడ సరదాగా ఒకరోజు పంచెకట్టి లాల్చీవేయరా!" అని అన్నాడు నవ్వుతూ.

వాడెళ్ళిన తర్వాత కామాక్షితో వాడన్నమాట చెప్పి, "సరదాగా ఒకసిల్కు పంచె కొంటాను." అని అన్నాను.

కామాక్షి వెంటనే అందుకుని, "ఆ— పంచె మీకేం బాగుంటుంది? కట్టేవాళ్ళు కట్టాలిగాని, అందరూ కట్టితే ఏం బాగుంటుంది. మీ స్నేహితుని కంటే ఆపర్సనాల్టీకి, ఆ ఎత్తుకు లావుకు చాల చక్కగాను చూడముచ్చటగా వుంది—"అని అంది.

ఇక నేనేమీ మాటాడలేదు. నిజంగా ఈవేషం వాడికి బాగుండివుండవచ్చును. నిజానికి బాగుంది కూడ. కాని, ఆమాటనే నా భార్యనోటివెంట వింటుంటే నాకెలాగో అనిపించింది. పరాయి మొగవాడి డ్రెస్‌ను గురించి పర్సనాల్టీ గురించి కామాక్షి అంత అతిగా మాటాడటం నాకు చిరాకనిపించింది.

పయిగా కామాక్షి మళ్లీ అంది. "నిజంగా మీ మోహన్ ఈ డ్రెస్‌లో చాల బాగున్నాడు కదండీ? అచ్చం ఎన్టీ రామారావులాగా వున్నాడు కదూ!"

ఏమిటామాటలు? నాకు మొదట అరికాలులో, ఆతర్వాత నడినెత్తిలో భుగభుగ కుతకుతమంది. కాని, నాకేమి అనటానికీ తోచలేదు. తలఎత్తి సీరియస్‌గా చూశా. కాని అప్పటికే కామాక్షి వెనక్కి తిర్గిలోపలికెళ్తుంది. వెనుకనుండి చూస్తుంటే కామాక్షి ముసిముసిగా నవ్వుతున్నదేమో ననిపించింది. ఎందుకో ఆక్షణంలో నా గుండె అతినీరసంగా కొట్టుకుంది.

ఆరాత్రి వ్రాయాలనుకున్న కథను వ్రాయలేకపోయాను.

మర్నాటి సాయింత్రం నేను ఆఫీసునుండి యింటికి రాగానే, "యిప్పుడే మీకోసం ఎవరో వచ్చి వెళ్ళారు."అని అంది కామాక్షి.

నేను నవ్వుతూ, "ఎవరు, ఆడా, మగా?"అన్నాను

కామాక్షి ఒక్కక్షణం ఆగి, "మగ—"అంది.

"మగవారా. ఎవరు? పేరడిగావా?"

"అడగలేదు."


"మనిషి ఎలా వుంటాడు?"

"ఎత్తుగా ఎర్రగా వున్నాడు. సినిమా హీరోపెర్సనాల్టీ. నొక్కుల క్రాపు. టెర్లిన్‌షర్టు లోపలేసుకున్నాడు. టై కట్టుకున్నాడు."

"ఎవరు సుందర్రావా?"

"ఆయన పేరు సుందర్రావా? నేనప్పుడే అనుకున్నా. అలాటి పేరేదో వుంటుందని. నిజంగాపేరుకు తగ్గట్టు సుందర్రావే! మనిషిని ఒక్కసారిచూస్తే యింకెప్పుడూ మర్చిపోము."

నాకు స్రరున కోపంవచ్చింది. సాక్షాత్తు వెట్టంత మొగుణ్ణి ఎదుట పెట్టుకుని పరాయి మొగాడి రూపు



[illegible]
తెల్లటి అత్తర్లు కళ్లల్లోకి తన్నాయి.

"ఏదో గోపిగాడొస్తే వాడిపేరు అడగకుండా వెధవ వర్ణనల్నీ చేస్తావేం ?" అని విరాగ్గా అన్నాను.

కామాక్షి నామాట విననట్లు మళ్లీ, "అతనికి పెళ్లయిందా అండీ? నిజంగా అంత అందగాణ్ని భర్తగా పొందిన ఆయనభార్య ఎంత అదృష్టవంతు రాలో!" ఏదో పరధ్యానంలోంచి మైమరపుగా అంటున్నట్లుగా అంది.

దీనికి పిచ్చెం ఎక్కలేదు గదా? ఇవాళ ఇలా మాటా డుతుందేమిటి?

ఛీఛీ. సిగ్గు. మొగవాడన్న వాడికెంత సిగ్గుచేటు విషయం. పురుషలోకానికే తలవంపులు!! నా పెళ్ళాం నాముందు పరాయి మొగవాణ్ని, వాడి రూపాన్ని పొగడటమా? నా రక్తం కుతకుత వుడుకుతుంది. నేనికే సహించడం. నా పురుషత్వం హుంకారాలు పెట్టుతుంది. నేను మొగవాణ్ని, మొగుణ్ని! మంటలు— మంటలు— మంటలు— వళ్లంతా అగ్గి మంటలు.

"వెధవ వాగుడు వాగక—" అని అంటుండగా నా ప్రయత్నం లేకుండానే నా కుడిచేయి పయికి లేచింది.

"ఏం?" అంది కామాక్షి ధైర్యంగా, రోషంగా, కసిగా, సవాలుగా.

నాభార్యను అలా చూడగానే పైకిలేచిన నాచేయి తెలియకుండానే అలాగే ఆగిపోయింది.

భార్యా భర్తలైతా...

కామాక్షి కంటినిండా నెరుపు అలుముకుంది కోపంతో రొప్పుతూవుంది.

"సుందర్రావు అందంగా వున్నాడు. చాలా అందంగా వున్నాడు. మీకంటే వెయ్యిరెట్లు, లక్షరెట్లు అందంగా ఉన్నాడు. అందుకే అంటున్నా, అతని భార్య అదృష్టవంతురాలని. అందం అనేది అందరూ మెచ్చుకునేదని ఒకప్పుడు మీరన్న మాటేగా. మీకందంగా కనిపించిన ఆడవాళ్లని గురించి నాముందు తెగ పొగడటంలా. నేనూ అంతే! నాకందంగా కనిపిస్తే పరాయి మొగవాడినయినా పొగుడుతా— పొగుడుతా — అంతగా వినలేకపోతే చెవులు మూసుకోండి....." కామాక్షి చివరిమాటలు ఏడుపుగా మారాయి. ఇక మాటాడలేకపోయింది. తనను తాను కంట్రోల్ చేసుకోలేక రోషంతో రొప్పుతూ గదిలోకి వెళ్లిపోయింది.

నేను తలపట్టుకుని కుర్చీలో చతికిల పడ్డాను.

ఇది నేను ముందుగా వూహించని సన్నివేశం! ఎంత పరిణామం! మొగవాడు, మొగుడయినవాడు భరించ లేని విషయం. నా ప్రయోగం నాకే ఎదురుకొట్టు కుంది.

నాభార్య కామాక్షి ఎందుకిలా అయిపోయింది ? కొంపదీసి నా భార్యకు నామీద ప్రేమనిండుకోలేదు కదా! నానుండి అన్ని రకాల సుఖాలనందుకుంటున్న కామాక్షికి ఈ వింత మార్పు, ఈవిధంగా మాట్లాడ టమేమిటి? నిప్పులాంటి వంశంలో పుట్టిన కామాక్షి, మచ్చలేని వంశంలో మెట్టిన కామాక్షి. ఇక నేనే నా ఆలోచించలేకపోయాను. నా ఆలోచనలు, మనస్సు అన్నీపూర్తిగా 'బ్లాంక్' అయిపోయాయి.

అట్లాగయినా పొద్దుకోకుండా మంచంమీద పడుకున్నాను. గదినిండా చీకటి. మనస్సంతా చీకటి. అలా ఎంతసేపు పడుకున్నానో!

"అన్నం వడ్డించా. ఇక భోజనానికి లేవండి"— గది నిండా సెంటు వాసన.

"అక్కర్లా—" కోపంగా అన్నాను.

నా భుజంమీద చేయివేసి కామాక్షి నామీదకు వంగి నన్ను తన వయిపుకు తిప్పుకుంది. కామాక్షి అప్పుడే పెట్టుకున్న కాటుకలోని పచ్చకర్పూరపు వాసన నా ముక్కులకు ఘాటుగా తగిలింది.

"కోపం వచ్చిందా?"— ముద్దుగా గారాబంగా అడిగింది.

నేను మాట్లాడలేదు.


"మరి నాదగ్గర పరాయి ఆడవాళ్ల అంద చందా లను గురించి పూరికే అలా పొగుడుతుంటే నాకు మాత్రం కోపంరాదా? బాధగావుండదా? మీర్న నిజానికే అన్నా, నవ్వులాటలకన్నా మీరలా ఇంకో ఆడదాన్ని గురించి మాటాడుతుంటే నేనెంత కుమిలిపోయానో తెలుసా? నేనెంత మనస్సు క్షోభ ననుభవించానో మీకు తెలియదు. మీకూ తెల్సిరావటా నికే నేనూ మీ స్నేహితుల గురించి ఆసక్తి చూపాను. వాళ్ల అందాన్ని పొగిడాను. అందుకు మీరెంతబాధ పడుతున్నారో చూడండి!

"చదువుకున్నవారు, అన్నీ తెల్సినవాళ్లు మీరు చెప్పాలా? ఇలా భర్త పరస్త్రీలను గురించి భార్య పర పురుషులను గురించి ఆసక్తిచూపి పరుల అంద చందాల ఆకర్షణలో పడికొట్టుకుపోతుంటే ఇక ఈ పవిత్రబంధాలెలా నిలుస్తాయి? భగవంతుని సంకల్పం వల్లనో మన పెద్దల నిర్ణయం వల్లనో ఎలాగో మనం భార్యాభర్తలయ్యాం. నన్ను తలదన్నిన అందగత్తెలు, మిమ్మల్ని మించిన అందగాళ్లు లోకంలో ఎంతోమంది వుంటారు. అలాగని మనం సౌందర్యాకర్షణలో పడి హద్దులు మీరితే యిక పెళ్ళిళ్ళు ఎందుకు? ప్రేమ లెందుకు?........"

ఇక నేనేం మాటాడుతాను? ఏ మొగుడయినా ఏం మాటాడుతాడు?

కామాక్షిని దగ్గరకు లాక్కొని ఆమె గుండెల మీద తలపెట్టుకున్నప్పుడు నేను కథ రాద్దామను కున్న విషయం గుర్తుకు వచ్చింది.

నా జీవిత ఇక కథ ఏం రాస్తాను? ●





స్వార్థపరులు

రమణ బాపు

స్వార్థపరత్వం ప్రాణి సామాన్యధర్మంతె మనుష్యుల్లోలాగే మృగాల్లోనూ, పశు ల్లోనూ కూడా యిది వేళ్ళపాతుకుని వుంటుంది. తమ గుడ్లను పొదగలేని కోకిలలు కాకిగూళ్ళలో వాటిని వుంచి, కాకుల చేత పొదిగించి పిల్లలుగా తయారు చేయించడం అందరికీ తెలుసు అది ప్రకృతి సిద్ధమైన పరిపాటి!

స్వార్థపరులు తమకోసం ఇతరులను వశం చేసుకొనుటకై బహువిధాల ప్రయత్నాలు చేస్తూవుంటారు. ఒక్కొక్కప్పుడు ఆ ప్రయత్నాలు తాత్కాలికంగా ఫలించవచ్చు కాని, ఎప్పుడూ అవి ఫలించవు వారు చేసే మోసాలను గమనిస్తూ, భగవంతుడు తగిన శాస్తి చేస్తూవుంటాడు. దీన్ని గ్రహించగలిగేవారు మాత్రం చాలా స్వల్పంగానే ఉంటారు

విదిశా పట్టణంలో ఒక కుటుంబంలోని పిల్లవాడు ఒకడు చనిపోయాడు. బంధువులందరూ ఆ బాలుణ్ణి శ్మశానానికి తీసుకుని వెళ్ళారు అప్పుడక్కడ ఒకగద్ద వుంది ఆ జనాన్ని బెదరించి అక్కడనుంచి పంపివేసి, ఆ శవాన్ని తాను తినవలెనని అది నిశ్చయించుకుని వాళ్ళతో ఇలా అన్నది—

'ఎవ్వరికీ కాలం కర్మం తప్పించడం సాధ్యంకాదుగదా! దానికి మీరు విచారించకండి సూర్యుడస్తమిస్తే యిక్కడ పిశాచాలూ అవీ సంచరిస్తూ మీ ప్రాణాలకే ముప్పు తెస్తాయి ఎంత ఏడిచినా చచ్చినవాడు తిరిగి బ్రతికి రాడుకదా! అందుచేత నామాట విని మీరు తక్షణం యీచోటు విడిచి వెళ్ళిపొండి సూర్యుడస్తమించాక మీరు యిక్కడినుంచి తప్పించుకుని పోవడం సాధ్యంకాదు' నేను మీ హితంకోరి చెప్తున్నాను' అని

ఆబాలుడి బంధువులు గద్ద చెపుతున్న మాటలు న్యాయంగానే ఉన్నాయనీ, అది తమ మేలుకోసమే చెప్తున్నాడని గ్రహించి బాలుని పీనుగును అక్కడే ఒడిచిపెట్టి యింటిదారి పట్టదలచారు— ఆ దగ్గిరే ఒక నక్క వుంది గద్ద ఆపీనుగును పీక్కుని తినడానికే యిలా అంటున్నదని దానికి తెలుసును చీకటిపడేదాకా వాళ్ళను అక్కడ ఉంచితే—గద్ద వెళ్ళిపోతుందనీ, తర్వాత తానే ఆకళేబరాన్ని తినవచ్చుననీ నక్క ఆలోచన.

అది ఇలా అన్నది—'ఇంకా చాలా పొద్దు వుంది ఈబాలుడు ఎంతో చక్కగావున్నాడు వీడిని యిప్పుడే విడిచిపెట్టి వెళ్ళిపోడానికి మీకు కాళ్ళు వేలాడుతున్నవి? ఇంకా చాలా పొద్దువున్నది. జాలి పుట్టేటట్లు బాగా ఏడవండి. ఏసిద్ధుడైనా కరుణించి యీ బాలుని బ్రతికించినా బ్రతికించవచ్చు. తొందరపడకండి' అని.

నక్కమాటలూ నిజంగా సొప్పుల్లో తోచింది వారికి.

ఏమి చెయ్యడానికి తోచక వాళ్ళు విచారిస్తూ, ఆబాలుడినిచూసి, ఏడుస్తూ, భగవంతుడిని ప్రార్థిస్తూ వుండిపోయారు.


ఈసంగతి అంతా పరమేశ్వరుడు గ్రహించాడు. స్వార్థపరులైన గద్దనూ నక్కను ఏమార్చాలనీ, ఆ మృతబాలుణ్ణి బ్రతికించి అక్కడచేరిన జనానికి ఆనందాన్ని కలిగించాలనీ ఆయనకు సంకల్పం కలిగింది.

నిద్రనుంచి లేచినట్లు బాలుడులేచాడు బంధువుల ఆనందానికి హద్దులేదు,

గద్ద నిర్ఘాంతపోయింది తనవేలితో తన కన్నే పొడుచుకున్నట్లు అనిపించింది నక్కకు.

స్వార్థపరత్వం ప్రాణులలోని బలహీనతలలో ప్రధానమైనది. అది ఒకప్పుడు జయించవచ్చు కాని తాత్కాలికమైనదే!

పెద్దఎలుకలు



సీరియల్



జరిగిన కథ

కృష్ణమోహన్‌కి కళ్ళు కనిపించవు. అతని గుడ్డితనాన్ని కప్పిపుచ్చి చెల్లెలు భానుమతిని పెళ్ళిచేసాడు రవికాంత్. నిజం తెలిసిన తర్వాత కూడా భానుమతి చలించదు. భర్తే దైవంగా కృష్ణమోహన్‌ని పూజిస్తూ అతని ఆదరణలో మురిసిపోతూ వుంటుంది. కృష్ణమోహన్ చెల్లెలు మాధవి. భానుమతిలో సహనశక్తి, మనోనిబ్బరం మాధవిని ఆశ్చర్యపరుస్తుంది. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా వుంటుంటారు. కృష్ణమోహన్ కళ్ళు పరీక్షించే నిమిత్తం లండన్‌లోవున్న తమ్ముడ్ని రప్పిస్తుంది భానుమతి.

4

భానుమతి స్నేహితురాలు శ్యామల సికింద్రాబాద్‌లో టీచర్‌గా జాయినయ్యింది. ఈసారి వచ్చేప్పుడు మాయింటికి రమ్మని ఆహ్వానించింది భానుమతి శ్యామలను.

ఎదురుగావెళ్ళి బెడ్డింగూ, పెట్టె ఇంట్లో పెట్టించింది.

'స్నానానికి నీళ్ళుంచాను. పద' అన్నది భానుమతి.

'స్టేషనుకువస్తే డబ్బులయిపోతాయనుకున్నావా?' అన్నది శ్యామల కోపంగా.

'చల్లారిపోతాయి నీళ్ళు' అంటూ టవలు తెచ్చి చేతికందించి బాత్‌రూమ్‌వైపు నడిపించింది భానుమతి.

'శ్యామలన్న మనిషి వున్నదన్న జ్ఞాపకం వుందా అసలు?' ఆగ్రహం దూసుకువచ్చింది బాణంలా.

'నీళ్ళుతాలిపి వెళతానుందు శ్యామూ!' అంటూ లోనికి రాబోయిందామె.

'నేనేం చిన్నపిల్లనుగాదులే వెళ్ళు! ఎందుకిక్కడ వృథాగా నిల్చోవడం?' విసురుగా తలుపు మూసింది శ్యామల.

స్నానం ముగించి తలుపు తెరిచేసరికి ఎదురుగా నిలబడివుంది భానుమతి.

'అన్నం చల్లబడిపోతోంది. పద' అని తీసికొనివెళ్ళి భోజనం వడ్డించింది.

తిన్న తర్వాత అన్నది.

'అలసిపోయావ్ శ్యామూ! పడుకో కాసేపు ఇప్పుడే వస్తాను' పరుపుపై దుప్పటిపరచి వెళ్ళిపోయింది భానుమతి. శ్యామల క్రోధం అగ్నిహోత్రుడిలా దహించి వేసేట్టుంది.

తల భారంగా వుండటం మూలాన పడుకున్న వెంటనే కనులు మూతపడ్డాయి.

గంటసేపయిన తర్వాత మెలకువ వచ్చింది. నుదుటిపైన చల్లని హస్తం మృదువుగా కదుల్తోంది. కళ్ళు నులుముకుని చూసింది శ్యామల.

నిద్రలోకూడా ఆ క్రోధం జీర్ణించినట్లు కనిపించటం లేదు.

'శ్యామూ!' స్నేహపూర్వమైన ఆమె స్వరం వీణియలా మధురంగా ధ్వనించింది. ప్రక్కన కూర్చుందామె.

'నీ కోపమంటే నాకెంతో ముచ్చట. అసలు దాన్నే అధికంగా ప్రేమిస్తాను నీకన్నా. ఎందుకో చెప్పనా శ్యామూ! ఎంత ప్రయత్నించినా నాకింత అందమైన కోపం రాదు.'

'శ్యామూ!'

'ఏం? గిమూ? ఏం గావాలి? ఎందుకీ నటన? నన్ను వేధించక ఆ చెప్పవలసిందేదో త్వరగా చెప్పిపో తల్లీ!' కోపం తారాజువ్వలా దూసుకువచ్చింది.

'హుష్! అందరూ నిద్రబోతున్నారే పిచ్చితల్లీ! ఆ తిట్టేదేదో కాస్త మెల్లగా తిట్టు. నీచేత చివాట్లు మహాయిష్టం' అన్నది భానుమతి నెమ్మదిగా.

'ధర్మరాజు చెల్లెలివిగదూ! అపరగాంధీ అవతారం కూడానాయే!'

'మృదువుగా తిడుతున్నావ్ శ్యామూ! తియ్య తియ్యగా వున్నాయి తిట్లు. కొంచెం కారం కలుపు'

'చూడు శ్యామూ! నిన్ను రమ్మని స్వయంగా వ్రాసి స్టేషనుకు రాలేకపోవడానికి బలియమైన కారణంవుందని గ్రహించగలవు కానీ భానుమతిని కాసేపు వూపి చూస్తావు —

అసలు విషయం నీ వెరిగినదే. తమ్ముడు సారథి వచ్చాడు. వాడితో మాట్లాడుతూ కూర్చుండిపోయాను' అన్నది భానుమతి.

ఒక్కక్షణంసేపు మౌనంవహించి తిరిగి అన్నదిలా,

'నీకెందుకు కోపం వచ్చిందో తెలుసు? మరి నన్నేం చేయమంటావో చెప్పు శ్యామూ? ఎందుకిలాంటిపని చేసిందని ప్రశ్నిస్తావ్? ఏ సుఖాన్నాశించి దృష్టిలేని వ్యక్తికి కట్టుబడి పోవాలని అడుగుతావ్? మరి—'

'ఈవ్యర్థ ప్రయాసనంతా వదిలి వీ యింటికివెళ్లి పొమ్మంటాను' అంటూ లేచి కూర్చుంది శ్యామల

'జీవితాన్నిచూచి భయపడి పారి పొమ్మంటావా? శ్యామూ! కష్టాల్నిచూచి పరుగులెత్తేవాళ్ల కెదురయ్యేది కష్టాలే. ఒక్కక్షణం మనిషిగా ఆలోచించి చూడు. శ్రావ్యంగా వినదించే జీవనవీణియ అపశ్రుతి పలికిందని విరిచి పారేయడం మానవత్వం వున్నవాళ్లు చేయగూడనిపని ఏమంటావ్ శ్యామూ?'

'అంటే వింటావు గనకనా? ఆప్రయాస కూడా ఎందుకుమళ్లీ' అన్నది శ్యామల విరక్తిగా నిట్టూర్పుస్తూ.

'ఎలా విడిచివెళ్లగలను చెప్పు! ఇది పవిత్రమైన వివాహబంధమేగాదు మనసులు కూడా ముడివడిపోయాయి నేను అంధురాల్నయితే నన్ను విడిచిపెట్టగలవా శ్యామూ?'

'అది జరగదు జరిగినా అది స్నేహబంధం. అసలక్కడ అనురాగాన్ని కురిపించడానికి అర్హతలేనప్పు డెందుకెంత వ్యధ భానూ?'

'అనురాగానికి' అర్హత అనవసరం శ్యామూ! ఒకవిషయం తెలుసుకో?

'మానవుని మనుగడకు ఆలంబన వివాహం—మనస్సులోవున్న మానవత్వాన్నీ, దైవత్వాన్నీ మేల్కొలిపే వుత్తమసాధనం స్నేహం — ఈ రెండూ మనిషికి కావలసినవే' అన్నది భానుమతి.

'బావుంది, చాలా మనోహరంగావుంది బోధనా సరళి. సరేలే! నన్ను పడుకోనివ్వు నిద్ర తూలిపోతోంది' అంటూ శ్యామల పడుకోబోయింది

'ఒక్కక్షణం నీకోపాన్నాదుప్పటి క్రింద కప్పెట్టు శ్యామూ! జీవితంలో సుఖమే గాదు దుఃఖంకూడా వున్నదని జ్ఞాపకం వుంచుకోవాలి.

చీకటి వెలుగులవే రంగుదారాలతో అల్లినవస్త్రమే జీవితం.

'ఇదిగో భానూ! నువ్వు లక్షజెప్పినా నాబాధ తరగదని తెలుసుకో. ప్రాణంకన్నా అధికంగా ప్రేమించే జీవితంలో వున్నదంతా అంధకారం అని తెలిసినపుడు వాదనలతో ఓదార్పు లభించదు —

నీ అన్నయ్య ఆదర్శవంతుడు గావచ్చు. కరుణా విభవుడవ్వవచ్చు. కానీ నీ జీవితంతో అతని ఆదర్శాన్నీ, కారుణ్యాన్నీ ముడివేసి



కాటబెట్టుకోవడంలో అర్థంలేదు ఏం? తాను అవివాహితుడుగావుండి స్నేహితునిభారాన్ని వహించలేకపోయాడా? మాధవిని పెళ్లాడి యిల్లరికంవచ్చివుండిపోతే అది సహాయం గాదా? శ్యామల వ్యధకంతులేకుండా పోయింది

"అది స్నేహితుని దుఃఖాన్ని ఓదార్చడమే అవుతుంది శ్యామూ! కాని దుఃఖం పూర్తిగా నిర్మూలించడం అవదు. దాని వలన సాంత్వన లభించదా స్నేహితునికి మాధవిని పెండ్లాడినంతమా! తాన ఆ వ్యధాభరితహృదయం వెలుగురేఖల్ని చూడగలదా? లేదు అభినందిస్తుంది గౌరవిస్తుంది తనవలన మరొకజీవితం వ్యర్థంగాలేదని సంతోషంతో పూరటజెందుతుంది"— అన్నది భానుమతి.

'ఏమో బాబూ! నీభారాన్ని వేనేవిూ వహించలేనుగదా? ఏదో బాధపడడం తప్ప!' భారంగా నిశ్వసించింది శ్యామల.

'నాకోసమై ఒక మనస్సున ఆవేదన రగులుతూందంటే నేనీభారాన్ని ఒంటరిగా మోయడంలేదన్నమాట జ్ఞాపకంవుంచుకో ఆభావనే నాకు బలం శ్యామూ!—పడుకో! పన్నెండయినట్లుంది. మనసున మనస్సయిన మధురస్నేహముయివున్నపుడెంత దుఃఖాన్నయినా భరించగలదీ హృదయం' దుప్పటి కప్పి తలుపులుదగ్గరగావేసి వెళ్లిపోయింది భానుమతి.

'భగవాన్!' బరువుగా నిట్టూర్చింది శ్యామల కనులు మూసికొని.

* *

సారధి మరువాడు, భానుమతి కృష్ణమోహన్‌లను వెంట దీసికొని ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్లాడు.

ఆయనపేరు విల్సన్. ఎంతో అనుభవం గల డాక్టరు.

కృష్ణమోహన్‌ను పరీక్షించిన తరువాత అన్నాడాయన

"ఆపరేషనుచేద్దాం ఇటలీలో డాక్టరు జాన్సన్ అని ఒకాయన వున్నాడు. నా స్నేహితుడాయన ఆపరేషన్‌కేసుల్లో మంచి అనుభవంవుంది రమ్మని వ్రాస్తానాయనకు.

'వస్తాడంటారా సార్!' అన్నాడు సారధి

'తప్పకుండా వస్తాడు మిస్టర్ సారధీ! ఈరోజే లెటరు వ్రాస్తాను ఆయన వచ్చేవరకూ ఆగుదాం!' అన్నాడు డాక్టర్ జాన్సన్ భానుమతి వంక చూస్తూ

తరువాత సారధి అరగంటసేపు ఆయనతో మాట్లాడివచ్చి భానుమతితో అన్నాడు ఏకాంతంగా పిలిచి—

'కనీసం ఏడెనిమిదివేలుగావాలక్కా! ఎందుకంటే డాక్టర్ జాన్సన్ ఇటలీనుంచి రావడానికీ, వెళ్లడానికూడా మనమే యివ్వాలిగదా!'

భానుమతి మౌనంగా విన్నది. ఒక్కక్షణం ఆగి అన్నది

'ఆపరేషన్‌వల్ల ప్రమాదమేమి లేదుగదా?'

క్షణమాత్రం సందేహించి అన్నాడతడు.

'అందుకే డాక్టర్ విల్సన్, జాన్సన్‌ను రమ్మని వ్రాయడం. ప్రమాదంలేదన్న భరోసావున్నట్లయితే ఆయనే స్వయంగా ఆపరేషన్ చేసేవాడు'

'వూ! సరే! ఈ సంగతి మరొకరికి చెప్పకు రధీ' అన్నదామె

* * *

రవికాంతుడా సంవత్సరం సెలవుల్లో కూడా యింటికిరాలేదు ఫైనలియరవడం వలన పరీక్షలింకా నెలరోజులున్నాయి ఆరోజతడు త్వరగా స్నానపానాదులు ముగించుకుని పుస్తకాల ముందు కూర్చున్నాడు

అంతలో పోస్ట్‌మాన్‌వచ్చి కవరొకటి యిచ్చి వెళ్లాడు.

భానుమతి వ్రాసింది దాజాబు ఆశ్చర్యంతో విప్పాడతడు

'ప్రియమైన అన్నాయ్!

ఎన్నోరోజులయింది నిన్ను చూసి. ఆరోగ్యం బావుందిగదూ?

నువ్వుబాధపడసిన అవసరంలేదు నిజంగా మానవుణ్ణని నిరూపించుకున్నావ్ చెల్లెలి మనోబలాన్ని గుర్తించగల్గిన అన్నయ్యవున్నందుకు నాకెంతో సంతోషంగా వుంది.

ఆ! ఆయనకు యీనెల పదిహేనవ తేదీన ఆపరేషన్ చేస్తున్నారు. డబ్బు అవసరమని తెలుసుగదూ! అమ్మకు వ్రాస్తే యిదంతా తెలుస్తుంది బాంకులో నీపేర వున్న డబ్బులోనుండి పదివేలు పంపించు...

ఇందులోనే నోటు వ్రాసిపెట్టాను

అందుకు నీవు అన్యథా భావించి బాధపడవద్దన్నాయ్! అమ్మదగ్గర నాకు యివ్వవలసిన డబ్బు యింకా పదివేలుంది డబ్బుదగ్గర నిష్కర్షగావుండకపోతే బంధుత్వంలో అనురాగం శూన్యమైపోతుంది

వుంటానిక

ప్రేమతో—

నీ

భానుమతి'

అతడా జాబు చదివి తలగడలో ముఖం దూర్చి ఎంతోసేపు విలపించాడు. నోటు చదివి మడిచి మళ్లీ కవర్లోవుంచి వెంటనే లేచి ప్రయాణమై హైద్రాబాద్ వెళ్లాడు.

అతని హృదయం అగ్ని గోళంలా మండిపోతున్నది. వెంకట్రామయ్యగారతని రాకకు

సినిమా ఛాన్సులు పూర్తిగా రావడం మానేశాయ్! ఇహ పెళ్లి చేసుకుంటాను



సంతోషించారు. మాధవి ఆశ్చర్యపడింది. సారథి అర్థం జేసికొన్నాడు కొంతవరకు.

భానుమతి మాత్రం ఏభావాన్నీ వ్యక్తం చేయలేదు రవికాంతుడికి అన్నం వడ్డించి అన్నది.

'నువ్వొస్తావని అనుకున్నానన్నాయ్!'

'అంతేగాదు భానూ! నీకొక అన్నయ్యున్నాడు—వాడినెలా చిత్రవధ జేయాలా అనికూడా అనుకుంటున్నావు' అన్నాడతడు.

'ఆవేశపడడం అనవసరం. నీలాగే చెల్లెలికూడా అభిమానంవుందని గ్రహించలేనంత అజ్ఞానంలేదు నీలో'

'అభిమానానికి నీ నా అన్న భేదాలుంటాయని నీకు తెలియదు అది తెలియజెప్పడానికేవచ్చాను'

'తెలియబట్టే డబ్బుకోసమై నీకే వ్రాశాను మరొకర్ని యాచించలేదన్నాయ్!'

'ఎలా వ్రాశావ్? ఒక పరాయి వ్యక్తికి వ్రాసినట్లా? నోటువ్రాస్తే ఎవరైనా యిస్తారు. నాదాకా ఎందుకు?'

కోపం తగ్గలేదతని గొంతులో.

'కానీ నువ్వు గుప్తంగా వుంచాలనుకున్నది పదిమంది చెవినిపడుతుందపుడు. అయినా యింత ఆగ్రహం రావలసిన అవసరం లేదే! తినది అన్నది వున్నంతవరకు నీచెల్లెలు అమ్మముందుతప్ప ఎవరిముందూ చేయిజాచి అడగలేదన్నాయ్!' అన్నదామె మజ్జిగ ముందుపెడుతూ.

రాగమయి

రవికాంతుని ముఖం క్రోధంతో వికారమైంది.

'సరే! మళ్ళీ యీజన్మలో అన్నయ్యను చూడలేవిక. ఇదిగోడబ్బు—' ఆమెచేతిలో డబ్బువుంచి విసురుగా మజ్జిగ వంచుకోబోయినవాడే లేచి వెళ్ళబోయ్యాడు

'అది జరగనిపని. ఈ భానుమతిపైన కోపంతో వెళ్ళేట్లయితే మళ్ళీ ఆమెకోసమే తిరిగివస్తావు నీ అంతటనీవే' అన్నదామె శాంతంగా

'అది అసంభవం'

'సంభవంకానిదీ భానుమతి నోటినుంచి రాదు-అన్నాయ్! ఆగ్రహాన్ని భరించడం నాకలవాటయి పోయింది. కానీ ఆప్యాయంగా పెట్టిన అన్నం విడిచిపెడితే బాధపడకుండా వుండలేను.'

'ఆప్యాయంగా ఏదడిగినాయిచ్చే అన్న మనసు నొప్పించడంకూడా చాలా బాగా చేతనవుతుంది నీకు'

గుమ్మంలో నిలబడి అన్నాడతడు.

'అంత విలువైన, మధురమైన ఆప్యాయతను అర్థరహితమైన కోరికలతో పోగొట్టుకో లేనన్నాయ్!'

రవికాంతు డామెవంక స్తబ్ధుడై చూస్తూండిపోయాడు.

'అన్నాయ్! ఒకటి జ్ఞాపకముంచుకో. మరొకరి వస్తువును ఆప్యాయంగా అందుకున్నా, అధికారపూర్వకంగా తీసికొన్నా స్వంతమైపోదు. అది ఫలానావారిచ్చిందన్న భావం మనస్సులో నాటుకుపోతుంది.'

'అయితే అన్నదగ్గర్నుంచి చెల్లెలు తీసికోవడంలోకూడా 'పరాయి' అన్న భావం వుంటుందా భానూ?'

'అది తీసికొనేవాళ్ల మనస్తత్వాన్నిబట్టి నిర్ణయించాలి—సరే. ఆపరేషన్ జరిగే రోజున రాగలవా!' సంభాషణ మార్చివేసింది భానుమతి.

'నేనేవిగా చేయలేకపోయాను. కానీ రాకుండావుండలేను భానూ!' అన్నాడతడు వ్యధిత స్వరంతో.

'ఎవ్వరుమాత్రం ఏంచేయగలరు? ఒక్క భగవంతుడు తప్ప' అన్నదామె.

ఆసాయంత్రమే రవికాంతుడు తిరిగి కాకినాడ చేరుకున్నాడు.

సారథి, రవికాంతుడెందుకో బాధపడుతున్నాడని గ్రహించాడు కాని అందు క్కారణం అనూహ్యంగానే మిగిలిపోయింది. ఒకవేళ ఆసక్తి నణచుకోలేక అడిగినా భానుమతి నోటినుంచి ఒక్కఅక్షరం కూడా వెలువడదు. అందుకే తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడతడు.

శ్యామలకూడా ఆరోజే ప్రయాణమయ్యింది.

'ప్రతి ఆదివారమూ వస్తూండు' అన్నది భానుమతి.


'ఏం మరోవారం రాకూడదా భానూ?'

'అపుడు నావంతు' అన్నదామె.

'చాలా శ్రమ తీసికొన్నావయితే' అంటూ మందహాసం చేసింది శ్యామల.

తరువాత డాక్టర్ విల్సన్, కబురంపాడు ఇటలీనుంచి డాక్టర్ జాన్సన్‌వచ్చాడని.

సారథి, కృష్ణమోహన్‌ను తీసికొని వెళ్ళాడు. తిరిగివచ్చిన తర్వాత భానుమతితో అన్నాడు.



'ఆపరేషనువల్ల దృష్టి రావచ్చునన్నా రాయన కానీ ప్రమాదం జరగదన్న భరోసా ఆయనకూ వున్నట్లనిపించలేదక్కా!'

భానుమతి నిట్టూర్చింది భారంగా

పదిహేనః లేపే వస్తుందంటేనే కృష్ణ మోహన్ గుండెలు దడదడలాడిపోతున్నాయి వెంకట్రామయ్యగారికి ధైర్యం చిక్కడం లేదు మాధవిలో ఆందోళన పర్వతమంత ఎత్తున ఎదిగి కూర్చుంది ఆ గృహంలో ఒక్క భానుమతి హృదయం ఎంతటి వేదనతో గిల గిలలాడిపోతుందోగానీ ఆమె వదనం మాత్రం గాంభీర్యాన్ని కోల్పోలేదు

ఆరాత్రి కృష్ణమోహన్ హృదయంలో భయం తుఫానులా విజృంభించింది భానుమతిని వదిలి క్షణం కూడా వుండలేక పోతున్నాడతడు

పాలు తాగుతూ అన్నాడు

'ఒకవేళ దృష్టిరాకపోతే!'

'ఆరాకపోతే జరిగినప్పుడు ఆలోచిద్దాం లెండి ఏం చెయ్యాలో ఇప్పటినుంచీ అనవసరంగా ఆందోళన పడకండి' అన్నదామె సహజ సిద్ధమైన గాంభీర్యంతో

'నీకు తెలియదు భానూ! నా హృదయంలో ఎంత—'

'మరెవరికి తెలుస్తుంది నాకుగాక? చీకటిలోనుంచి వెలుగులోకి వచ్చేముందు మనిషి భయపడతాడు. అది సహజం. ఆందోళన చెందుతాడు ఇలాగే వుంటుందేమో, యిక వెలుగురాదేమోనని భయంతో సంకోచంతో వూగిసలాడి పోతాడు ఎందుకో చెప్పమంటారా? అప్పటివరకూ అతడున్నది అంధకారంలో. వెంటనే వెలుగులోకి రాగలనంటే నమ్మకం చిక్కదు'

అతని మనస్సు కొంతవరకు పూరడిల్లింది.

'నిజమే నాకేదిజరిగినా ఫరవాలేదు కానీ నీకు ఆశాభంగమై పోతుందని నా బాధ'

'నాఆశ కోరగూడనిది కాదుగదా!' ఆమె ఒక్కక్షణం ఆగి అన్నది తిరిగి.

'భగవంతుడున్నాడన్న నా విశ్వాసం వమ్ము కాకుండా వుండాలి'

కృష్ణమోహన్ బరువుగా నిశ్వసించాడు ఉదయాన ఆ దంపతులిరువుర్ని చూచి చకితుడయ్యాడు సారథి


ఆ యిరువురూ నిద్రపోలేదని ఎర్రవారిన ఆకళ్లే చెబుతున్నాయి అతని మనస్సు ఆర్ద్రమైపోయింది.

(ఇంకా ఉంది)

ముగ్గురు మూర్ఖులు

భారతపౌరుని ఫిర్యాదు

మహేష్



(గత సంచిక తరువాయి)

'హే అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మానికి హాని, అధర్మానికి వృద్ధి కలుగునో, అప్పుడు నేను అవతరిస్తాను.'

'సన్మార్గులను రక్షించడానికి, దుర్మార్గులను నశింపజేయడానికి, ధర్మాన్ని స్థాపించడానికి ప్రతి యుగంలోను నేను అవతరిస్తాను.'

'ప్రతివాది యీ మాటలు చెప్పి యిప్పటికి సుమారు అయిదువేల సంవత్సరాలు అయింది. ప్రతివాది చెప్పిన భగవద్గీత వివాద, శంకరాచార్యులు, రామానుజాచార్యులు మొదలైనవారు భాష్యాలను వ్రాశారు. ప్రతిరోజూ పదుల భగవద్గీతను లక్షలాది భారతీయులు చదువుతూనే ఉన్నారు. ఇంత జరిగినా, ప్రతివాది, తాను అవిధంగా అనలేదని యెప్పుడూ ప్రకటించలేదు. తన ప్రవర్తన మూలంగా ప్రతివాది ఆ మాటలు తాను అన్నవేనన్న అభిప్రాయాన్ని వాడికి కల్పించాడు.'

'మొదటి శ్లోకంలో ప్రతివాది, అర్జునుని ఉద్దేశించి 'భారత' అన్నాడు. కేవలం అర్జునునికి పరిమితమైన 'ఫల్గున' వంటి పేర్లను గనాలు వరిపోయినా, వాటిని వాడకుండా 'భారత' అని ప్రతివాది పేర్కొన్నాడు. ఇందుమూలంగా యీ మాటలు అర్జునుని మాత్రం ఉద్దేశించి అనలేదు. భారతీయులందరికీ యీ వాగ్దానం వర్తిస్తుందనే అభిప్రాయాన్ని ప్రతివాది భారతీయులకు కల్పించాడు. ఈ మాటలను నమ్మి వాదితో సహా భారతీయులందరూ ప్రతివాదిని సేవిస్తూ వచ్చారు.

'ఇప్పుడు దేశంలో అధర్మం ప్రబలిపోయింది. ఇదివరకు ప్రతివాది సంహరించిన, హిరణ్యాక్షుడు, హిరణ్యకశ్యపుడు, రావణాసురుడు మొదలైనవారి కాలంలో కంటే కూడా ప్రజలు యిప్పుడు ఎక్కువ బాధ పడుతున్నారు!'

'అందుచేత ప్రతివాది యేదో ఒక అవతారాన్ని యెత్తి, అధర్మాన్ని నశింపజేసి, ధర్మాన్ని స్థాపించవలసిన అవసరం చాలా కాలం క్రిందటనే యేర్పడింది. అయినా ప్రతివాది బుద్ధిపూర్వకంగాను, దురుద్దేశంతోను, తన వాగ్దానం యెడల నిర్లక్ష్యం చేశాడు.'

'ప్రతివాది మాటలను నమ్మి యింతవరకు అతనిని పూజిస్తున్న వాది యెన్నో కష్ట నష్టాలకు గురి అయ్యాడు. అందుచేత వెంటనే ప్రతివాది భూలోకంలో అవతరించి ధర్మాన్నిస్థాపించేలాగున ఆదేశించవలసినదిగావాదిపరమేశ్వరుని వేడుకొంటున్నాడు.'

'ప్రతివాది యొక్క నిర్లక్ష్యంవలన యింతవరకు వాదికి కలిగిన నష్టానికి, యిటుపైన ప్రతివాది తన వాగ్దానాన్ని చెల్లించుకొనేవరకు వారికి కలగబోయే నష్టానికి తగిన పరిహారాన్ని ప్రతివాది వల్ల యిప్పించవలసినదిగా వాది పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాడు.'

'ఇటుపైన అవతారం యెత్తి దుష్టులను శిక్షించి, ధర్మాన్ని స్థాపించడంలో ప్రతివాది యే మాత్రం అశ్రద్ధ చేసినా, వాదికి, వాదితో పాటు భారతీయు లందరికీ కూడా కూడదీయలేనంత నష్టం కలగవచ్చును. ఆ నష్టానికి తదితర పరిణామాలకు కూడా ప్రతివాదియే బాధ్యత వహించవలసి ఉంటుంది.

ఈ వ్యవహారంలో అవసరమైన లావాదేవీలు జరపడానికి నా తరఫున నారదునికి అధికారాన్ని యిస్తున్నాను.

భారతదేశం — ఇట్లు

శకసం. 1890 — తమ భక్తుడు

చైత్రమాసం. — భారత పౌరుడు.

పై విధంగా భారతపౌరుని ఫిర్యాదును, భృంగి

తేశాడు. వెంటనే పరమేశ్వరుడు ప్రతివాది అయిన విష్ణుమూర్తిని యిలాగ ప్రశ్నించాడు.

'నువ్వు వెళ్ళినవని ఫిర్యాదులో చెప్పిన మాటలు నిజమేనా?'

'నిజమే పరమేశ్వరా!' అని ప్రతివాది జవాబు యిచ్చాడు.

అయితే, భూలోకంలో అధర్మం ప్రబలి పోయిందనీ, దాన్ని నశింపజేసి, ధర్మాన్ని స్థాపించవలసిన బాధ్యత లోకరక్షకుడవైన నీ మీదఉందని గుర్తించావా?'

గుర్తించాను మహాదేవా!'

'అయితే యింతవరకు నువ్వు తగిన చర్యను తీసికొనక పోవడానికి కారణం యేమిటి? అని పరమేశ్వరుడు ప్రశ్నించగా ప్రతివాది అయిన విష్ణుమూర్తి యిలాగ చెప్పడం ప్రారంభించాడు.

'పరమేశ్వరా! యిక్కడ ఒక విషయాన్ని ముఖ్యంగా గుర్తించవలసి ఉంది. ఇదివరకు యే హిరణ్యాక్షుడో, రావణాసురుడో ఒక్కండే లోకంలో అధర్మానికి కారకు డయ్యేవాడు. అప్పుడు నేను యేదో ఒక అవతారాన్ని యెత్తి, ఆ రాక్షసుణ్ణి సంహరించేవాణ్ణి. దానితో ధర్మం తిరిగి స్థాపించబడేది కాని యిప్పుడు పరిస్థితి పూర్తిగా మారి పోయింది.

లోకంలో యిప్పుడు అధర్మం ప్రబలిపోయిన మాట వాస్తవమే. నేను కూడా యీ విషయాన్ని చాలా కాలంనుంచి ఆలోచిస్తున్నాను. కాని యీ పరిస్థితికి కారకులు యెవరు? కొంచెం యించుమించుగా ప్రపంచంలో గల ప్రతి వ్యక్తి యీ పరిస్థితికి యెంతో కొంత బాధ్యతను వహించవలసి ఉంది. ఈ పరిస్థితిలో నేను యెవరిని సంహరించాలి? కొంచెం అవినీతి ఉన్నాకూడా ప్రజలను నేను సంహరించడం ప్రారంభిస్తే ప్రపంచంలో జనాభా చాలా కొద్దిగా మాత్రమే మిగులవచ్చును.'

అందుచేత ప్రపంచంలో నేడు ప్రబలి ఉన్న అధర్మానికి కారణమైన ఒక వ్యక్తినిగాని కొంతమంది వ్యక్తులనుగాని నిశ్చితంగా మీరు చెప్పినట్లయితే, వారిని నేను యేదో ఒకవిధంగా సంహరించగలను. ఎవరు యెక్కువ అవినీతిపరులో, యెవరు యీ అధర్మానికి కారకులో యెవరిని సంహరించడం వలన ధర్మం తిరిగి స్థాపించబడుతుందో నేను కూడా వూహించలేక పోతున్నాను. కాబట్టి ప్రపంచంలో ప్రబలిపోయిన యీ అధర్మానికి కారకులు యెవరో, మిక్కిలి అవినీతిపరులు యెవరో, యెవరిని సంహరించడం వలన ధర్మ సంస్థాపన జరుగుతుందో మీరె నిర్ణయించి నాకు చెప్పవలసినదిగా కోరుతున్నాను.

ప్రతివాది సమాధానాన్ని వినగానే పరమేశ్వరునికి అందులో సత్యం కన్పించింది. అప్పుడు పరమేశ్వరుడు వాది తరఫు న్యాయవాది అయిన నారదుని ఉద్దేశించి యిలాగ అన్నాడు.

'ప్రతివాది సమాధానాన్ని విన్నావు గదా! ఆ సమాధానం చాలా వాస్తవంగాను, న్యాయసమ్మతంగాను ఉంది. అందుచేత యీ అధర్మానికి, అవినీతికి కారకులు యెవరో సహేతుకంగా తేలి చెప్పవలసిన బాధ్యత వాదిమీదనే ఉంది. ఈ అధర్మానికి కారణమైన వ్యక్తి యెవరో మీరు రుజువు చేసినట్లయితే అతనిని మేము శిక్షించడం గాని, ప్రతివాది సంహరించడం గాని జరుగుతుంది.'

ఈ మాటలు వినగానే నారదుడికి పచ్చి వెలక్కాయ గొంతుక పడ్డట్లయింది. అప్పుడు నారదుడు యిలాగ అన్నాడు.

'పరమేశ్వరా! అధర్మానికి, అవినీతికి కారణమైన వ్యక్తిని పేర్కొనడానికి మాకు కొంత వ్యవధి కావాలి.'

'సరే, మీకు ఒక ఘడియసేపు వ్యవధి యిస్తున్నాను' అని పరమేశ్వరుడు చెప్పగానే నారదుడు భారత పౌరుని తీసికొని యివతలకు వచ్చి అతనితో యిలాగ అన్నాడు.

'నేను అనుకొంటూనే ఉన్నాను. విష్ణుమూర్తి యిలాంటి మడత పేచీ యేదో పెడతాడని. అయినా ఎవరం చెప్పిన వ్యక్తిని పరమేశ్వరుడు శిక్షించడు కదా! నువ్వు చాలా బాధలు పడుతున్నావు. ఆ బాధలన్నింటికీ కారణం యెవరో తొందరగా చెప్పు.'

మహర్షీ! మీకు నేను మొట్టమొదట్లోనే చెప్పానుగదా యీ అధర్మానికి అవినీతికి కారణం యెవరో నాకు తెలియదని. అయినా, యీమొత్తం అధర్మం సంగతి నా కెందుకు? నాకు కావలసిన వన్నీ తిండి, గుడ్డ, యిల్లూ, చదువూ, విశ్రాంతి యిలాంటివేకదా! ఇవే దేశంలో కరువైపోయాయి. అథవా దొరికినా అవి సామాన్యుడికి అందుబాటులో లేవు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అంతకంటే అదనంగా యేమీ నేను చెప్పలేను.'

ఇప్పుడు నువ్వు మొండికెత్తితె యెలాగ? అయినా దేశంలో వస్తువులన్నింటికీ ధరలు పెరిగిపోయాయని చెబుతూనే ఉన్నావు. ధరలు పెరగడానికి వర్తకుడే కారణం. అందుచేత యీ అధర్మానికి, అవినీతికి వర్తకుడే కారణం అని చెబితె తరువాత విషయం వాళ్ళే చూసి కొంటారు.

'సరే మీయిష్టం' అని భారత పౌరుడు చెప్పగానే నారదుడు అతనితో కలసి పరమేశ్వరుని సన్నిధికి తిరిగి వచ్చాడు. నారదుడు అప్పుడు పరమేశ్వరునితో యిలాగ అన్నాడు.

'పరమేశ్వరా! మానవునికి ముఖ్యంగా కావలసింది ఆహారంగదా! అదేయిప్పుడు దేశంలో కరువైపోయింది. వర్తకుడు ఆహారపదార్థాలను దాచివేసి, ధరలను విపరీతంగా పెంచి వేశాడు. అందు మూలంగా వచ్చిపడిన భారతపౌరుని కష్టాలకు ప్రధాన కారణం వర్తకుడే అయ్యాడు. అందుచేత మీరు వర్తకుణ్ణి శిక్షిస్తే ధరలు తగ్గుతాయి. తద్వారా వారి కష్టాలు తొలగిపోతాయి.'

'అలాగా! పిలు వర్తకుణ్ణి' అని పరమేశ్వరుడు ఆజ్ఞాపించగానే, నందీశ్వరుడు వెళ్ళి వర్తకుణ్ణి తీసుకొని వచ్చాడు. అప్పుడు పరమేశ్వరుడు లేచి, వర్తకుణ్ణి ఉద్దేశించి యిలాగ అన్నాడు.

'దేశంలో అధర్మం ప్రబలి పోయిందనీ,' అందువలన ప్రజలు చాలా కష్టాలను పొందుతున్నారని వేరే నీకు చెప్పనవసరంలేదు. నువ్వు ప్రజలకు అవసరమైన వస్తువులను దాచివేయడం వల్లనూ, అన్ని వస్తువులకూ ధరలను పెంచివేయడం వల్లనూ యీ పరిస్థితి యేర్పడింది కాబట్టి నిన్ను శిక్షించి దేశంలో ధర్మాన్ని స్థాపించవలసినదిగా భారత పౌరుడు పరమేశ్వరునికి మనవి చేసిఉన్నాడు. ఈ అధర్మానికి అంతటికీ కారణం నువ్వేనని పరమేశ్వరుడు నిర్ణయించడానికి నీకేమైనా అభ్యంతరం ఉందా?

'పరమేశ్వరా! ఈవిషయంలో నాకు పూర్తిగా అభ్యంతరం ఉంది' అంటూ వర్తకుడు చెప్పడం ప్రారంభించాడు.

'నేను సరకులను దాచివేసిన మాటా, ధరలను పెంచివేసిన మాటా కూడా నిజమే. కాని నేను యీవిధంగా ఎందుకు చేయవలసి వచ్చిందో ఆలోచించ వలసినదిగా కోరు తున్నాను.

నేను యే వర్తకం చేయాలన్నా, ముందుగా దానికి ప్రభుత్వం నుంచి లైసెన్సు పొందాలి. ఆ లైసెన్సు నిమిత్తం నేను కొంత లంచం యివ్వవలసి ఉంది. ఆ తరువాత సేల్స్‌టాక్సు శాఖ మొదలు ఉద్యోగులకూ, యిన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటు ఉద్యోగులకూ నెలవారీ మామూళ్ళు యివ్వవలసి ఉంది. ఏళ్ళకే కాకుండా వారివాళ్ళ విషయంలో యిబ్బంది పెట్టకుండా చెరువు డిపార్టు ఉద్యోగులకు లంచం యివ్వాలి. తరువాత సివిల్ సప్లై డిపార్టుమెంటు ఉద్యోగుల సంగతి పోలీసువారి సంగతి తమకు తెలిసిందే గదా!

అదికాకుండా వారం—పదిరోజులకు ఒకసారి యేదో ఒకడిపార్టుమెంటునుంచి ఉద్యోగస్థులు చందాల నిమిత్తం వస్తుంటారు. నిజంగా చందాల పేరుతో ఎనూలు చేయడమే వారిపని. వీటిని యివ్వక పోతే మర్నాడే నాపైన యేదో ఒక కేసు పెడతారు. అందుచేత యిలాంటి చందాలను విధిగా యివ్వవలసి ఉంది. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఒకసారి ప్రభుత్వానికి ధనం పేరుతో వారికొంతడబ్బును ఎనూలు వేస్తుంటారు.

ఈ పరిస్థితిలో నేను వస్తువులకు ధరలను పెంచకపోతే, కొద్ది రోజుల్లోనె నాకు దివాళాతీయవలసి వస్తుంది. నాకు తగినంతలాభం వచ్చినా, యిలాంటి ఖర్చులను నేను లెక్కల్లో చూపించకూడదు. కాబట్టి విధిగా నేను బ్లాక్‌మార్కెటు చేయవలసి వచ్చింది. నేనూ మానవుణ్ణే. నాకూ ఆశ ఉంది. అందుచేత నేను ఒకసారి బ్లాక్ మార్కెట్టు చేయవలసి వస్తే దాన్ని పూర్తిగానే చేస్తాను. కాని కొంతవరకు నేను కారకుణ్ణి. కాబట్టి నేను వర్తకుణ్ణి అయినా నేను బ్లాక్ మార్కెటు చేయడానికి ప్రభుత్వోద్యోగులు కారణం కాని నేను యెంత మాత్రం కారణం కాదు. కనుక ఈ విషయాన్ని తమరు పూర్తిగా విచారించి ప్రభుత్వోద్యోగిని శిక్షించవలసినదిగా కోరుతున్నాను'.

'అలాగే విషయం? పిలు ప్రభుత్వోద్యోగి' అని పరమేశ్వరుడు ఆజ్ఞాపించగానే నందీశ్వరుడు వెళ్ళి ప్రభుత్వోద్యోగిని పిలిచి తెచ్చాడు. అప్పుడు భూపతి ప్రభుత్వోద్యోగిని ఉద్దేశించి యిలాగ అన్నాడు.

(ఇంకా వుంది)

అవీ-ఇవీ...

'శకుంతల' నాటకం

తిరుమల నాట్యకళాసమితి విజయవాడ వారు మద్రాసు క్రిష్ణగానసభలో, 'శకుంతల' నాటకప్రదర్శన ఇచ్చారు. ఇందులో పాత్రధారులందరూ బాలికలే. బాలికలందరూ ముచ్చటగా నటించి నాటకాన్ని బాగా రక్తి కట్టించారు. ముఖ్యంగా శకుంతలగా నటించిన కుమారి కె. యస్. సుజాత, దుష్యంతుడుగా నటించిన కుమారి డి. వి. ఫణి చూపిన నేర్పు ప్రశంసార్హము. కేవలం నాటకంగా కాకుండా నృత్యరూపకం కాకుండా ప్రదర్శన రసవత్తరంగా సాగింది. సంగీతం నాటకానికి మరింత రాణింపు తెచ్చింది. ఇందుకు కళాసమితి నిర్వాహకులు ఎంతయినా అభినందనీయులు. నాటకం వాడుకభాషలో వున్నట్లయితే ఉచ్చారణకి సులువుగావుండి బాలికల నటనకి స్వేచ్ఛ వుండివుండేది. ఈ లోపాన్ని సవరించుకుంటే ఇది ఒక ఉత్తమప్రదర్శనగా తప్పక నిలబడుతుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకనిర్మాత శ్రీ బి. యన్. రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

—సికరాజు.

'జానపద కవిసార్వభౌమ'

'కవిరత్న' కొసరాజు రాఘవయ్య చౌదరి గారిని గుంటూరు జిల్లా అప్పికట్ల గ్రామంలో 'జానపదకవి సార్వభౌమ' బిరుదంతో సన్మానించారు. సభకి అభినవ తిక్కన తుమ్మల సీతారామ మూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొండవీటి వెంకటకవి, డా. సి. నారాయణరెడ్డి, కొత్త సత్యనారాయణ, పండిత వేదాంతం జగన్నాథాచార్యులు, గుమ్మడి వెంకటేశ్వరరావు, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ మొదలైనవారు శ్రీ కొసరాజుగారిని అభినందిస్తూ ఆయన రచనా వైదుష్యాన్ని ప్రశంసించారు. [illegible] హైస్కూల్లో జరిగిన ఈసభకు ముందు ఉదయం పెద్ద ఊరేగింపు జరిగింది.

ప్రకాశం నగర్ కాలనీ అసోసియేషన్

హైదరాబాదులోని ప్రకాశంనగర్ కాలనీ అసోసియేషన్‌వారు పద్మభూషణ శ్రీ ఆచార్య, మామిడిపూడి వెంకటరంగయ్య గారిని, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారిని సన్మానించారు. సభకి మేయరు శ్రీ కె. కొండలరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కె. హెచ్. సర్వోత్తమరావు నివేదికను సమర్పించారు. డా. సి. నారాయణరెడ్డి, [illegible] సాంబశివరావు సన్మానితుల ప్రతిభా విశేషాలను కొనియాడారు. శ్రీ ఎ. వి. కుసుమాకరరావు వందన సమర్పణ చేశారు. అమాత్యులు శ్రీ ఎన్. [illegible] నాయుడు సన్మాన సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సంచికలో సన్మానితుల జీవిత సంగ్రహాలు, అభిమానుల ప్రశంసలు ఉన్నాయి. ●

ఎం స్వామి, హైదరాబాదు.

ప్ర. అక్కయ్యా! నీజీవితంలో ఏదైన పెద్దప్రమాదం సంభవించి బైటపడ్డావా?

జ: చిన్నప్పుడు టైఫాయిడ్ నుండి బయటపడిందే పెద్దఅదృష్టం.

పి లీల, కర్నూలు

ప్ర: సినీస్టార్ కాకముందు మీరేం చేసేవారు?

జ చదువుకుంటూ, నాట్యం నేర్చుకునేదాన్ని.

బి అంజయ్య, బి కాం జగిత్యాల

ప్ర: మీరేదయినా పిక్చర్ తీస్తే అందులో నేను నటించాలని వుంది సినిమా తీస్తారు కదూ!

జ: మీరు పదిలక్షలు పట్టుకొచ్చి యీ సలహాయిస్తే బాగుంటుంది బ్రదర్.

బి భాస్కర్, కనలా

ప్ర. కొందరు సినీతారలు "మా సినీ జీవితమునకు వివాహమునకు సరిపడదు" అంటారు, ఎందుకండీ?

జ: అలా అనేవాళ్ళే "సినిమా జీవితానికి విశాహబంధానికి ఎలాంటి యిబ్బంది లేదు" అన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు.

బి హెచ్ సాంబశివరావు, లేమల్లెపాడు

ప్ర: వాణిశ్రీగారు, నేను సినిమా యాక్టరునై మీప్రక్క నటించాలనివుంది, మీరేమంటారు?

జ: మీరు యాక్టరు కావడం తథ్యమయితే, మీతో నటించేందుకు నాకేం అభ్యంతరం చెప్పండి

మద్దుకూరి ధనరాజు అండ్ కె వి వి బ్రహ్మానందరావు, మచిలీపట్నం

ప్ర: ఒక స్త్రీగానీ, పురుషుడుగానీ చెడుమార్గాన్ని అవలంబించడానికి కారణం ఏమిటి?


జ. కాలదోషం అలా చేయిస్తుంది.

ప్ర. మీరు నల్లగావుంటారట నిజమేనా?

జ, ఏం, మీకూ నలుపేనుటి.

ఎస్ ఎల్ ఆనంద్, రెంటచింతల

ప ఏపురుషుడయినా స్త్రీని మూడగానె మోహంలో పడతాడు, స్త్రీకూడ



అంత తొందరగా మోహంలో పడుతుందంటారా?

జ: మీరు అనుభవంతో చెప్తున్నట్లున్నారు నాకు అలాంటిదేమీ జరుగలేదు

బి నర్సింహారెడ్డి, హైదరాబాదు

ప్ర: సినిమా పరిశ్రమ ఒక ఊబి లాంటిదని, దానిలో నటించే వృత్తి చేపట్ట వద్దని ఒక అగ్రశేణ నటుని వ్యాఖ్య-మరి మీ అభిప్రాయము?

జ. తిన్నయింటి వాసాలు లెక్క పెట్టేమనిషిని కాదు బాబోయ్ నేను

ఎ ఎ జి బాబ్జీరావ్, ఏలూరు

ప్ర ఏమండీ! అకస్మాత్తుగా ప్రభుత్వంవారు మీకు "పద్మశ్రీ" బిరుదు యిచ్చి గౌరవిస్తే, సంతోషంతో స్వీకరిస్తారా? లేక అనర్హురాలనని నిరాకరిస్తారా?

జ: అకస్మాత్తుగా మీకు లక్ష రూపాయలు వస్తే స్వీకరిస్తారా? లేక నా కెందుకని వదిలేస్తారా.

ఎ యాదగిరి, మంచిర్యాల

ప్ర పలకరించి లేచే ఉలికి, ఉలికి పడతావు, నిన్ను ప్రేమిస్తే ఏంచేస్తావు? అని నేను మిమ్మల్ని పర్సనల్‌గా కల్సుకుని పాడేస్తే నాకు మీరేం సన్మానం చేస్తారో తెల్సుకోవచ్చా?

జ. తెనెలాలికే మీ నాలుకకు పని తగ్గించి, పోలీసు శాఖకు పని కల్పిస్తాను. చాలా — యింకా కావాలా!

బహుమతిపొందిన ప్రశ్న

జి కోటివీరయ్య, మారుతీనగర్

ప్ర ఇంట్లో తనబిడ్డ ఏడిస్తే మాతృమూర్తి వెంటనేవచ్చి బిడ్డ నెత్తుకుని ఓదారుస్తుంది. కాని సినిమా చూస్తున్నప్పుడు తనబిడ్డ ఏడిస్తే మాతృమూర్తి విసుగుకొంటుంది ఎందుకు?



జ: సినిమా చూసే వుషారులో బిడ్డఏడుపు వినిపిస్తుందా? నాయికా నాయకుల కౌగలింతలను చూచి ఆమె మేనుపులకించే తరుణంలో బిడ్డయొక్క ఆర్తనాదం అగమ్యంగా వుంటుంది. ●

నటి భారతి

వ్యాసం : మోహన్‌కుమార్

ఫొటోలు : ప్రభాకర్



సినిమాలపట్ల ఉత్సాహం

'మీరు వివిధభారతి రేడియో ప్రోగ్రామ్స్ వింటారా' అంటూ ఎంతో ఉత్సాహంగా అడిగింది భారతి

'ఆఁ వింటూంటాను' అన్నాను.

'మొన్నీమధ్య నేను మాట్లాడాను విన్నారా?' అంటూ ఆగి 'ఉత్తరాది శ్రోతల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిందండీ! టాక్ చాలా బావుందని అసంఖ్యాకంగా ఉత్తరాలు రావటం నాకెంతో ఆనందదాయకంగా వుంది' అన్నది

* * *

ఆగస్టులో పుట్టినవాళ్ళు అదృష్టవంతు లవుతారంటారు, న్యూమరాలజీ తెలిసినవాళ్ళు ఆగస్టునెలకి చరిత్ర ప్రాముఖ్యత ఉన్నది 1947 ఆగస్టు 15 న మనదేశానికి స్వాతంత్ర్యం లభించి చరిత్ర సృష్టించింది అందుకే కాబోలు ఆగస్టులో పుట్టినవాళ్ళుకూడా చరిత్ర సృష్టిస్తారని చెబుతారు మనకి స్వాతంత్ర్యం సిద్ధించిన మరునటి సంవత్సరమే సరిగ్గా ఆదేరోజున బెంగుళూరులో జన్మించింది—నేడు అందాల తారగా పేరుగాంచుతున్న కుమారి భారతి. వైజయంతిమాలలాంటి ప్రసిద్ధనటి కూడా ఆగస్టులోనే పుట్టింది



వైవిధ్యంగల భూమికలు ధరించాలనే ఆశయం

* * *

భారతి జన్మతః మహారాష్ట్ర కన్య అయినా పెరిగిందంతా బెంగుళూర్‌లోనే తన యేడవఏటనే శ్రీమతి ధనలక్ష్మమ్మవద్ద నాట్యంలో శిక్షణపొందింది చిన్నప్పట్నించీ నాట్యాలమీద, సినిమాలమీద ఎక్కువమోజు కనపర్చుతూవుండేది ఆ ఉత్సాహాన్ని అలా పెంచుకుంటూ వచ్చింది కాన్వెంటు చదువు

ముగిశాక మహారాణి కాలేజ్‌లో చేరి పి.యు.సి చదువుకున్నది. సినిమాలపట్ల ఆమెకుగల ఉత్సాహం గమనించి చిన్ని—సంపత్‌లు తాము నిర్మిస్తున్న 'లవ్ ఇన్ బెంగుళూర్'లో ముఖ్యభూమిక పోషించే అవకాశం యిచ్చారు. వారే ఆమెను ఎదిగినతర్వాత నృత్యంలో సుశిక్షితురాలిని చేశారు.

* * *

'లవ్ ఇన్ బెంగుళూర్‌లో నటించేటప్పుడు ఒక విచిత్రమైన సంఘటన జరిగిపోయిందండీ? తలచుకొంటే యిప్పటికీ వొళ్ళు జలదరిస్తుంది' అన్నది భారతి.

'ఏమిటది?'

'ఆ చిత్రం షూటింగ్‌కని మంగుళూర్ అవుట్‌డోర్స్‌కివెళ్ళాం. అక్కడ సముద్రంలో షూటింగ్. నీళ్ళలో అక్కడక్కడ పెద్ద పెద్ద బండలున్నవి. అటుపక్కనుంచి అందులో ఓ బండమీదకి ఎక్కాను. ఎక్కేప్పుడు లోతులేదు. ఆ బండఎక్కి కూచుని పాడేదృశ్యం. అంతా రెడీ అయ్యేసరికి ఓ పెద్ద కెరటంవచ్చి నన్ను తనతోపాటు నీళ్లలోకి లాగేసుకున్నది. అందడంలేదు. ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయ్యాను. నాకు ఈత రాదు. ప్రాణభీతితో కేకలు పెడుతున్నాను. ఇంతలో ఒకాయన నాకు ఈతరాదనితెలిసి, నా కేకలువిని ఆపద్బాంధవుడిలావచ్చాడు. ఆయన పేరు కృష్ణ. ఒక్క గెంతులో నీళ్లలో ఉరికి నన్ను ఆపదనుంచి కాపాడారు...చిత్రసీమకి వచ్చిన తొలి దివాల్లో జరిగిన ఆసంఘటన జ్ఞాపకం, వచ్చినప్పుడల్లా భయంవేసినట్లుంటుంది అన్నది.

* * *

తెలుగులో కుమారిభారతి నటించి విడుదలయిన తొలిచిత్రం 'ప్రచండభైరవి' ఆ తర్వాత 'శ్రీకృష్ణ పాండవీయం, అగ్గిదొర, గోవులగోపన్న చిత్రాలు వచ్చినవి. అగ్గిదొర చిత్రంలో ఈ అమ్మాయి అంద చందాలు ఆంధ్ర ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షిస్తే గోవులగోపన్నలో పద్మశ్రీ నాగేశ్వరరావు పక్కన నాయికగా ఆమె అందానికి, నటనకి మరింత రాణింపు, గుర్తింపువచ్చి చక్కనిపేరు తెచ్చుకున్నది.

ఇపుడు భారతి నటించి విడుదలకు సిద్ధంగావున్న చిత్రాలలో మన సంసారం, లక్ష్మీనివాసం, అర్ధరాత్రి, బంగారుగాజులు ముఖ్యమయినవి. వీటిలో 'మన సంసారం' ఈనెల 21 న విడుదలకు వస్తున్నది. ప్రస్తుతం విశాల్ కంబయిన్స్‌వారి 'నిన్నే పెళ్లాడతా!' లోను, కౌముదీ ఫిలిమ్స్‌వారి కొత్తచిత్రంలోను నటిస్తున్నది. ఇటీవల విడుదలయిన 'మెహర్బాన్' హిందీచిత్రంలో నటించి ఉత్తరాదివారి ప్రశంసల్ని కూడా అందుకున్నదీ చిన్నది. తెలుగు చిత్రాలలోనే గాక కన్నడ, తమిళ చిత్రాలలోనేక వాటిలో ముఖ్యభూమికలు పోషిస్తున్నది. శ్రీ శివ్ సింగ్ దర్శకత్వాన మద్రాసులో నిర్మించ బడుతున్న 'సాధుఅవుర్ సైతాన్' హిందీ వర్ణచిత్రంలో కథానాయికగా వేస్తున్నది.

చిన్న వయసునే చక్కనినటిగా పేరు సంపాయించుకుంటున్న కుమారి భారతికి తెలుగు, తమిళ, కన్నడ, మరాఠీ, హిందీ, ఉర్దూ, ఆంగ్లభాషల్లో మంచిప్రవేశం వున్నది. ఇన్ని టాలెంట్స్‌గల కుమారి భారతిలో మరొక ముఖ్యమయిన టాలెంట్ గురించి చెప్పవలసివున్నది. చదువుకుంటున్న రోజుల్లోనే బెంగుళూర్‌లో ఆర్. చంద్రసింగ్‌గారివద్ద గాత్రసంగీతం నేర్చుకుంది. అద్భుతంగా పాడగలిగే నేర్పు సంపాయించుకుంది. బెంగుళూర్ రేడియో స్టేషన్‌లో అనేకసార్లు పాడింది.

'వైవిధ్యంగల పలుభూమికలు ధరించి ఒప్పించి తారాపథంలో ధృవతారగా ప్రకాశించాలనేది నా ఆశయం; లక్ష్యం' అంటుంది భారతి. ఈమాట అంటున్నపుడు ఆమె పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతటివో అర్థం అవుతుంది.

హాబీలంటూ భారతికి ప్రత్యేకంగా ఏమీ లేవు కాని, తీరికవేళల్లో పుస్తకాలు చదువుకోవడం, కారమ్స్, ఆడుకోవడం, కారు డ్రైవింగ్ ఆమె సరదాలు.●

పరిచయం:—



సంగీతసారధి చలపతిరావు

"ఇల్లరికం" చిత్రంలో పసందయిన పాటలను విన్పించిన తాతినేని చలపతిరావు మనకున్న సంగీతదర్శక శ్రేష్ఠులలో ఒకరని మీ అందరికీ తెలుసు. పాశ్చాత్య సంగీతపు రికార్డులను సావధానంగా విని, మన దేశీయ రాగాలను వాటిలో మేళవించి తద్వారానరి క్రొత్త రాగాన్ని సృష్టించడమే వీరిలోని విశిష్టత. వీరికి జానపదపు టంచులుగల బాణీలంటే చాలా యిష్టం. వీరికి ట్యూను చేసే ముందు పాడే అలవాటులేదు. సన్నివేశాన్ని మనస్సులో వూహించుకుని కవితో చర్చించి, చక్కటి ట్యూనును మలచి, దాని ఔచిత్యాన్ని నిర్మాతకు తెలియ పరచి ఆపైన పాటను రికార్డు చెయ్యడం వీరికలవాటు. తక్కువ వాయిద్యాల నుపయోగించి, ఎక్కువ ప్రతిఫలాన్ని పొందగలిగే శక్తి యీయన హార్మోనియంకు వుంది. ఆర్కెస్ట్రాను తన అదుపులో వుంచుకుని వాళ్ళకు కరెక్టు నోట్స్ యిచ్చి, వారి వద్ద నుండి మంచి ఎఫెక్ట్సు రప్పించడంలో అందె వేసిన చేయి. సాహిత్యంలో మంచి ప్రవేశం వుండడం మూలాన, సంగీతాన్ని విన్పించేది వీరికి పెద్ద సమస్యగా తోచడంలేదు. గాయకుడి గొంతుకు తగ్గట్లు సౌండువాల్యూమునుమార్చుకుంటూ యెవరు పాడినా పాటకుయెలాంటి యిబ్బంది కల్గకుండా చేసుకోగల సామర్థ్యం వీరిలో వుంది. ఇప్పటికి 60 చిత్రాలకు సంగీత దర్శకత్వం నెరపిన చలపతిరావులో దిన దినానికి కొత్త కొత్త రాగాల్ని తెలుసుకోవాలనే ఆతురత, కొత్త గాయనీ, గాయకులను తయారు చెయ్యాలనే వుత్సుకత కన్పడుతూ వుంది.

సినిమా

రహస్యాలని రాబట్టే వేషం

వీనస్ స్టుడియోలో 'కుంకుమబరిణె' షూటింగు నిర్విరామంగా సాగుతూవుందని తెలిసి నేనక్కడికి పరుగులీసాను. సెట్టులోకి అడుగిడగానే శ్రీ ఆదినారాయణరావు, అంజలీదేవి ఆప్యాయతతో ఆహ్వానించారు. అంజలీదేవి ఆరోజు వేసుకున్న దుస్తులను చూచి 'మీరు విదేశీ యువతి పాత్రను ధరిస్తున్నారా' అని ప్రశ్నించాను. 'అబ్బే లేదండీ...యీ వేషంలో కొన్ని రహస్యాలను రాబడ్తాను' అంది. 'కుంకుమబరిణె'లో రాజనాల విలన్. అతని రహస్యాలను బట్టబయలు చేసేందుకు అంజలీదేవి, పద్మనాభం, శోభన్‌బాబు, గీతాంజలి మారువేషాలు వేసుకుని వింత భాష మాట్లాడి, విలన్‌ను నమ్మించి అతని నోటిద్వారా నిజాన్ని కక్కించే సన్నివేశాన్ని దర్శకుడు శ్రీ వేదాంతం రాఘవయ్య రమణీయంగా చిత్రించారు. ఈ చిత్రంలో రాజశ్రీ కథానాయిక. మరికొన్ని ముఖ్య భూమికల్ని ఎస్. వి. రంగారావు, గుమ్మడి ధరిస్తున్నారు. ఆదినారాయణరావు సంగీతం అందించారు. దురై కెమెరా కదిపారు. శేఖర్ సహకార దర్శకత్వం నెరపారు.


'జీవిత బంధం'లో రాజేశ్వరి.

మీకు తెలుసా?

ప్రముఖ కర్నాటక సంగీత ప్రవీణుడు శ్రీ మధురై మణిఅయ్యర్ తమ 56 వ ఏట పరమపదించారు.

శోభన్‌బాబుకు మామిడిపండ్లంటే చాలాయిష్టం. అందుకే యీ సీజన్‌లో రోజుకి అరడజను తినేస్తున్నారు.

నటుడు రామకృష్ణకు ఏ యింగ్లీషు పిక్చర్ విడుదలయినా, మొదటి ఆటకు టిక్కెట్టు రిజర్వుచెయ్యడం అలవాటు.

కాంతారావుకు నాట్యాభిరుచి మెండు. అందుకే తన చిరంజీవులకు నృత్యంలో గట్టి శిక్షణ నిస్తున్నారు.

డాక్యుమెంటరీ నిర్మాత దుర్గారావు ఒకప్పుడు విజయవాడలో ఎస్. ఐ. గా వుండేవారు.

నిర్మాత శ్రీ రామానాయుడు తీరిక దొరికినప్పుడల్లా తన కుటుంబంతో పిక్‌నిక్ వెళ్తుంటారు.

నేపథ్య గాయకుడు పి. బి. శ్రీనివాస్‌కు యతి, ప్రాసలతో కవిత్వం వ్రాయడం ఒకసరదా.

అక్కినేని నాగేశ్వరరావుకు జాతకాలపైన, రాహుకాలం, యమగండం లాంటి విషయాలపై నమ్మకంలేదు.

సంగీత దర్శకుడు కోదండపాణికి ట్యూన్‌చేస్తూ, పాడడం అలవాటు. కమ్మగా పాడగల్గినా, యితరులకు యిబ్బంది కల్గించడం యిష్టంలేక సంగీత దర్శకత్వంతోనే సరిపెట్టుకుంటున్నారు.

ఇప్పటికి 10 రీళ్ల చిత్రం తయారయిన యీ సాంఘిక చిత్రంలో టి. ఎల్. కాంతారావు చక్కటి నటనను ప్రదర్శిస్తున్నట్లు దర్శకులు వెల్లడించారు.

అల్లుడికి ఉండాల్సిన లక్షణాలు

ఆ సెట్టునుండి వెలుపలికి రావడాన్ని గుర్తించిన శ్రీ ఎం. ఎస్. రెడ్డి సాదరంగా నా భుజంపై చేయివేసి వాళ్ల సెట్టులోకి తీసికెళ్లారు. లోపలికి పోవడంతోనే ఒకపెద్ద నల్లబోర్డు కన్పడింది.

కానిపై కొన్నిషరతులు వ్రాయబడివుంది.

అల్లురామలింగయ్య కూతురు భారతి. పెళ్ళీడుకు వచ్చిన భారతికి వరాన్వేషణ ప్రారంభమయింది. తన కూతురికి భర్తగా వచ్చేవాడికి వుండవలసిన లక్షణాలను ఒక పట్టీ తయారుచేసారు. ఇదిగో ఆ పట్టీ.

(1) వరుడు బి. ఏ. ప్యాసయి వుండాలి.

(2) కనీసం నెలకు రు. 500 లు సంపాదించేవాడుగా వుండాలి.

(3) కుడిచేతికి గడియారం కట్టరాదు.

(4) వరుడు చుట్ట, బీడి, సిగిరెట్టు లాంటి పదార్ధాలను ముట్టరాదు.

పై చెప్పిన లక్షణాలన్నింటిని పొందిన వాడే శోభన్‌బాబు. ఈ చిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకులయితే, సింగ్, శేఖర్లు ఛాయాగ్రాహకులు. చిత్రాన్ని ఆగస్టు 15 కు విడుదల చెయ్యాలని అభిప్రాయ పడుతున్నట్లు నిర్మాత చెప్పారు. శ్రీ ఎం. ఎస్. రెడ్డి యీ చిత్రం యొక్క కథను, స్క్రీన్‌ప్లేను తయారు చేసారు. ఈయన సహజకవి. ఈయన వ్రాసిన కథను చూచి వారి వున్నతాభిరుచిని అర్ధం చేసుకున్నాను. చిత్రంలో మచ్చుకయినా అసభ్యమయిన పదజాలమో లేక పచ్చిశృంగారమో కానరాదు. ఈ చిత్రంలో ఆరుపాటలుంటాయని నిర్మాత చెప్పారు. అందులో మూడింటిని వరుసగా సుశీల, పి. బి' శ్రీనివాస్, రాజేశ్వరి పాడినట్లు, ఆ పాటల చిత్రీకరణ వాణిశ్రీ, శోభన్, భారతిలపై జరుగనున్నట్లు రెడ్డి వ్యక్త పర్చారు. చిత్రానికి శ్రీశ్రీ క్లాప్‌కొట్టగా, ముదికొండ కొండమాచార్యులు స్విచ్ ఆన్ చేసారు. మొదటి షెడ్యూలులో శోభన్, భారతి, అల్లురామలింగయ్యకు సంబంధించిన షాట్స్ తీయబడ్డాయి.

ప్రియుని కౌగిలించుకుని పిశాచిగా మారిన యక్షకన్య

వీనస్‌నుండి విక్రంకు వెళ్ళాను. అక్కడ సుకన్య యక్షకన్య రూపంలో తళతళ మెరిసిపోతూ, నూనూగు మీసాలతో రాజసం వుట్టిపడుతున్న కాంతారావును కౌగిలించుకుందో లేదో అమాంతంగా ఘోరాకృతిగల్గిన పిశాచిగా మారిపోయింది. ఈ వింత సంభవం ఆశ్చర్యం


'బంగారు గాజులు'లో నాగేశ్వరరావు.

అనిపించడం లేదూ మీకు ? ఇంతవరకు మనం చూసిన సినిమాల్లో వికృత రూపములకు దివ్యపురుషుల స్పర్శవల్ల చక్కటి రూపం రావడాన్ని చూచాము. కానీ రాజా పిక్చర్స్ 'రాజయోగం'లో పై వింత సంఘటన జరిగింది. ఇలా వింతయిన సన్నివేశాలతోనూ, ఆశ్చర్యచకితుల్ని చేసే సంఘటనలతోనూ చిత్రాన్ని రక్తికట్టించాడు యువ దర్శకుడు సుబ్బరామదాసు. వీరాజా నిర్మించే యీచిత్రం షూటింగును పూర్తిచేసుకుని, ఎడిటింగ్‌దాకా వెళ్ళింది.

వికృతరూపసిగా మారిన సుకన్య శాశ్వతంగా అలాగే వుండిపోతుందా లేక నవయౌవనవతిగా మారుతుందా ?


*　　*　　*

విక్రంనుండి వాహిని స్టూడియోని ప్రవేశించాను. ఆరోజు సునందినీ పిక్చర్స్ షూటింగుమాత్రమే సెట్సుపై వుండడం ఆశ్చర్యాన్ని కల్గచేసింది. సెట్సులో భయంకరమయిన శబ్దం వినిపించింది, ఆ ఘోష విని భయపడ్డాను. పిడుగులాంటి ఆశబ్దం నా గుండెల్ని దడదడమనిపించింది. నాప్రక్కనే వున్నతను 'భయపడొద్దు సార్. అది కాంతారావు, త్యాగరాజుపై విసిరిన రాతి బండ' అన్నాడు. అమ్మయ్య అని లోపలికెళ్ళాను, కాంతారావు, త్యాగరాజులు ఘోరంగా ముష్టియుద్ధం చెయ్యడాన్ని చూచి దర్శకులు విఠలాచార్యను ఆ సన్నివేశం యేమిటని ప్రశ్నించాను.

కాంతారావు దివ్యమహిమలుగల్గినమూడు మహత్తరమయిన వస్తువులను సంపాదిస్తాడు. ఆ వస్తువులకోసమే త్యాగరాజు వేచివుంటాడు. కాంతారావు దగ్గరుందని తెలిసిన త్యాగరాజు అతడ్ని జయించి వాటిని పొందాలనుకుంటాడు. ఆ మూడు వస్తువులేమిటో తెలుసా?

(1) మాట్లాడే రెమ్మ.
(2) పాటపాడే బొమ్మ.
(3) కాట్లాడే కొమ్మ.

పేర్లు వింటేనే మీకేదో వింతనిపిస్తుంది కదూ? అంటే చిత్రానికి మినిమమ్ గ్యారంటీ వుందన్నమాట. ఆ... అన్నట్టు మరిచా చిత్రానికి 'భలే మొన


'మట్టిలోమాణిక్యం'లో కృష్ణకుమారి, కాంతారావు.

సినిమా

కాడు' అని పేరుపెట్టారు. కృష్ణకుమారి, కాంతారావు నాయకీనాయకులుగా నటిస్తున్న యీ చిత్రంలో చలించే కొత్త తరహా హాస్యాన్ని విఠలాచార్య రప్పించారు. రుచిచూడబోయే మీకే తెలుస్తుంది. రవికాంత్‌నగాయిచ్ అగుపర్చిన ట్రిక్కుసీనులు మిమ్మల్ని సంభ్రమింపచేస్తాయి. అలాగే వేణు కెమెరా అమోఘంగా కదలింది. కోదండపాణి కర్ణపేయమయిన సంగీతాన్ని సమర్పించారు. ఈ చిత్రాన్ని లక్ష్మీఫిలింస్ జూలై 12న విడుదలచేస్తారు.

శక్తిని ప్రదర్శించే అవకాశం

'దొరికితే దొంగలు' చిత్రాన్ని ప్రతిభావంతంగా డైరెక్టుచేసిన అభ్యుదయ దర్శకుడు పి. సుబ్రహ్మణ్యం తనలో నిండి నిబిడీకృతమైవున్న శక్తిని ప్రదర్శించే అవకాశాన్ని హైద్రాబాదుకుచెందిన రోహిణి సంస్థ కల్గించింది. ఈ చిత్రానికి 'గుణదాస్' అనిపేరుపెట్టారు. మే 18 నుండి నాల్గురోజులు జరిగిన 'మొదటి షెడ్యూలు షూటింగులో శ్రీయుతులు ఎస్వీ రంగారావు, చంద్రమోహన్, ధూళిపాళ, చంద్రకళ, విజయలలిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈచిత్రంయొక్క కథను ఆర్. వి. ఎస్. కె. శర్మ, సంభాషణలను వేటూరి వ్రాశారు. ఛాయను ఎ. ఆర్. కె. మూర్తి, కళను భాస్కరరాజు సంగీతాన్ని హనుమంతరావు, కూర్పును ఎస్. ఎస్. ప్రకాష్, స్క్రీన్‌ప్లేను చంగయ్య నిర్వహిస్తున్న యీ చిత్రంయొక్క నిర్మాణ నిర్వహణను అంజలీ పిక్చర్స్‌లో విశేషానుభవం గడించిన ఇ. నాగేంద్రరావు గమనిస్తున్నారు.



'భాగ్యచక్రం'లో బి. సరోజాదేవి.

* * *

నవజ్యోతి నిర్మాతలు శ్రీ సాంబశివరావు, పంచనం ప్రాణమిత్రులు. ఇద్దరి మనస్సులు ఒకేలాగవుంటాయి. ఒకరినొకరు అర్థంచేసుకుని కార్యాన్ని నిర్వర్తిస్తూ చక్కటి ప్రతిఫలాన్ని పొందుతున్నారు. వీరికి చేదోడు వాదోడుగా సంగీత దర్శకుడు చలపతిరావు తన చేతనయిన సహాయాన్నందిస్తూ, చిత్రం సర్వజన ఆమోదయోగ్యంగా వుండేందుకు కావలసిన హంగులన్నింటినీ యేర్పరుస్తూ, నవజ్యోతిసంస్థ యొక్క జ్యోతి సుశాశ్వతంగావుండాలని కోరుకుంటున్నారు. ఇప్పుడు వీరు నిర్మిస్తున్న 'సడమంత్రపుసిరి' పదిరీళ్ళు తయారయిందని, మూడు యుగళగీతాల చిత్రీకరణ ముగిసిందని, జూన్ 19 నుండి 30 వరకు జరుగనున్న షెడ్యూలులో ఇన్‌డోర్ పూర్తయినట్లేనని, చిత్రాన్ని ఆగస్టులో విడుదల చెయ్యదల్చుకున్నామని మొన్నవారి ఆఫీసులో వెల్లడించారు. నాయకీనాయకులుగా విజయనిర్మల, హరనాథ్, హాస్యజంటగా విజయలలిత, రాజబాబు, మరియొక నవ్వులపంటగా సూర్యకాంతం, వాగ్భూషణం నటించిన యీ చిత్రంలో

సినిమా డైరీ

● ప్రముఖ నటి శ్రీమతి కె. ఆర్. విజయ ప్రసవించిన తర్వాత మొట్టమొదటిసారిగా సుజాత ఆర్ట్సు నిర్మించే చిత్రంలో శివాజీ గనేషన్‌కు జంటగా నటించడానికి అంగీకరించింది.

● ప్రఖ్యాత నేపథ్యగాయకి లతా మంగేష్కర్ వెండితెరను ప్రవేశించి 25 సంవత్సరాలు పూర్తయింది. ఈశుభసందర్భంగా బొంబాయి, పూనా పురపాలక సంఘాలు భారీ ఎత్తున సన్మానం చేసింది.

● వియన్నాలో జరిగిన అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనోత్సవంలో సునీల్‌దత్ నిర్మించిన "యాదే" చిత్రానికి బహుమతి లభించింది.

● "సంశయం" చిత్రాన్ని హిందీలో నిర్మించే ప్రయత్నాలను ఎం. బి. చక్రపాణి కుమారుడు రామ్మూర్తి పరిశీలిస్తున్నారు. శ్రీ కె. శంకర్ డైరెక్టు చేస్తారు.

● జ్యోతి ఫిలింస్ నిర్మిస్తున్న "ఢిల్లీ మచ్చాన్" చిత్రంలో వాణిశ్రీ, జయశంకర్ నాయకీ నాయకులుగా నటిస్తున్నారు. తిరుమలై, మహాలింగం దర్శకత్వం నెరపుతున్నారు.

● దేవర్ ఫిలింస్ తెలుగు చిత్ర నిర్మాణానికి పుపక్రమించి "తునైవన్" "సివాళగ" చిత్రాలకు సంబంధించిన తారాగణాన్ని నిర్ణయిస్తున్నారు.

● సెప్టెంబరు 3 నుండి 15 వరకు ఇరాన్‌లో జరుగనున్న ద్వితీయ అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనోత్సవంలో "సూర్జహాన్"చిత్రం పాల్గొంటుంది.

● "పణమా—పాశమా" చిత్రాన్ని జె. వి. ఫిలింస్ హిందీలో నిర్మించడానికి నిర్ణయించారు.

● వాసూమీనన్ నిర్మించే "నాస్" హిందీచిత్రంలో ప్రముఖ నటుడు అశోకన్, ముఖ్య పాత్ర నొకదాన్ని ధరిస్తున్నారు.

● ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బంగారు నంది బహుమతి నందుకున్న చక్రవర్తిచిత్ర "సుడిగుండాలు" జూన్ 28న శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

● సునందిని పిక్చర్స్ నిర్మిస్తున్న జానపద చిత్రానికి "భలే మొనగాడు" అని పేరు పెట్టారు. ఎం. మల్లికార్జునరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి విఠలాచార్య దర్శకుడు. కృష్ణకుమారి, కాంతారావు, త్యాగరాజు, విజయలలిత ముఖ్యనటీనటులు.

● మధుపిక్చర్స్ నిర్మించిన "మంచి కుటుంబం" ఆంధ్రప్రదేశ్‌లోని 5 కేంద్రాల్లో శతదినోత్సవం జరుపుకుంటుంది.

● సేకేటి శివరాం 5 కొత్త చిత్రాలను దర్శకత్వం నెరపడానికి అంగీకరించారు. ఈ 5 చిత్రాల్లో జయంతి కథానాయికగా నటిస్తుంది.

● ఎస్. ఎ. టి. అండ్ రామకృష్ణా కంబైన్స్ నిర్మిస్తున్న "పరకట్నం" షూటింగు మద్రాసు వాహిని స్టుడియోలోని 5న ఫ్లోర్‌లో జూన్ 10 నుండి రెండవ షెడ్యూలు ప్రారంభమైంది. శ్రీరామారావు నిర్దేశకత్వంలో శ్రీమతి సావిత్రి, కృష్ణకుమారి నటించారు.

● శ్రీ సూర్యాఫిలింస్ "చిన్నారి పాపలు" జనరంజనీ పిక్చర్స్ "చల్లని నీడ" ఒకేరోజున విడుదలౌతాయి.

లాజివాల; సత్యనారాయణ ప్రముఖ భూమికల్ని ధరించారు. యువదర్శకుడు తాతినేని రామారావు చిత్రాన్ని తక్కువ విడివిలో చక్కగా చిత్రించారని నిర్మాతలు వ్యక్తపర్చారు. తాతినేని చలపతిరావు సంగీతాన్ని సమర్పించిన యీ సాంఘిక చిత్రం ఆంధ్రాలో రాయల్ ఫిలింస్‌ద్వారా విడుదలౌతుంది.

కారులో ట్విస్ట్ డాన్స

ప్రఖ్యాత నిర్మాత డూండేశ్వరరావు సోదరుడు బాబ్జి, మధుపిక్చర్ అధినేత మల్లికార్జునరావు కలిసి నిర్మించిన సస్పెన్సు థ్రిల్లర్ మిమ్మల్ని పరవశుల్నిచేసేందుకు పురకలేస్తోంది. వి. రామచంద్రరావు యీ చిత్రాన్ని వివిధకోణాల్లో యింపుగా చిత్రీకరించారు. ఇటీవల కాంచన, కృష్ణ లు కారులో ట్విస్ట్‌డాన్సుచేస్తూ, ఆనంద పారవశ్యంలో పాడినపాటను యీయన చిత్రించిన తీరు అద్భుతం. వెంకటరత్నం ఛాయాగ్రహణం చంద్రునికాంతిలా విలసిల్లింది. శ్రీ ఎస్. కృష్ణారావువేసిన సెట్సు రమణీయంగా వున్నాయి. ఈ చిత్రంలో చిలకా—గోరింక నాయకుడయిన కృష్ణంరాజు పాలిష్‌డ్ విలన్‌గా నటించాడు.



'నవ్వులు పువ్వులు'లో కృష్ణకుమారి.

* * *

1968 లో విడుదలకానున్న 'నవ్వులు—పువ్వులు' చిత్రంలో పాటలన్నీ పాపులర్ కాగల సూచనలు కన్పించడానికి కారణం అలాంటి బాణీలను చేకూర్చిన సంగీత దర్శకుని సామర్థ్యమే. ఎవరా నిర్దేశకుడు? యింతకాలం ఎక్కడున్నాడు? అవి మీకు

సినిమా

సందేహం రావచ్చు. అతడే వి. ఎన్. రెడ్డి. సంగీతంలో పరిపూర్ణ పాండిత్యం అబ్బిన వాడు. కానీ తెరమరుగునే యిన్నేళ్లు వుండాల్సి వచ్చింది. ఇటీవల జానకి, బసవేశ్వర్ పాడిన 'కనులుసైగ చేసెనే' పాటను విన్నప్పుడు, నా మనస్సు అలా, అలా యేదో మధురానుభూతిని యేర్పర చింది. ఈ చిత్రాన్ని పి. శ్రీనివాస్ డైరెక్టు చేస్తున్నారు. ముఖ్యపాత్రలను జగ్గయ్య, చలం, కృష్ణకుమారి, శారద నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం శారదా స్టుడియోలో షూటింగు జరుగుతూ వుంది.



'మన సంసారం'లో భారతి.

శంభూఫిలింస్ అధినేత శ్రీ దగ్గుబాటి లక్ష్మినారాయణ చౌదరి ఆదర్శభావాలు కల్గిన మంచి నిర్మాత. మంచి తెలుగు కథలను వెండితెర కెక్కించాలనే అభిలాష గలవ్యక్తి. అసభ్యశృంగారాన్ని యింతవరకు నిర్మించిన తమ చిత్రాల్లో పొరపాటుగా నయినా జొప్పించలేదు. కానీ. 'పంతాలు—పట్టింపులు' ప్రారంభించిన సమయంలో చౌదరి అస్వస్థతకు లొనివ్వడంవల్ల చిత్రంయొక్క షూటింగు కార్యక్రమం కాస్త ఆలస్యంగా పూర్తయింది. కొత్త దనాన్ని ఆశించే ప్రేక్షకావళికి యీ చిత్రం కొంతయినా నవ్యతను, నాణ్యతను చూపెట్ట తీరుతుందని ఆశించవచ్చు. శ్రీ తిలక్ దర్శకత్వంలో నాణిశ్రీ, శోభన్, గుమ్మడి, గీతాంజలి, రమణారెడ్డి ముఖ్యపాత్రలను

పోషించారు. పెండ్యాల సంగీతాన్ని విన్పించారు.

పాటల చిత్రీకరణలో ప్రదర్శించిన నేర్పు

పద్మనాభం దర్శకత్వం నెరపుతున్న 'శ్రీరామకథ' రష్ మొన్న వాహిని 'బి' థియేటర్లో వేశారు. చిత్రం పన్రెండు రీళ్ల తయారయింది. ఆరుపాటలు చిత్రీకరించబడ్డాయి. ప్రతిరీలు వుత్సాహాన్ని వుద్వేగాన్ని కల్గిస్తూ మరీమరీ చూడాలనిపించింది. ప్రతి సన్నివేశం అతి సహజంగానూ, సాహితీ బద్ధంగానూ, పండిత పామరజన రంజకంగానూ, చిత్రించ బడ్డందుకు ముఖ్యకారణం సత్యం నిర్వహించిన రువోజ్ఞ ఛాయాగ్రహణం, కోదండపాణి అందించిన సంగీతం అని నిష్కర్షగా నిర్ధారణ చెయ్యొచ్చు. హాస్యనటుడిగా గణుతికెక్కిన పద్మనాభం దర్శకత్వపు విలువల్ని యెప్పుడు నేర్చుకున్నారా అనిపించేలా ఆయన హస్తం యిందులో కదలింది. ముఖ్యంగా పాటల చిత్రీకరణలో పద్మనాభం చూపిన నేర్పు వర్ణనాతీతం. శ్రీమన్నారాయణుని దివ్యమహిమను, రామావతారంలో ఆ దివ్యపురుషుడొనరించిన మహత్కార్యాలను ఒక పాటలో యిమిడ్చి, ప్రేక్షకులకు అలనాటి రామ పరిపాలనను సాక్షాత్కరింప చేశారు. ఈచిత్రంలో నారదుడిగా పద్మనాభం హాస్యంతో కూడుకున్న లౌకిక ఆచారాన్ని తన నటనలో మెరపించి, మనల్ని మైమరిపిస్తారు. ఈ చిత్రంలో గుమ్మడి, హరనాథ్, జయలలిత, శారద అంజలీదేవి రామకృష్ణ, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, రేలంగి, సూర్యకాంతం మొదలగువారు ఉన్నారు.



'బంగారుగాజులు'లో గీతాంజలి.

రోజుకి 12 గంటలపని

జానపద చిత్రనాయకుడు శ్రీ టి. ఎల్. కాంతారావు నెలకొల్పిన హేమా మూవీస్ యొక్క షూటింగు గోల్డెన్‌స్టుడియోలో శరవేగంగా సాగిపోతూంది గతవారం సత్యనారాయణ, బాలకృష్ణ, నాగయ్య, భారతిలకు సంబంధించిన ముఖ్య సన్నివేశాలను దర్శకులు వేదాంతం రాఘవయ్య చిత్రించారు. కథానాయకుడు కాంతారావు యితర చిత్రాల వత్తిడి కార్యక్రమంవల్ల తన స్వంతచిత్రాన్ని దగ్గరుండి పరిశీలించలేక పోతున్నారు. ఇటీవల కాంతారావును సునందినీ సెట్సులో కలిసినప్పుడు యీ సంగతి ప్రస్తావించాను. అవునండీ రోజుకి 12 గంటలు పనిచేస్తున్నాను. రాత్రి తొమ్మిందిటికి యింటికి వెళ్తాను. స్నానం చేసి ఆరుబయట కూర్చుంటానో లేదో మా డైరెక్టరు వేదాంతంగారు వస్తారు. వారితో స్టోరీ చర్చించి భోంచేసేటప్పటికి ప్రతిదినం రాత్రి 12 గంటలవుతూవుంది. అందుకే 15 పౌన్లబరువు తగ్గానండీ' అని నిట్టూర్చాడు. —శ్రీనివాస్

ఆటలు

ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా గెలుపు



మాంఛెస్టర్‌లో జూన్ 6 వ తేదీన ప్రారంభమైన మొదటి క్రికెట్ టెస్ట్‌పోటీలో 159 పరుగుల తేడాతో, ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా విజయాన్ని సాధించింది'. 'యాషెస్'కోసంజరిగే ఈపోటీఅంతర్జాతీయ క్రికెట్‌లో అతిముఖ్యమైనది. ఇంతకుముందు సోబర్స్ వెస్ట్ యిండీస్ జట్టుని ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానానికి తీసుకు వెళ్లాడు. ఇటీవల కొలిన్ కౌడ్రే నాయకత్వంలో ఇంగ్లండ్ పోటీలలో విజయాన్ని సాధించిన విషయం క్రీడాభిమానులందరికీ తెలిసిన విషయమే. ఆ విజయాన్ని సాధించినప్పటినుంచి ఆస్ట్రేలియానుంచి 'యాషెస్'ని గెలుచుకోవాలని ఇంగ్లండ్ తహతహలాడుతున్నది.

గతసంవత్సరాలలో ఈ 'యాషెస్'కోసం జరిగే పోటీలలో ఆస్ట్రేలియా విజయాన్ని సాధిస్తున్నది. దీనికోసం ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలు పోటీ పడతాయి. ఒక్కోఏడు ఒక్కోదేశం వంతున ఇంగ్లండ్ ఆస్ట్రేలియాలలో ఈపోటీలు నిర్వహిస్తారు. కానీ ఊహించినదానికి విరుద్ధంగా ఇంగ్లండ్ నిరాశాజనకమైన ఆటని ప్రదర్శించింది. అదేసమయంలో ఆస్ట్రేలియా అన్ని శాఖలలో మంచి ఆటని చూపించింది. ఇంగ్లండ్‌బాట్స్‌మెన్ పిరికితనాన్ని ప్రదర్శించారు. ఫీల్డింగ్‌లో ఆస్ట్రేలియా నైపుణ్యం అద్భుతంగా ఉంది. రెండు జట్లలో ఏ బాట్స్‌మన్ మూడు అంకెలని చేరుకోలేదు. ఆరుగురుబాట్స్‌మెన్ కాస్త అటూయిటూగా 80 దగ్గర అవుట్‌కావడం, ఆశ్చర్య జనకమే అయినా, కాకతాళీయంగానే జరిగినా అది వారికి ఎంతో నిరుత్సాహ కారకం అయింది.

స్కిప్పర్ లారీ ఆస్ట్రేలియా తరపున టాస్ గెలిచిన అనంతరం చక్కని ఆటని ప్రదర్శించాడు. 319 చేరుకోడానికి అతనికి తోడుగా ఆజట్టుకి వాలర్స్ చక్కని సహకారాన్ని అందించాడు. ఛాపెల్, షీహాన్‌లు వరుసగా 73, 88 పరుగులు చేశారు.

మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 86 తో ప్రారంభించింది. కానీ 165 కే వాళ్లపని అయిపోయింది. ఆస్ట్రేలియా రెండో యిన్నింగ్స్‌లో త్వరత్వరగా స్కోరు చేసింది. 220 వద్ద వాళ్లందరూ అవుట్ అయినారు. ఇంగ్లండ్ స్కిప్పర్ పొకాక్ 6 వికెట్స్ పడగొట్టడంలో నైపుణ్యం ప్రదర్శించాడు. విజయం 413 వద్ద నిర్ణయించబడేసరికి ఇంగ్లండ్ 253 కి చేరుకుంది. అదైనా దక్షిణ ఆఫ్రికన్ బి. డి. ఒలివైరా 87 పరుగులు చేసి అవుట్‌కాకుండా ఉండటం వల్లనే. అతను ప్రతిభావంతమైన ఆటని ప్రదర్శించాడు. ఆస్ట్రేలియన్ స్పిన్నర్ కౌపర్. అతనికి సహాయంగా మెకన్‌జీ, గ్లీసన్‌లు చక్కని ఆటని ప్రదర్శించారు.

ఆటలో అనేక సార్లు వర్షం వల్ల అవాంతరాలు వచ్చాయి. యువ బృందంతో ప్రయోగాత్మకంగా ఆడుతున్న ఆస్ట్రేలియా 5 పోటీలలో చక్కని ఆటని ప్రదర్శించింది.

— కె ఎస్. నరసింహన్

పుస్తకాలు

అదృష్టచక్రం

నవల, రచయిత శ్రీ హరికిషన్, ఎమెస్కో పాకెట్ బుక్, ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్. వెల 2—00 (పేజీలు 176)

ఈ నవల సామాజికమయింది సంఘస్థ వైవిధ్యం సందర్శించింది

ఈశ్వరరావు ధనవంతుడు. సత్యవతి ఒక్కతే కూతురు. అల్లారు ముద్దుగా పెంచుకొంటున్నారు.

మంజుల ఈశ్వరరావు ఉంపుడుగత్తె. నిర్మల ఆమె కూతురు.

సత్యవతి మంజుల దాదాపు ఒక్క వయస్సు వాళ్ళు

వాళ్ళకంటె కొంచెం పెద్దవాడు అభిమన్యు! అతని తల్లి బీదమనిషి. వైద్య సదుపాయం లేక చని పోయింది

రామదాసూ, కబీరుదాసు అన్నదమ్ములు అభిమన్యుకంటే, కొంచెం పెద్దవాళ్ళు పాటలు పాడి వచ్చిన ధర్మంతో బ్రతుకుతున్నారు

తల్లిలేని పిల్లవాణ్ణి అభిమన్యునూ కబీరుదాసునూ రామదాసు చదివించటం మొదలు పెట్టాడు

చదువుకొనే బాలురిద్దరూ చదువుకొంటున్న బాలికలిద్దరితో పరిచయం కలిగి వుంటారు.

పిల్లలు పెద్దవాళ్ళవుతారు చివరికి రంగస్థలం మద్రాసు మారుతుంది సుధారాణి రంగస్థల ప్రవేశం చేస్తుంది కథ నాటకీయంగా మలుపులు తిరుగుతూ పోతుంది చివరికి విషాదాంతం

ఆర్థికమయిన చిక్కులను యవ్వనం ఏవిధంగా పరిష్కరిస్తుందో, స్త్రీపురుషానురాగం మధ్య అంతస్తుల అంతర్యం ఏవిధంగా క్రుంగిపోతుందో వివరిస్తుంది నవల

పాఠకుల ఊపిరితో ప్రశ్నవేయగల సామర్థ్యం ఉన్న పాత్రలు కబీరుదాసు—సుధారాణి, రామదాసు, సత్యవతి,

సత్యవతిపట్ల దిగులు, రామదాసుపట్ల దుఃఖం కలుగుతాయి.

కోమల హృదయుడైన కబీరుదాసు, సంగీత సామ్రాజ్యంలో మైమరచి పోయేవాడు చేయి చేసుకోగలిగినంత కఠినుడా అని ప్రశ్నించకలక్కపోదు

సత్యవతి ఆస్తిని తెలిసి తెలిసి దోచుకోగలిగిన సుధారాణి, ఆ ఆస్తిని తిరిగి ఇచ్చేంత ఉదాత్తత కనబర్చటం అసహజం కాకపోతే, సత్యవతి తిరస్కరించటం సహజం కాకుండా ఎలావుంటుంది?

కబీరుదాసు కున్నంత మానసిక చాంచల్యం అందరికీ ఉండకపోవచ్చుగానీ, సుధారాణిలో అంతహార్దిక ఔన్నత్యం ఉండటం విచిత్రమే!

సత్యవతి ఉన్న కారుచక్రంతో పోటీపడి చక్రం దొర్లించుకుంటూ చిన్నతనంలో ఆడుకొన్న అభిమన్యు పెద్దయ్యాక కబీరుదాసు కారణంగా, పరిస్థితుల వత్తిడివల్ల మనస్సుమార్చుకొంటే, అది దోషంగా కనబడుతుందా?

పరశురాం వంటి ఉత్తములు కొందరయినా ఉంటే సినిమాలలో పాతగొంతుల పాటలే మళ్ళీ మళ్ళీ వినవలసి రాదు! అందరూ అలా ఉండరే!

ఈ నవల, ఈ రచయిత మీద సదభిప్రాయం కలిగిస్తుంది. చదవవచ్చు.

—మనోరాణి

ఆత్మబలి

రచన: శ్రీమతి సి ఆనందరామం, ఎం ఏ, ఎమెస్కో పాకెట్ సైజు 192 పేజీలు వెల రు2. ప్రచురణ యం. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం మద్రాసు, సికింద్రాబాదు.

రెండు విభిన్న ప్రకృతులను చిత్రించి వాటి తారతమ్యాలను ఎత్తిచూపటమే ఈ నవల ఉద్దేశం

'నా మార్గాన్ని లోకం హర్షిస్తుంది గెలిస్తే బ్రహ్మరథం పడుతుంది. ఓడితే సానుభూతి చూపిస్తుంది నీ మార్గాన్ని చూసి లోకం జడుసుకుంటుంది. గెలిస్తే ఈర్ష్యపడుతుంది ఓడితే బ్రహ్మానందపడుతుంది. నా మార్గంలో పయనించటానికి ఆత్మసంయమనం కావాలి నీమార్గంలో పయనించటానికి ధైర్య సాహసాలు కావాలి'

ఇదే చెల్లికీ అక్కకీ గల తేడా ఉమకూ శోభకూ గల అంతరం సనాతనానికి అభ్యుదయానికీ గలవి భిన్నత్వం.

సంఘానికి లొంగి, పరిస్థితులకు తలఒగ్గింది ఉమ. ఉన్నంతలో ఒడుదొడుకుల మధ్యనే జీవితాన్ని స్వర్గంగా మలచుకుంది. భర్తగా మూడుముళ్లతో భాగస్వామి అయిన ఒక బండరాతికి మెరుగు పెట్టి, వన్నెతీర్చి, బాగు చేసింది ఇంతకూ ప్రతిఫలం?— చల్లని సంసారంలో సెగలు— పొగలు, మనశ్శాంతి లేని బరువునిట్టూర్పులు, గుండెలమీద కుంపటి, తను తీర్చిదిద్దిన శిల్పం తననే వెక్కిరించింది!

పరిస్థితులకు ఎదురీదబోయింది శోభ సంఘాన్ని తీసి పడేసింది గుండె నిబ్బరం ఉన్నట్టు కనబడతుందేగాని, నిజానికి ఒడుదుడుకులకు తట్టుకోనే లేదు. చివరికి— అనుకోకుండా అనుకూలించిన పరిస్థితులలో కలిసిపోయింది.

ఎప్పుడూ పరిస్థితులకు తలవంచే ఉమ మారుమనువుకి ఎంచేత ఒప్పుకోలేదు? మెడలో మాంగల్యాన్ని పుటుక్కుమని తెంపేసినా, చలపతినే ఎందుకు భర్తగా స్వీకరించింది? తీవ్రంగా పరిణమించిన పరిస్థితికి ఎందుకని ఎదురుతిరిగింది?

శోభ ప్రతి విషయాన్నీ దురుసుగా దూకుడుగా రూపకల్పన చేసుకుంటూనే, రావును తనవాడుగా చేసుకుందుకి ఎందుకంత తహతహలాడింది? అతను ఎందుకలా ప్రేమించి ప్రాణం పెట్టింది? సంబంధం తెగ్గొట్టుకోవాలనుకున్న ఆమె చివరికి రావునే ఎందుకు చేపట్టింది?—అని ప్రశ్నలు వేస్తే విభిన్న ప్రకృతులుగా సృష్టింపబడిన అక్కాచెల్లెళ్ల గుణాలు పరస్పరమూ సమ్మిళితమైనట్టు స్పష్టంగా గోచరిస్తుంది.

అయితే— ఎన్ని అపవాదులు వచ్చినా, తనను గురించి కుటుంబానికి ఎన్ని విపర్యాయాలు వచ్చినా, నిందలను ఎదిరించి నిలబడింది శోభ స్త్రీకి పవిత్రమయిన మాంగల్యాన్ని కాపాడుకుంటూ, తన సచ్ఛీలాన్ని నిరూపించుకుంది ఉమ ఈ ఘట్టాలను మనసుకి హత్తుకునేట్లు అత్యద్భుతంగా నిరూపించారు, రచయిత్రి.

ఇంతచక్కటి నవలను ఆంధ్రలోకానికి అందిచ్చిన రచయిత్రీ, ప్రకాశకులూ అభినందనీయులు.

—శివకుమారి

కీలుబొమ్మ

నవల 'త్రివేణి' కన్నడ మాతృక అనువాదం. 'శర్వాణి' క్రౌనుసైజు 202 పేజీలు వెల 3రూ. దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, శరత్ బిల్డింగ్సు, విజయవాడ—2.

ఆడది మగవాని చేతిలోని కీలుబొమ్మ అనీ, అతడు ఆమెను ఆటవస్తువులె తనయిచ్ఛానుసారం ఆత్మసుఖంకోసం ఉపయోగించుకునే ప్రకృతికలవాడనీ, యీ నవల నిరూపిస్తున్నది. మూలానువాదాలు రెండూ మహిళా కర్తృకాలే అందువల్ల కొంత పక్షపాత దృష్టి కానవస్తుంది పట భద్రుడై పదిమందిని జీవితరంగంలో తీర్చిదిద్దవలసిన నరసింహయ్య కేవలం పాశవిక ప్రవృత్తి కలవాడని వర్ణించడం, నరసింహయ్యకూ, ఆయన కుమారుడికీ జరిగిన సంభాషణలూ, సన్నివేశాలు కొంత అస్వాభావికంగా ఉన్నట్లు తోస్తుంది. ఆదినుంచీ సగంవరకూ రచన చాలా పొందికగా జరిగింది తర్వాతి సంఘటనలు కొన్ని తీసికట్టుగా ఉన్నవి ఏకవచనాలున్న కర్తలున్న వ్యాకాల్ని బహు వచనాలతో ముగించడం వల్ల కొన్ని చోట్ల రచన అస్వాభావికంగా కానవస్తుంది. కాని నవల అంతా మధ్యరకం కుటుంబాల స్వాభావిక వర్ణనలతో నిండివుంది కానుల అనువత్రి జీవితం గొప్ప అనుభవజ్ఞరాలి చిత్రణగా ఉంది. సీతమ్మ శీలపోషణ, మధు ఉత్తమస్వభావం ఎన్నదగినవి మధుకూ తండ్రి నరసింహయ్యకూ జరిగిన సంభాషణలు మాత్రం హద్దుమీరి వుండకుండా వుంటే ఈ రచన యింకా ఎంతో బాగుండేది. కథ కన్నడ ప్రాంతానికి చెందివున్నా అన్ని విధాలా ఆంధ్ర కుటుంబములకూడా సరిపోతుంది పేర్లు, చోట్లూ కొన్ని మారుస్తే యిది తెలుగు కుటుంబాల జీవిత చిత్రణగానే వుంటుంది కుటుంబ నియంత్రణానికి ప్రాముఖ్యమిచ్చే యీ రోజుల్లో ఇది ప్రచారానికి చాలా వుపయోగిస్తుంది అందరూ చదవదగిన రచన.

—అంగీరస

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.